ఫాషన్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
విజయవాడ  : fb.com/vaartha
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
16-8-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 198 పేజీలు: 12 వెల: 6.50

కోల్‌కతా ఆర్జీకార్ ఆసుపత్రిలో విధ్వంసం

14000 మంది చిన్నారులతో జాతీయ గీతాలాపన




గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి ప్రసంగిస్తున్న ప్రధాని మోదీ, అసంఖ్యాకంగా హాజరైన ప్రజలు

# వికసిత్ భారత్ తొలి లక్ష్యం

### 2047 నాటికి పూర్తి అభివృద్ధి చెందిన దేశంగా భారత్
### భారత్ ప్రస్థానం ప్రపంచ దేశాలకు స్ఫూర్తి
### అంతరిక్షంలో భారత్ స్పేస్ స్టేషన్ కల త్వరలోనే సాకారం
### 'వోకల్ ఫర్ లోకల్' నినాదంతో ముందుకు
### 78వ స్వాతంత్ర్య వేడుకల్లో ఎర్రకోటనుంచి ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** వికసిత్‌భారత్ లక్ష్యంతో ముందుకు సాగుతున్న భారత్‌ప్రస్థానం ప్రపంచ దేశాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్స వం సందర్భంగా ఎర్రకోటనుంచి దేశప్రజల నుద్దేశించి ప్రధాని ప్రసంగించారు. వికసిత్‌భారత్ థీమ్‌తోను, హర్‌ఘర్ తిరంగా నినాదంతో ఘనంగా స్వాతంత్యవేడుకలు జరుగుతున్నాయన్నారు. దేశం కోసం పోరాడిన మహనీయులను స్మరించు కుందామని, దేశం కోసం జీవితాలనే పణంగా పెట్టిన మహనీయులు ఎందరో ఉన్నారని భారత ప్రస్థానం ప్రపంచానికే స్ఫూర్తిదాయకమని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు.

ప్రాణాలర్పించిన మహనీయులకు దేశం రుణపడి ఉందన్నారు. శతాబ్దాలుగా దేశం బానిసత్వంలో మగ్గిందని స్వాతంత్ర్యంకోసం ఆనాడు 40 కోట్ల మంది ప్రజలు పోరాడారని, ఇపుడు మన దేశ జనాభా 140కోట్లకు పెరిగిందన్నారు. >>2



గురువారం విజయవాడలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు

# రాష్ట్రంలో సుస్థిర ప్రజాస్వామ్య ప్రభుత్వం

### అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగిస్తా
### స్వాతంత్ర్య వేడుకల్లో సిఎం చంద్రబాబు
### అధికారంలోకి రాగానే ఐదు కీలక హామీలపై సంతకాలు చేశాం
### మెగా డిఎస్సీతో16 వేలు పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తున్నాం
### అమరావతి, పోలవరంను ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నాం: సిఎం

**విజయవాడ,ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ఆంధ్రప్రదేశ్‌లో సుస్థిర ప్రజా ప్రభుత్వాన్ని నిర్మిస్తామని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.గత అయి దేళ్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలు కోల్పోయిన స్వేచ్ఛను అందిస్తామన్నారు.ఒక నిశ్శబ్ద విప్లవం ద్వారా ప్రజలు గత ప్రభుత్వ విధ్వంసపాలనను అంతమోదించారన్నారు.ఒక విధంగా ఎపి ప్రజలు మరో స్వాతంత్ర్య పోరాటాన్ని చేసి విజయం సాధించారన్నారు. స్వాతంత్ర దినోత్సవం సంద ర్భంగా సిఎం చంద్రబాబు స్థానిక ఇందిరా గాంధీ నగర పాలక సంస్థ క్రీడా మైదా >>2



గురువారం అనకాపల్లిలో స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న హోంమంత్రి వంగలపూడి అనిత

# మహనీయుల త్యాగాలు భావితరాలకు తెలపాలి

### హోం మంత్రి వంగలపూడి అనిత

**అనకాపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త:** దేశ సా వ్వతంత్ర్యం కోసం మహనీయులు చేసిన త్యాగాలు భావితరాలకు తెలపాలని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు.అనకాపల్లిలో ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు పరేడ్ కమాండర్ >>2

# 'అన్న' క్యాంటీన్లు ఆరంభం

### గుడివాడలో ఏర్పాటు చేసిన క్యాంటిన్‌ను ప్రారంభించిన సిఎం దంపతులు
### గుడివాడకు టిడిపి రుణపడి ఉంటుందన్న ముఖ్యమంత్రి

**గుడివాడ, ఆగస్టు 15 ప్రభాతవార్త:** పేదరికం లేని సమాజాన్ని నిరి ్మండమే ఎన్టీఆర్ లక్ష్యమని, ఆయన స్ఫూర్తితో అన ్న క్యాంటీన్లను ప్రారంభించి నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు పేరొ ్క న్నారు. ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ద్వారా మధ్యహ్నం 12.30గంట లకు చంద్రబాబు దంపతులు గుడివాడకు వచ్చారు. వారికి పార్టీ అభిమానులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం గుడివాడ మునిసి పల్ పార్కులో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన సతీమణి నారా భువనేశ్వరిలు ప్రారంభించారు. క్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, తదితరుల ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అనంతరం స్వయంగా ముఖ్యమంత్రి దంపతులు భోజనాన్ని వడ్డించారు. ఆపై చంద్రబాబు దంపతులు సైతం టోకెన్ తీసుకుని అక్కడే భోజనం చేశారు. భోజనం చేస్తున్న సమయంలో చంద్రబాబు ప్రజలతో కాసేపు ముచ్చటించారు. ఈ అన్న క్యాంటీన్ల ద్వారా నిరుపేదలకు రూ.5లకే ఆహారాన్ని అందిస్తామని చెప్పారు. పేదలకు కడుపు నిండా అన ్నం పెడితే అదే మానసిక సంతోషాన్ని కలిగిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గుడివాడలో అన ్న క్యాంటీన్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గుడివాడకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ రుణపడి ఉంటుం దన్నారు. గుడివాడలో మొత్తం మూడు అన ్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున ్నట్లు చెప్పారు. ఎన్టీఆర్ మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన నియోజకవర్గమని అన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత తిరుమలకు వెళ్లిన ఎన్టీఆర్ అన్నదానానికి శ్రీకారం చుట్టారు. అరకొర సంపాదనతో జీవించే వారికి అన్న క్యాంటీన్లు ఎంతగానో ఉపయోగ పడతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఎంతోమంది ఆకలి తీర్చిన అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అమె గోదావరి దాడి వచ్చిన వాళ్లకు అన్నం పెట్టేవారు.2014-19 మధ్య టిడిపి ప్రభుత్వ హయంలో నిర్వహించిన అన ్న క్యాంటీన్లను గత వైఎస్సా ర్సీ ప్రభుత్వం మూసివేసి నిరుపేదలను రోడ్డున పడేసిందన్నారు. అధికారంలోకి వచ్చాక తిరిగి అన ్న క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకువస్తా మని ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఎన్డీయే ప్రభుత్వం ప్రజ లకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని ముఖ్య మంత్రి చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 203 అన ్న క్యాంటీన్లకు గాను మొదటి విడతలో >>2

# ఎన్టీపీసీతో ఒప్పందం

### ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుకు చర్యలు
### సిఎం చంద్రబాబు సమక్షంలో ఒప్పందం

**విజయవాడ ఆగస్టు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్టీపీసీ విద్యుత్ వ్యాపార్ నిగమ్ లిమిటెడ్‌తో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ప్రభుత్వ కార్యాలయాలపై 300 మోగావాట్ల సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుపై ఒప్పందం చేసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఎన్టీపీసీ ఎపి నెడ్ క్యాప్ సంస్థలు ఒప్పందం కుదుర్చు కున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, భవనాలపై సోలార్ ప్యానెల్స్ అమర్చేందుకు వీలుగా సంస్థల మధ్య ఒప్పందం చేసుకున్నాయి. 2025నాటికి ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం సోలార్ ప్యానెల్స్ అమర్చా లని ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ సౌర విద్యుత్ ఉత్పత్తి చేయటంతో పాటు పొల్యూషన్ తగ్గింపు దిశగా 25 ఏళ్ల పాటు ఈ ఒప్పందం విద్యుత్ వ్యయాన్ని తగ్గిస్తుంది అన్నారు. 300 మోగావాట్ల విద్యుత్ రూఫ్ టాప్ >>2

### బుల్లి రాకెట్ ఎస్ఎస్ఎల్వి-డి3
# ప్రయోగం నేడే



### ముహూర్తం: ఉ.9.17 గం.
### శ్రీహరికోటలో ఏర్పాట్లు పర్యవేక్షించిన ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 15 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి శుక్రవారం ఉదయం 9.17 గంటలకు భారత శాస్త్రవేత్తలు రూపొందించిన బుల్లి రాకెట్ ఎస్ఎస్ఎల్వి డి3ని ప్రయోగిస్తున్నారు. షార్‌లోని మొదటి ప్రయోగ వేదికపై ఈ రాకెట్ ప్రయోగానికి సిద్ధంగా ఉంది. తక్కువ ఖర్చు, ఎక్కువ ఆదాయం లక్ష్యంగా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌ను మొదలు పెట్టింది. ఇందులో భాగంగా తొలి ప్రయోగం ఎస్ఎస్ఎల్వి డి1 2022 ఆగస్టు 7న ప్రయో గించగా అది విఫలం చెందింది. అయితే ఆరు నెలల వ్యవధిలో శాస్త్రవేత్తలు ఎస్ఎస్ఎల్వి డి2ను రూపొందించి 2023 ఫిబ్రవరి 10న విజయ వంతంగా ప్రయోగించారు. మూడు ఉపగ్రహాలను ఆ రాకెట్ భూమికి తక్కువ ఎత్తు ఉన్న కక్ష్యలో ప్రవేశపెట్టింది.

ఈ సారి మళ్లీ మూడవ ప్రయోగానికి కొంత సమయం తీసుకున్నారు. ఎస్ఎస్ఎల్వి డి3 పేరుతో రూపొందించిన ఈ రాకెట్ ద్వారా భారత భూపరిశీలన ఉపగ్రహం ఇఓఎస్ 08ను ప్రయోగిస్తున్నారు. దీనితో పాటు ఎస్ఆర్-0 డెమోశాట్ ఉపగ్రహాన్ని కూడా అంతరిక్షంలోకి చేర్చనున్నారు. మూడు అత్యంత శక్తివంతమైన ఉపకరణాలు ఈ ప్రయోగంలో కీలకం కాను న్నాయి. ఇఓఎస్ 08ని బెంగళూరులోని యుఆర్ రావు శాటిలైట్ సెంటర్లో రూపొందించారు. దీని బరువు 175.5 కిలోగ్రాములు. డెమో శాట్ ఉపగ్రహాన్ని స్పేస్ కిడ్జ్ ఇండియా వారు రూపొం దించారు. దీని బరువు 0.2 కిలోగ్రాములుగా ఉంది. అంతరిక్షంలో సుమారు 17 నిమిషాల వ్యవధిలో ఈ రెండు ఉపగ్రహాలు చేర్చనున్నారు.

**బుల్లి రాకెట్ ఎంతో ప్రత్యేకం**

ఇస్రో ఉపగ్రహాలను మోసుకెళ్లడానికి రూపొం దించిన 6వ తరహా రాకెట్ ఎస్ఎస్ఎల్వి. భూమికి 500 కిలోమీటర్ల కన్నా తక్కువ దూరంలో ఉపగ్రహాలను ఈ రాకెట్లు విడిచిపెడతాయి. మినీ, మైక్రో, నానో శాటిలైట్లను ప్రయోగించడానికి ముఖ్యంగా 10 నుంచి 500 కిలోల బరువు ఉన్న తక్కువ బరువు గల ఉపగ్రహాలను గగనతలంలో చేర్చడానికి ఈ రాకెట్లు తయారు చేశారు. దీన్ని ఛోటాభాయ్‌గా పేర్కొంటారు.

ఈ రాకెట్ బరువు మొత్తం 119 టన్నులు కాగా, 34 మీటర్ల పొడవు, రెండు మీటర్ల వెడల్పు కలిగి ఉంటుంది. మొత్తం మూడు ఘన ఇంధన దశలతో ఈ రాకెట్ నిర్మాణం పూర్తి చేశారు. ఈ రాకెట్లో విటిఎంగా పిలిచే మరో దశ కూడా ఉంటుంది. ఆ దశ రాకెట్‌ను క్రమబద్ధంగా నిర్ణీత కక్ష్యకు చేర్చడానికి ఉపయోగపడుతుంది. ఈ సారి దీన్ని నిశితంగా పరిశీలించి రూపొందించారు. గతంలో జరిగిన మొదటి ప్రయోగం విఫలం చెందడానికి ఈ విటిఎంలో తలెత్తిన సాంకేతిక అవరోధం ఒక కారణంగా అప్పట్లో భావించారు. ఇదిలావుంటే షార్‌లో ఉపగ్రహాలను మోసుకెళ్లే రాకెట్ ప్రయోగం జరగడం ఇటీవల కొంత ఆలస్యమైంది. మధ్యలో కొన్ని ప్రైవేటు ప్రయోగాలు, >>2

# రాజ్‌భవన్‌లో 'ఎట్ హోం'

### గవర్నర్ విందుకు హాజరైన సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్ కల్యాణ్, పలువురు మంత్రులు, ప్రముఖులు



గురువారం రాజ్‌భవన్‌లో ఎట్‌హోం కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ నజీర్, సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్ కల్యాణ్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ తదితరులు

**విజయవాడ,ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:** స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఇచ్చిన తేనీటి విందు(ఎట్ హోమ్) గురువారం సాయంత్రం ఘనంగా జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్. ఎపి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ తదితరులు కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. అత్యంత సందడిగా జరిగిన ఈ కార్యక్రమం జాతీయ గీతం ఆలాపనతో ఆరంభమైంది,జాతీయ గీతం ఆలాపనతో ముగిసింది.ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరిని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ స్వయంగా వారి వద్దకు వచ్చి పలకరించి.అభివాదం చేసారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ పలు అంశాలపై తేనీటి విందు స్వీకరిస్తూ మాట్లాడారు. వారితో పాటు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్‌సింగ్ మాట కలిపారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఎపిపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, మానవవనరుల శాఖా మంత్రి నారాలోకేష్ తదితరులతో ముచ్చటించారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను అభినందించారు. మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ ఈ కార్య క్రమంలో ప్రతి ఒక్కరితో మాట్లాడుతూ హుషారుగా కన్పించారు. ఆయన రాష్ట్రమంత్రులు పలువురిని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు పరిచయం చేసారు. సిఎం సతీమణి నారా భువనేశ్వరి,బిజెపి ఎంఎల్‌ఏ యలమంచిలి సత్యనారాయణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి. మాజీ ఎంఎల్‌ఏ కె.రామకృష్ణ, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎంఎల్‌ఏలు, ఐఎఎస్,.ఐపిఎస్ అధికారులు,కళాసాంస్కృతిక రంగాలకు చెందిన ప్రముఖులు,స్వాతంత్ర్య సమర యోధులు, రచయితలు హాజరయ్యారు.వైకాంగ్రెస్ పార్టీ నేతలు ఎవ్వరు ఈ విందుకు హాజరు కాలేదు.

### ఎపికి ఐపిఎస్ కేడర్
# సంఖ్యాబలం పెంపు

**విజయవాడ.ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి కి ఐపీఎస్ క్యాడర్ సంఖ్యా బలాన్ని ప్రభుత్వం పెంచింది.ఇప్పటి వరకు 144 మంది ఐపిఎస్‌ల సంఖ్యాబలం ఎపి కేడర్‌కు ఉంది.దీనిని 174కు పెంచింది. కేడర్ స్ట్రేంత్‌పై ఇటీవల ఏపీ ప్రభుత్వ కేంద్ర అంతరంగిక శాఖకు ప్రతిపాదనలను పంపింది.ఇందుకు కేంద్ర హోం మంత్రిత్వశాఖ అనుమతినిస్తూ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.ఆ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం గెజిట్‌లో ప్రచురించింది.

ఈ క్యాడర్ పెంపు వల్ల రాష్ట్రానికి అదనంగా మరో 30మంది ఐపిఎస్‌ల సంఖ్యాబలం పెరుగుతుంది. దీంతో సీనియర్ డ్యూటీ పోస్టుల్లో 95 మంది అధికారులను,కేంద్ర డిప్యూటేషన్‌కు రిజర్వుగా 38మందిని,రాష్ట్రాలకు డిప్యూటేషన్‌కు రిజర్వుగా 28మందిని కేటాయించింది.డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా 121 మందిని,పదోన్నతుల ద్వారా 58 మంది ఐపీఎస్‌లను ఇవ్వనుంది.వీటికి సంబం ధించిన వివరాలన్ని గెజిట్ నోటిఫికేషన్‌లో ప్రస్తావించారు.ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్వర్వులు జారీ చేసారు.

## గాజాపై ఇజ్రాయెల్ యుద్ధం మిగిల్చిన విషాదం
## 40 వేలు దాటిన మరణాలు

9లో

16-8pg2exHMNWJQE.qxd:16-8pg2exHMNWJQE.qxd 01/01/01 9:32 AM Page 1





గురువారం 78వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా న్యూఢిల్లీలోని నేషనల్ వార్ మెమోరియల్ వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము



గురువారం ఎర్రకోటవద్దకు వచ్చిన ప్రజలను పలుకరిస్తున్న ప్రధాని మోడీ



గురువారం న్యూఢిల్లీలోని ఎఐసిసి ప్రధాన కార్యాలయంవద్ద ఖర్గేతో సోనియా గాంధీ, రాహుల్

# ప్రజాస్వామ్య ప్రభుత్వం

>>నంలో జరిగిన వేడుకల్లో గురువారం పాల్గొన్నారు.భారత స్వాతంత్ర్య విజయకేతనం మువ్వన్నెల జెండాను ఎగురవేసారు.అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.స్వాతంత్ర దినోత్సవ ఉత్సవాలు జరుగుతున్న మైదానంలో ప్రత్యేక వాహనంలో తిరుగుతూ ప్రజలందరికి అభివాదం చేసారు.తదుపరి ఉత్సవ వేడుకల వేదికపై నుంచి సిఎం చంద్రబాబు ఉద్వేగపూరిత ప్రసంగం చేస్తూ గత అయిదేళ్లలో దెబ్బతిన్న ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను తిరిగి పొందేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.గత అయిదేళ్ల ప్రజలు ఏ స్వేచ్ఛను కోల్పోయారో దానిని అందించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజలకు ఉపయోగపడే విధానాలు రూపొందిస్తున్నామన్నారు.అభివృద్ధి,సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని 100 రోజుల టార్గెట్‌గా అన్ని శాఖల్లో సమీక్షలు చేస్తున్నామన్నారు.గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన శాఖలన్నింటిని పునరుద్దరిస్తున్నామన్నారు.1957 కంటే ముందు బ్రిటిష్ దుర్మార్గపు పాలనపై తెలుగునేల తిరుగుబాటు చేసిందని చరిత్రకారులు చెబుతున్నారు.ఇది చైతన్యం కలిగిన ప్రాంతం,విభజనతో ఏర్పడిన నవ్యాంధ్రకు రాజధాని కూడా లేని పరిస్థితిలో నాడు పాలన ప్రారంభించామన్నారు.అటువంటి పరిస్థితి నుంచి ప్రభుత్వాన్ని పట్టాలెక్కించామన్నారు.మాకున్న అనుభవం, ప్రజలు సహకారంతో కొద్ది కాలంలోనే నిలదొక్కుకున్నాం,120కిపైగా సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచాం,ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ప్రథమంగా నిలిచాం.రూ.16 లక్షల కోట్లు పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకుని దేశం దృష్టిని ఆకర్షించామన్నారు.2014లో రాజధాని లేని పరిస్థితి నుంచి 2014లో పాలన ప్రారంభించామన్నారు.కొద్దికాలంలోనే నిలదొక్కున్నామన్నారు.దేశంలో ఎవ్వరు ఊహించని విధంగా అభివృద్ధి చెందామన్నారు.2014-19 మధ్య కాలంలో టాప్-3 రాష్ట్రాల్లో ఒక్కటిగా నిలిచామన్నారు.2014-19 మధ్య కాలంలో పోలవరం, రాజధాని నిర్మాణ పనులు పరుగులు పెట్టించామన్నారు.టిడిపి అధికారం కొనసాగుంటే పోలవరం ఫలితాలు ఇప్పటికే వచ్చేవన్నారు.దురదృష్టవశాత్తు ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసారు. ప్రశ్నిస్తేనే దాడులు చేసారు. ప్రజా వేదికతోనే విధ్వంస పాలన చేపట్టారు. రాజధాని అమరావతి పురిట్లోనే చంపే ప్రయత్నం గత ప్రభుత్వం చేసింది.అన్ని రంగాల్లో దోపిడీ చేసారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ ఉప ప్రణాళిక నిధులను పక్కదారి పట్టించారు.గత ప్రభుత్వ విధానాల అప్పుల భారం పెరిగింది.గత ప్రభుత్వ విధానాల వల్ల తలసరి రుణం భారం పెరిగింది.తలసరి ఆదాయం తగ్గిందని విమర్శించారు.మద్యం ఆదాయాన్ని ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టారు.విద్వంస పాలనపై ప్రజలు విసిగిపోయారు.చైతన్యం వెల్లువెత్తిందన్నారు.వైఎస్సార్సీ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసి,కూటమి అద్భుత విజయం అందించారు.కొత్త ప్రభుత్వంపై ఎన్నో ఆశలు ఉన్నాయి. ప్రజల ఆశలు నెరవేరుస్తామన్నారు.సుపరిపాలనకు తొలిరోజు నుంచే కూటమి ప్రభుత్వం నాంది పలికింది.100రోజుల కార్యచరణ రూపకల్పన చేసి వెళ్లిపోయిన పరిశ్రమలను తిరిగి రప్పించే ప్రయత్నం చేస్తున్నామన్నారు.ప్రజలే దేవుళ్ళు, సమాజమే దేవాలయం అన్న ఎన్టీఆర్ అడుగు జాడల్లో ప్రభుత్వం పయనిస్తోందన్నారు.అధికారం చేపట్టిన రోజే ఐదు సంతకాలు చేసి మాట నిలబెట్టుకున్నాం,నాడు,నేడు పేరిట గత ప్రభుత్వ పాఠశాల విద్యను నిర్వీర్యం చేసింది. పాఠశాలలకు పార్టీ రంగులేసి,. విద్యా ప్రమాణాలకు గత ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చింది.మెగా డీఎస్సీపై సంతకం చేసి 16వేలకుపైగా ఉపాధ్యాయపోస్టులు భర్తీ చేస్తున్నామన్నారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను మొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే రద్దు చేసామన్నారు.వృద్దుల పెన్షన్‌ను రూ.4వేలకు పెంచి అందిస్తున్నామన్నారు. పంపిణీలో రికార్డు సృష్టించామన్నారు. వలంటీర్లు లేకుంటే పెన్షన్ పంపిణీ సాధ్యం కాదని,గత ప్రభత్వం వృద్దుల ప్రాణాలు తీసిందన్నారు.వలంటీర్లు లేకుండానే తొలి రోజునే 99శాతం ఫింఛన్లు అందించామన్నారు.అన్న క్యాంటీన్లను నేటి నుంచి ప్రారంభిస్తున్నాం,1.45లక్షల మందికి రూ.5రోజునే భోజనం అందిస్తామన్నారు.గిరిజన ప్రాంతాల్లోను అన్న క్యాంటీన్లు ఉంటాయన్నారు.అన్న క్యాంటీన్లుకు విరివిగా విరాళాలు ఇవ్వాలన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పనకు స్కిల్ సెన్సస్ చేపడుతున్నామన్నారు. ప్రపంచంలో తొలిసారి స్కిల్ సెన్సెస్‌ను చేపడుతున్నారు.నిర్మాణ రంగ కార్మికులను దృష్టిలో పెట్టుకుని ఉచిత ఇసుక విధానం తెచ్చామన్నారు.గత ప్రభుత్వంలో జరిగిన ఇసుక అక్రమాలపై సిఐడితో విచారణ జరిపిస్తామని ప్రకటించారు.రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం నిర్దిష్ట నిర్ణయాలతో పాలన సాగించబోతున్నాం,నూతలన ఆలోచనలతో 15శాతం వృద్ధి రేటు సాధించడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నాం,దేవుడి దయ వల్ల సాగునీటి ప్రాజెక్టులకు జూలైలోనే జలకళ వచ్చింది. కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులన్ని నిండాయి. సమర్దనీటి నిర్వహణ ద్వారా అన్ని ప్రాంతాలకు సాగునీరందిస్తాం.రైతు ఆదాయం పెంచి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం. వంశధార.,నాగావళి, గోదావరి,కృష్ణా,పెన్నా నదుల అనుసంధానం మా ప్రభుత్వ విధానం అన్నారు.గత ప్రభుత్వ అసమర్దతతో దెబ్బతిన్న పోలవరాన్ని ముందుకు తీసుకుని వెళ్తామన్నారు.యువతకు అవకాశాలు సృష్టిస్తే అద్భుతాలు సాధిస్తారు.అందుకే మేము నైపుణ్యగణనను చేపట్టిన విషయాన్ని ప్రస్తావిస్తున్నాం.ప్రభుత్వ ఉద్యోగులంటే ప్రభుత్వంలో భాగస్వాములు,వాళ్ళకు 1వ తేదినే జీతాలు ఇస్తున్నామన్నారు.అభివృద్ధి, సంక్షేమం,సామాజిక న్యాయం,సూపర్ సిక్స్-6 హమీలను ఇచ్చాం. రాష్ట్ర పరిస్థితిపై ఏడు అంశాలపై శ్వేత పత్రాలు విడుదల చేసాం,. పోలవరం, అమరావతి, రాజధాని, విద్యుత్తు వంటి శాఖలపై శ్వేతపత్రాలు విడుదల చేసాం,.శ్వేత పత్రాలతో ఎపికి జరిగిన నష్టాన్ని ప్రజలకు వివరిస్తున్నామన్నారు.రివర్‌టెండరింగ్ పేరుతో పోలవరం ప్రాజెక్టుకు తీవ్ర నష్టం చేసారు.మూడు రాజధానుల పేరుతో ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారు.2018 నాటికి ఇంధన మిగులు రాష్ట్రంగా ఏపీ మారింది.2019-24 మధ్య ఏపీ ఇంధనరంగానికి రూ.1,29,503 కోట్లు నష్టం జరిగింది.ఇసుక,ఖనిజ సంపదను కొల్లగొట్టడం ద్వారా రూ.19వేల కోట్లు నష్టం వచ్చిందన్నారు.అస్తవ్యస్థ ఇసుక విధానంతో 20లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కొల్పోయారు.నాణ్యతలేని మద్యం,గుర్తింపు లేని బ్రాండ్లు తీసుకొచ్చారు. రాష్ట్ర ఎక్సైజ్ ఆదాయానికి భారీగా నష్టం తీసుకొచ్చారన్నారు.వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం కారణంగా రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడింది.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలును ప్రారంభించామన్నారు. సూపర్ సిక్స్ వాగ్దానాలకు కట్టుబడి ఉన్నామన్నారు.16,347 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి మెగా డీఎస్సీ ప్రకటించామన్నారు. ల్యాండ్‌టైటిలింగ్



పోలీసు దళాలకు ట్రోఫీని అందజేస్తున్న సిఎం చంద్రబాబు

చట్టాన్ని రద్దు చేసామన్నారు.గత ప్రభుత్వ విధానాల కారణంగా రాష్ట్ర ఆర్దిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపటం ప్రారంబించుటమే అన్నారు.మొత్తంగా ప్రజల విశ్వాసాన్ని ముఖ్యంగా పెట్టుబడులదారులల నమ్మకాన్ని ప్రభావిత పరచి.వారిని గందరగోళానికి గురిచేసిందన్నారు.ఆదాయ వృద్ది పరిమితంగా ఉన్నప్పటికి ఖర్చులు అపరిమితంగా ఉన్నాయన్నారు. అప్పులు చెల్లింపు బాధ్యతలు బాగా పెరిగాయన్నారు.సామాజిక భద్రత పెన్షన్లను రూ.4వేలు పెంచామన్నారు.రాష్ట్ర పరిస్దితిని అర్దం చేసుకుని రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రజలు సహకరించాలన్నారు.

నిధుల మళ్ళింపు,అధిక ద్రవ్యోల్బణం ఉన్నప్పటికి అధిక పన్నులు విధించడం,విద్యుత్తు రంగంలో రుణాలు పెరగడం,మూలధన వ్యయాన్ని నిర్లక్ష్యం చేయడం ద్వారా ఆర్దిక దుర్వినియోగానికి కారణమై, చివరకు ఆర్దిక వ్యవస్థ మందగమనానికి దారి తీసింది. వనరులలో అపారమైన అంతరాన్ని కార్పొరేషన్ల ద్వారా రుణాలు తీసుకొని తరచూ పూరించడానికి ప్రయత్నించడం. ప్రభుత్వ వ్యయంపై ఖర్చు చేయమనని ఒత్తిడి చేయడం ద్వారా ఈ ప్రక్రియలో కార్పొరేషన్లను బలహీనపరచడం జరిగింది. సహజ వనరుల దోపిడిని బహిర్గతం చేస్తామన్నారు.తప్పు చేసిన ఏ ఒక్కరిని వదిలిపెట్టం ,నాటి అక్రమాలపై లోతైన దర్యాప్తు చేయిస్తాం, అక్రమార్కులను శిక్షించి తీరుతామన్నారు.రాష్ట్రం నడిబొడ్డున సంపదను సృష్టించే ప్రజా రాజధానిగా అమరావతినికి శంకుస్థాపన చేసామన్నారు.

రాష్ట్రం నడిబొడ్డున ఏర్పాటు చేసిన ఈ రాజధాని గత అయిదేళ్ళలో నిర్లక్ష్యానికి గురి అయినట్లు సీఎం తెలిపారు.రాజధాని తిరిగి ప్రతిష్టాత్మకంగా నిర్మించుకుందామన్నారు.గత ప్రభుత్వ అసమర్ద విధానాలతో రాష్ట్రంలో అప్పులు పెరిగి రూ.9.74లక్షల కోట్లుకు చేరుకున్నాయన్నారు.తలసరి అప్పు ఇప్పుడు రూ.1,44,336కు పెరిగిందన్నారు.తలసరి ఆదాయం 13.2శాతం నుండి 9.5శాతానికి తగ్గింది.అంటే గత ప్రభుత్వంలో ప్రజల తలసరి ఆదాయం బాగా తగ్గిందన్నారు. రాష్ట్రంలో పోర్టుల అభివృద్ధి,విమానాశ్రయాల అభివృద్ధి ,వివిధ రంగాలకు రాష్ట్రాన్ని హబ్‌గా మార్చడం.,అన్నదాత సుఖీభవ తదితరంశాలపై సీఎం చంద్రబాబు మాట్లాడారు.ఆయన ప్రసంగం అనంతరం వివిధ రాష్ట్ర అంతరంగిక దళాలను.,విధి నిర్వహణలో మంచి ప్రతిభను కనప్పర్చిన ఉద్యోగులను సీఎం చంద్రబాబు ఘనంగా సత్కరించారు.వారికి ట్రోఫీలు,జ్ఞాపికలు అందించారు.సీఎం చంద్రబాబు స్వాతంత్ర ఉత్సవ వేదిక దగ్గరకు రాగానే ఆయన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్.డీజీపీ ద్వారకా తిరుమలరావు,ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు జి,సృజన తదితరులు ఘనం స్వాగతం పలికారు.సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఈ ఉత్సవాల గ్యాలరీలో కూర్చుని సీఎం ప్రసంగ పాఠాన్ని చదువుతూ.విన్నారు.ఉత్సవాల సందర్భంగా వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

# తొలి లక్ష్యం

>> 140 కోట్లమందిప్రజల కలలను సాకారంచేయాలని, లక్ష్యనిర్దేశంతో ముందుకు సాగాలన్నారు. కొన్నేళ్లుగా విపత్తులు దేశాన్ని ఇబ్బంది పెట్టాయని, ఈసందర్భంగా విపత్తు బాధిత కుటుంబాలకు మోడీ తన సానుభూతిని ప్రకటించారు. 2047 నాటికి వికసిత్‌భారత్ మనందరి లక్ష్యమం అని భారత్‌నుప్రపంచ నైపుణ్యాల రాజధానిగా మార్చాలని తయారీ రంగంలో గ్లోబల్ హబ్‌గా భారత్‌ను మార్చాలని ప్రధాని అన్నారు. ప్రపంచానికే అన్నం పెట్టేస్థాయికి భారత్ ఎదగాలని, దేశాభివృద్ధికి పాలనా సంస్కరణలు అవసరమని న్యాయవ్యవస్థలో సంస్కరణలు అవసరమని ప్రధానిమోడీ ఆకాంక్షించారు. అంతరిక్షంలో భారత్ స్పేస్‌స్టేషన్ కల త్వరలో సాకారం కావాలని కోరారు. మనం అనుకుంటే 2047నాటికి భారత్ అభివృద్ధిచెందిన దేశంగా మారుతుందని, వికసిత్‌భారత్ 2047 నినాదం 140 కోట్లమందిప్రజల కలల తీర్మానమన్నారు. దళితులు పీడితులు ఆదవాసీలు గౌరవంగాజీవించాలని, వోకల్‌ఫర్ లోకల్ అనేది ప్రభుత్వ వ్యూహం అని ఈ నినాదమే ఇపుడు ఆర్థికవ్యవస్థలో సమూల మార్పులు తెచ్చిందన్నారు.

మెరుపుదాడులను దేశప్రజలు గర్వంగా భావించారని, అభివృద్ధి బ్లూప్రింట్‌గా సంస్కరణలు తీసుకొస్తున్నామని ప్రధానిమోడీ తెలిపారు. నేషన్ ఫస్ట్ రాష్ట్ర హిత్ సుప్రీం సంకల్పంతో ముందుకెళుతున్నామని బ్యాంకింగ్ రంగంలో ఎన్నో సంస్కరణలు తెచ్చామని భారత్ బ్యాంకింగ్ వ్యవస్థ ప్రపంచంలో అందరికీ చేరాలని మోడీ ఆకాంక్షించారు. భారీ సంస్కరణలు తెచ్చేందుకు ప్రభుత్వం సంకల్పంతో ఉందని దేశాభివృద్ధికి కొత్త ఆర్థిక విధానాలు అమలుచేస్తున్నామని తెలిపారు. ఉపాధి కల్పనలో గణనీయమైన ప్రగతిని సాధించామనియువతకు నూతన ఉపాధి అవకాశాలు ఒదుబాటులో ఉన్నాయన్నారు. అన్నిరంగాల్లో ఆధునిక సాంకేతికతకు పెద్దపీట వేస్తామని భారత్ త్వరలోనే ప్రపంచంలో మూడో ఆర్థికవ్యవస్థగా ఆవిర్భవిస్తున్నదన్నారు. స్వయం సహాయక రంగాలకు ఇప్పటివరకూ రూ.09 లక్షలకోట్ల రుణాలిచ్చామని, కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తామని ప్రధాని అన్నారు. అంతరిక్ష రంగంలో భారత్ బలమైన శక్తిగా ఎదిగిందని, వందలకొద్దీ స్టార్టప్‌లు వచ్చాయని ప్రైవేటు ఉపగ్రహాలు రాకెట్లు ప్రయోగిస్తున్నారని ప్రధాని అన్నారు. మరో 10 కోట్లమంది మహిళలు, కొత్తగా స్వయం సహాయక సంఘాల్లో చేరారని మౌలిక సదుపాయాల్లో పెనుమార్పులు తెచ్చామన్నారు. దేశ హితమే ప్రథమ ప్రాధాన్యమని అన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలని, మనకలలు సాకారం అయ్యే రోజు ఎంతో దూరంలో లేదన్నారు. నూతన నేర చట్టాల్లో శిక్షలకంటే న్యాయానికే ప్రాధాన్యత ఇస్తున్నామని ప్రభుత్వ ప్రమేయం అతితక్కువ ఉండేలా పౌరసేవలు ఉంటాయని ఎగుమతుల్లో పురోగతితో ప్రపంచ ప్రగతిలోభారత్‌పాత్ర పెరిగిందనిప్రధాని అన్నారు. ఒకప్పుడు మొబైల్‌ఫోన్లు దిగుమతిచేసుకున్నామని, ఇపుడు మనమే ఎగుమతిచేస్తున్నామన్నారు. వైద్యవిద్యకోసం లక్షలు ఖర్చుచేసి విదేశాలకు వెళుతున్నారని, విద్యకోసం విదేశాలకు వెళ్లే దుస్థితిని తప్పిస్తామని స్పష్టంచేసారు. వచ్చే ఐదేళ్లలో 75 వేల మెడికల్ సీట్లు రాబోతున్నాయని తెలిపారు. చంద్రయాన్‌ప్రయోగం యువతలో శాస్త్రీయ ఆసక్తిని పెంచిందని ప్రపంచానికి సేంద్రీయ ఆహారం అందించేస్థాయికి మన రైతులు చేరుకున్నారన్నారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే భయపడే పరిస్థితి తెస్తామని హెచ్చరించారు. 5జితోనే ఆగదని, కమ్యూనికేషన్ల వ్యవస్థలో 6జిపైనా అధ్యయనం కొనసాగుతోందన్నారు. గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా భారత్‌ను రూపొందిస్తామని ప్రధాని పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 16-08-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్ష ఋతువు, శుక్లపక్షం,
ఏకాదశి ఉ.9.40,
మూల మ.12.43,
వర్జ్యం ఉ.11.08-12.44,
2) రా.9.57-11.29
దు.ఉ.8.32-9.23, 2) మ.12.46-1.37,
శుభసమయం : ఉ.6.30-7.15,
సా.5.30-6.15
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ఆరోగ్య విషయాలలో జాగ్రత్త.

**వృషభం :** ముఖ్యమైన విషయాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. స్వల్పధన లాభం.

**మిథునం:** పలుకుబడి కలిగిన వ్యక్తులు పరిచయమవుతారు. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**కర్కాటకం :** సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు. సంఘంలో గౌరవమర్యాదలు పెరుగుతాయి.

**సింహం:** మీలోని ప్రతిభా పాటవాలు వెలుగులోకి వస్తాయి. సమస్యలు కొంతవరకు తీరుతాయి.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. కాంట్రాక్టులు లభిస్తాయి.

**తుల :** ఎంత కష్టించినా ఫలితం అంతంత మాత్రమే. భూవివాదాలు పరిష్కరించుకొంటారు.

**వృశ్చికం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రముగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**ధనుస్సు:** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి అనుకోని ఆహ్వానాలు అందుతాయి.

**మకరం:** భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కుంభం:** అనుకోని అతిథుల నుండి శుభ ఆహ్వానాలు అందుకొంటారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**మీనం :** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. కాంట్రాక్టులు లభిస్తాయి. వాహనాల కొనుగోలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 'అన్న' క్యాంటీన్లు ఆరంభం

>> 100 అన న్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. సెప్టెంబర్ నాటికి పూర్తి స్థాయిలో అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. పేదరికం లేని సమాజం కావాలన్నదే ఎన్టీఆర్ లక్ష్యమని చంద్రబాబు తెలిపారు. టిడిపి ప్రభుత్వం హయంలో నిర్వహించిన అన్న క్యాంటీన్లను గత వైఎస్సార్సీ ప్రభుత్వం మూసివేసి నిరుపేదలను రోడ్డున పడేసింది. క్యాంటీన్లలో అందించే ఆహారం సోమవారం నుండి శనివారం వరకు రోజూ ఉదయం అల్పాహారం కింద ఇడ్లీ-చట్నీ, సాంబరు అందిస్తారు. సోమవారం, గురువారం ఇడ్లీతో పాటు పూరీ కుర్మా, మంగళవారం, శుక్రవారం ఉప్మా-చట్నీ, బుధవారం, శనివారం పొంగల్-చట్నీ అందుబాటులో ఉంటాయిన్నారు. సోమవారం నుంచి శనివవారం వరకు రోజూ మధ్యాహ్నం, రాత్రి అన్నంతోపాటు కూర, పప్పు-సాంబారు, పెరుగు పచ్చడి అందిస్తారు.



గురువారం గుడివాడలో అన్న క్యాంటిన్ ప్రారంభించి భోజనం చేస్తున్న సిఎం చంద్రబాబు దంపతులు

## స్వాతంత్ర్య ప్రసంగంలో ప్రధాని మోడీ సరికొత్త రికార్డు

### వరుగా 11 సార్లు.. తాజాగా 98 నిమిషాలు



**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** స్వాతంత్ర్యదినోత్సవం రోజున జాతినుద్దేశించిన చేసిన ప్రసంగాల్లో కూడా ప్రధానిమోడీ రికార్డునమోదుచేసారు. వరుసగా 11వ సారి 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట బురుజుమీదినుంచి ప్రధాని మోడీ ఈసారి 98 నిమిషాల పాటుప్రసంగించారు. గత స్వాతంత్ర్య దినోత్సవాలతోపోలిస్తే ఈసారి మోడీ సుదీర్ఘ సమయం తీసుకున్నారు. ప్రసంగ అవధిలో కూడా మోడీదే రికార్డుగా నిలిచింది 2016లో మోడీ కేవలం 96 నిమిషాలపాటు ప్రసంగిస్తే 2017లో మోడీ కేవలం 56 నిమిషాల పాటుమాత్రమే ప్రసంగించారు. వరుసగా మూడోసారి పగ్గాలుచేపట్టిన మోడీ ఈసారి కూడా స్వాతంత్ర్య దినోత్సవం రోజున జెండా ఎగురవేసి దశాబ్దకాలంపైగా జాతీయ పతాకాలు ఆవిష్కరించిన భారత ప్రధానిగా రికార్డునమోదుచేసారు. ప్రధానిమోడీకి ముందు జవహర్‌లాల్ నెహ్రూ 1947లోను, ఐకె గుజ్రాల్ 1997లోను సుదీర్ఘ సమయంపాటుప్రసంగాలుచేసారు. నెహ్రూ 72 నిమిషాలు, గుజ్రాల్ 71 నిమిషాలపాటుప్రసంగాలుచేసారు. గతంలో నెహ్రూ కూడా స్వల్ప వ్యవధి ప్రసంగాలుచేసినవారిలో ఉన్నారు. 1954లో కేవలం 14 నిమిషాలు మాత్రమే నెహ్రూ ప్రసంగిస్తే 1966లో ఇందిరాగాంధీ కూడా 14నిమిషాలపాటు ప్రసంగించిన సందర్భాలున్నాయి.



రాకెట్ ప్రయోగానికి ముందు ప్రత్యేక పూజలు చేసిన ఇస్రో చైర్మన్ సోమనాథ్

# ప్రయోగం నేడే

>> పరిశోధనాత్మక ప్రయోగాలు మాత్రమే ఇక్కడ జరిగాయి. గగన్‌యాన్‌కు పూర్తి దృష్టి పెట్టడం, చంద్రయాన్-3 విజయం తర్వాత విజయోత్సవాలకు కొంత సమయం కేటాయించడంతో రాకెట్ ప్రయోగాలు ఆలస్యమైనట్లు కొందరు అంటున్నారు. శుక్రవారం ఉదయం ఎస్ఎస్ఎల్‌వి డి3 ప్రయోగం పూర్తి స్థాయి విజయం సాధించి భారత దేశానికి సమాచార, వాతావరణ, భూపరిశీలన, రక్షణ వంటి వాటి పరిష్కారానికి సహాయపడుతుందని భావిస్తున్నారు.

## భావితరాలకు తెలపాలి

>> ఆధ్వర్యంలో పోలీసు దళం మంత్రికి సెల్యూట్ సమర్పించారు. 194మంది అధికారులు సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందించారు. ఈకార్యక్రమంలో ఎంపీ సీఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ జిల్లా ఎస్పీ ఎం దీపిక తదితరులు పాల్గొన్నారు. హోంమంత్రి నివాసం వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నక్కపల్లిలో గల హోం మంత్రి నివాసం వద్ద అట్టహాసంగా నిర్వహించారు

## దేశంలోకి విదేశీ పర్యాటకులకు ఆహ్వానం

### ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ కొత్తనిర్ణయం

**ప్యాంగ్యాంగ్( ఉత్తరకొరియా), ఆగస్టు 15:** నియంతపాలకుడుగా పేరుపొందిన ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్‌జాంగ్ ఉన్ విదేశీ పర్యాటకులకు తీపి కబురు చెప్పారు. ఈశాన్యనగరమైన సంజియోన్‌కి డిసెంబరునెలనుంచి అంతర్జాతీయ పర్యాటకాన్ని పునఃప్రారంభిస్తున్నారు. ఇదే సమయంలో దేశంలోని ఇతర ప్రాంతాలకు కూడా పర్యాటకులను అనుమతించవచ్చని ఆదేశ టూరిస్టు కంపెనీలు వెల్లడించాయి.



గురువారం సిఎం చంద్రబాబు సమక్షంలో ఎన్టీపిసితో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకున్న దృశ్యం

# ఎన్టీపీసీతో ఒప్పందం

>> వ్యవస్థల ఏర్పాటు ద్వారా ఏటా రూ.118.27 కోట్ల మేర విద్యుత్ ఆదా అవుతుంది. 25 ఏళ్లలో రూ.2957 కోట్ల మేర ఆదా కానుంది. దీంతో పాటు ఏడాదికి 3.41 లక్షల మెట్రిక్ టన్నుల మేర పొల్యూషన్ తగ్గుతుంది అని చెప్పుకొచ్చారు. 25 ఏళ్లలో 85.25 లక్షల మెట్రిక్ టన్నుల మేర పొల్యూషన్ తగ్గించగలం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పుకొచ్చారు.

16-8Pg3exHMNWJQE.qxd:16-8Pg3exHMNWJQE.qxd 01/01/01 8:05 AM Page 1







గురువారం విజయవాడలో 78వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా రాష్ట్ర అభివృద్ధిని ప్రదర్శించే అలంకృత శకటాలు

# ఢిల్లీ స్వాతంత్ర్య వేడుకలకు అంగన్‌వాడీలు

**విజయవాడ ఆగస్టు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలోని వివిధ విభాగాల్లో ఉత్తమ పనితీరు కనబరిచిన అంగన్‌వాడీ కార్యకర్తలను ఢిల్లీలో నిర్వహించే స్వాతంత్ర్య వేడుకలకు ప్రత్యేక అతిథులుగా ఎంపిక చేసినట్లు ఆ శాఖ డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. వారంతా నేడు ఢిల్లీలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లా మల్లెనాయుడుపాలేనికి చెందిన ఆర్.రమణమ్మ, అనంతపురం నేతాజీకాలనీకి చెందిన నిర్మలమ్మ, అన్నమయ్య జిల్లా మదనపల్లెకు చెందిన జయలక్ష్మి, బాపట్ల జిల్లా కె.మల్లాయపాలేనికి చెందిన నాగమణి, ఏలూరు పీడీ కార్యాలయంలో పనిచేసే సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ సిహెచ్.నిర్మలను ఎంపిక చేసినట్లు తెలిపారు. పూర్వ ప్రాథమిక విద్య నమోదు, పోషణ స్థితిని పెంపొందించడం, ఇంటికేరేషన్ సరుకుల పంపిణీ, గర్భిణులు బాలింతల నమోదు, లబ్ధిదారుల వివరాలు పోషణ్ ట్రాకర్‌లో నమోదు చేయడంలో వీరు ఉత్తమ పనితీరు కనబరిచారు. కేంద్ర పంచాతీరాజ్ మంత్రిత్వ శాఖ ఆహ్వానంపై గుంటూరు జడ్పీ ఛైర్‌పర్సన్ కథేరా హెనీక్రిస్టినా, పశ్చిమగోదావరి జిల్లా వీరాసరం ఎంపీపీ వీరపల్లి దుర్గాభవాని, అల్లూరి సీతారామరాజు, కృష్ణా, అనంతపురం, విజయనగరం జిల్లాలోని వివిధ గ్రామాల సర్పంచులు ఎల్.చిత్తమ్మ పి.కృష్ణకుమారి, బి.కవిత, వై.ఆదిలక్ష్మి కె.ఆదినారాయణ, వి.వెంకటరావు, పి.రామమణికంఠ, ఎస్, మోహనరావు. వి.వెంకటరావులను ఢిల్లీలో జరిగే స్వాతంత్ర్య వేడుకలకు పంపించినట్లు రాష్ట్ర పంచాయతీరాజ్ అధికారులు తెలిపారు.

## రాష్ట్రంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ : ఇసి

**విజయవాడ ఆగస్టు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ కోసం ఎన్నికల సంఘం ప్రకటన జారీ చేసింది. అక్టోబరు 1 వ తేదీ నాటికి ఓటర్లుగా అర్హులయ్యే వారి పేర్లను జాబీతాలో చేర్చేలా సవరణ ప్రక్రియ చేపట్టనున్న ఈసీ 2025 జనవరి 1 వ తేదీ నాటికి తుది ఓటర్ల జాబీతా ప్రకటన కోసం ప్రక్రియను ప్రారంభించేలా ప్రకటన విడుదల చేసింది. ఓటర్ల జాబితాలో సవరణలు, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్‌ప్రక్రియను ఆగస్టు 20వ తేదీ నుంచి ఈసీ ప్రారంభించనుంది. ఇక ,అక్టోబరు 28 వ తేదీ వరకూ ముసాయిదా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని నిర్ణయం తీసుకుంది. అలాగే అక్టోబరు 29వ తేదీన ముసాయితా ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం ప్రకటించనుంది. 2024 నవంబరు 29 వ తేదీ వరక ముసాయితా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు స్వీకరించనుంది.

# భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం మన ధ్యేయం

## -సేవాభావంతో మరింత ఉన్నతంగా సేవలు - తిరుపతిలో టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుపతి,ఆగస్ట్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచం నలుమూలల నుండి తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనానికి వస్తున్న భక్తులకు మరింత త్వరగా, సంతృప్తికరంగా స్వామివారి దర్శనం కల్పించేందుకు టిటిడి ఉద్యోగులు అంకితభావంతో సేవలందించాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు పిలుపునిచ్చారు. టిటిడి నిర్వహణలోని అన్ని ఆలయాల్లో జాయంగార్లు, ఆతర ప్రముఖ ఆగమశాస్త్ర నిపుణుల సలహాల మేరకు నిత్యకైంకర్యాలను ఆగమోక్తంగా నిర్వహిస్తున్నామన్నారు. రానున్న అక్టోబర్ 4నుండి స్వామివారి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు విస్తృతంగా ఏర్పాట్లుచేస్తున్నామన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని గురువారం ఉయదం టిటిడి పరిపాలన భవనం ప్రాంగణంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, సిఇ నాగేశ్వరరావు, ఎఫ్ఎసిఎఒ బాలాజీ ఇతర అధికారులతో కలసి గురువారం ఉదయం జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఇఒ శ్యామలరావు మాట్లాడుతూ తిరుమల స్వచ్ఛతకు మారుపేరని, పరిశుభ్రతను మెరుగ్గా ఉంచడానికి



ఎప్పటికప్పుడు మెరుగైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. భక్తులకు దర్శనం, వసతి మరింత సులభతరం చేశామన్నారు. స్థానిక ఆలయాల్లోనూ భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పన దిశగా పనిచేస్తున్నామని ఇఒ తెలిపారు. సనాతన హిందూ ధర్మప్రచారాన్ని విస్తృతంగా జనబాముళ్యంలోనికి తీసుకెళ్ళడంలో టిటిడి హిందూ ధార్మికప్రాజెక్టులను కొన్ని దశాబ్దాల క్రిందట ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. టిటిడిలోని 33విద్యాసంస్థల్లో 19 వేలమందికిపైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారన్నారు. ఎక్కువమంది యువత స్వచ్ఛందంగా శ్రీవారి సేవలో పాల్గొని, భక్తులకు విశేషసేవలందిస్తున్నారని ఇఒ తెలిపారు. ఇతర ధార్మిక సంస్థలకు టిటిడి స్ఫూర్తి దాయకంగా ఉండాలని, సర్వజగ రక్షకుడైన శ్రీవేంకటేశ్వరస్వామి యావత్ ప్రపంచానికి శాంతి సౌఖ్యాలు ప్రసాదించాలని ప్రార్థించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం టిటిడిలో వివిధ విభాగాల్లో అంకిత భావసేవలందించిన 36మంది అధికారులు, 251మంది ఉద్యోగులకు శ్రీవారి వెండిడాలర్, ప్రశంసాపత్రం అందజేశారు. అలాగే టిటిడి ఉద్యోగుల పిల్లలకు సంబంధించి ఇంటర్‌లో ప్రతిభ కనబరచిన 19మంది విద్యార్థులకు 2,116 రూపాయలు, 10వతరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు 55మందికి 1,116 రూపాయలు నగదు బహుమతులను ఇఒ శ్యామలరావు అందజేశారు. సాంస్కృతిక,నృత్య కార్యక్రమాలు, పోలీసు జాగిలాల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# అంతరిక్ష కేంద్రంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

## - జాతీయ జెండా ఎగురవేసిన ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్



షార్‌లో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 15 ప్రభాతవార్త** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక స్పేస్ సెంట్రల్ స్కూలు ఆవరణలో ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ జాతీయ జెండాను ఎగురవేసి ప్రసంగించారు. ఒక ఛైర్మన్ హోదాలో షార్‌లో జాతీయ జెండాను ఎగురవేయడం ఇదే తొలిసారి. శుక్రవారం ఉదయం జరగనున్న ఎస్ఎస్ఎల్వి డి3 రాకెట్ ప్రయోగ సన్నాహాల కోసం సోమనాథ్ షార్‌లోనే ఉండటంతో ఆయన చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పేస్ సెంట్రల్ స్కూలు విద్యార్థులు, షార్ అధికారులు, సీఐఎస్ఎఫ్ దళాల ముందు ఛైర్మన్ సీఐఎస్ఎఫ్ కమాండెంట్ నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పెరేడ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమనాథ్ మాట్లాడుతూ గత ఏడాది దాదాపు ఇదే సమయాన చంద్రయాన్-3 ప్రయోగ విజయంతో దేశం గర్వించే స్థానం సంపాదించామన్నారు. పరిశోధనలు, ప్రయోగాలలో ఇస్రో మరింత ముందుకు దూసుకెళుతుందని చెప్పారు. ఇందుకు తగ్గట్లే ప్రతిష్టాత్మక ప్రయోగాలు భవిష్యత్‌లో జరుపుతున్నామని చెప్పారు. దేశాభివృద్ధిలోను, అంతరిక్ష ప్రయోగాలపరంగాను ఇస్రో ప్రముఖ పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ 2040లో చంద్రునిపైకి మనిషిని పంపించాలని ఆకాంక్షించిన విషయాన్ని గుర్తు చేశారు. అంతకు ముందు గగన్‌యాన్ ద్వారా వ్యోమగాములను అంతరిక్షంలోకి ఇస్రో పంపించనుందన్నారు. శ్రీహరికోట అంటే ఇస్రో గఘన విజయాల్లో పాలుపంచుకునే ఒక ముఖ్యమైన ప్రదేశమని ఆయన కొనియాడారు. ఇక్కడ కష్టపడి పనిచేసే తత్వంతో నిరంతరం శ్రమిస్తున్నట్లు సోమనాథ్ ఈ సందర్భంగా అన్నారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, విఎస్ఎస్‌సి డైరెక్టర్ ఉన్ని కృష్ణన్ నాయర్, కంట్రోల్ ఎం.శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ రమేష్‌బాబు, గ్రూప్ డైరెక్టర్ గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్పేస్ సెంట్రల్ స్కూలు విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇదిలావుంటే శ్రీహరికోటలోని వివిధ కాలనీలు, ప్రభుత్వ పాఠశాలల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సూళ్లూరుపేటలోని స్వర్ణముఖి నగర్ స్పేస్ సెంట్రల్ స్కూలు వద్ద రేంజ్ ఆపరేషనల్ డిప్యూటీ డైరెక్టర్ జి.గ్రహందొరై, షార్‌లోని క్యూసీహెచ్ కాలనీలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూలులో వాల్ఫ్ డిప్యూటీ డైరెక్టర్ రఘురామ్, శ్రీహరికోట ఎంపిపి స్కూల్లో ఎల్ఎస్ఎఫ్ డిప్యూటీ డైరెక్టర్ ఎస్.ముత్తు తెజియన్‌తో పాటు శ్రీహరికోట ఉద్యోగులు నివాసం ఉండే పులికాట్ నగర్ కాలనీలో అసోసియేట్ డైరెక్టర్ ఎ.సయ్యద్ హామీద్‌లు జాతీయ జెండాలు ఎగురవేసి ప్రసంగించారు.పాఠశాలల పిల్లలు, సిబ్బందితో పాటు సిఐఎస్ఎఫ్, పోలీసులు, యానాది వెల్ఫేర్ కమిటీ వారు పాల్గొన్నారు.

# హైకోర్టు ఆవరణలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

## జాతీయ జెండాను ఆవిష్కరించిన చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్

**విజయవాడ ఆగస్టు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర రాజధాని అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం జరిగిన ఈ వేడుకలకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ముఖ్య అతిధిగా పాల్గొని మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జస్టిస్ ఠాకూర్ మాట్లాడుతూ స్వరాజ్యం, స్వపరిపాలన భారతీయుల జన్మ హక్కు అంటూ నినాదాలు చేస్తూ స్వాతంత్ర సాధనకై ఎంతో మంది తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి వలస వాదుల పాన నుండి భారత దేశాన్నికి విముక్తి కలిగించారన్నారు.నేడు అటువంటి మహానుభావుల అందరినీ స్మరించుకుంటూ శిరస్సు వంచి ప్రణామాలు చేయాల్సిన శుభదినం అన్నారు. వారి దేశభక్తి, జాతీయవాదం ప్రస్తుత మరియు రానున్న తరాలవారికి ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. దేశ సమైఖ్యతను సమగ్రతను కాపాడేందుకు సరిహద్దుల్లో నిరంతరం పాటుపడుతున్న సాయుధ దళాల సేవలకు మనం అందరం



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్

ఎల్లవేళలా కృతజ్ఞులై ఉండాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందాన్నరు. ఈ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చట్టాన్ని గౌరవించే పౌరులుగా సమిష్టిగా పనిచేస్తూ దేశ గౌరవం సార్వభౌమత్యం మరియు ఐక్యతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాల్సి ఉందాన్నారు.

# ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూస్తున్నాయి: పురందేశ్వరి కీలక వ్యాఖ్యలు

**విజయవాడ ఆగస్టు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ దేశాలు భారతదేశం వైపు నేడు చూస్తున్నాయని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి వ్యాఖ్యానించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం జరిపారు. జాతీయ పతాకాన్ని పురందేశ్వరి ఎగుర వేశారు. ఈ వేడుకల్లో వివిధ మోర్చాల రాష్ట్ర అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మనకంటే ముందు తరం వాళ్లు ఎన్నో త్యాగాలు చేసి స్వాతంత్ర్యం తెచ్చారు. ఆ ఐకమత్యాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరి పైనా ఉంది. ఆ నాడు నలభై కోట్ల మంది దేశ ప్రజలు ఈ స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వామ్యం అయ్యారు. ఇప్పుడు మన దేశ జనాభా 144 కోట్ల మంది ఉన్నారు. మన దేశ ప్రజలంతా ఐకమత్యంతో ముందుకు వెళ్లాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు ఇచ్చారు. అని పురందేశ్వరి వెల్లడించారు. కొన్ని దేశాల



కుట్రల నేపథ్యంలో భారతీయులంతా ఒకటనే భావనతో ఉండాలి. 2040 నాటికి వికసిత భారత్ చూడాలనేది ప్రధాన మోదీ లక్ష్యం. వికసిత ఏపీ కోసం అంతా కలిసి పనిచేయాలి. రాష్ట్ర అభివృద్ధికి అంకితమై ముందుకు సాగాలి. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు కూటమికి తిరుగులేని అధికారం ఇచ్చారు. ప్రజల సమస్యలు పరిష్కారానికి బీజేపీ వారధి కార్యక్రమం ప్రారంభించింది. నేటి నుంచి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉంటారు. ప్రజల సమస్యలు పరిష్కరించి వాటిని ఒక యాప్‌లో కూడా పెడతాం. ప్రజలకు సేవకులుగా పని చేసి వారి కన్నీరు తుడుస్తాం అని పురందేశ్వరి పేర్కొన్నారు.

# ఇంజినీరింగ్ ఉద్యోగుల కోసం రాత్రి కళాశాలలు

**విజయవాడ ఆగస్టు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం ఆయా రాష్ట్ర సర్వీసుల్లో ఉద్యోగులకు శుభవార్త తెలిపింది.గత మూడేళ్లుగా మొదటి సంవత్సరంలో 80 శాతం సీట్లు భర్తీ అవుతున్న కళాశాలలను, యాస్పిరేషనల్ జిల్లాల్లో ఉన్న కళాశాలల్లో ఈ కోర్సులను ప్రవేశపెట్టేందుకు ఎపిసీటీఈ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో 8 కళాశాలల్లో 3 కోర్సులకు అనుమతులు ఇవ్వగా మరో ఎనిమిదింటిల్లో 2, ఒక కళాశాలలో ఒక్క కోర్సుకు అనుమతులు లభించాయి. మొత్తం 41.కోర్సుల్లో 1230 సీట్లు అందుబాటులోకి రానున్నాయి. వీటిల్లోనూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు సంబంధించిన కోర్సులే ఎక్కువగా ఉన్నాయి. సీఎస్ఈ కృత్రిమ మేధ మెషీన్ లెర్నింగ్ కంప్యూటర్ సైన్సు ఇంజినీరింగ్ మెకానికల్, సివిల్, ఈసీఈ, ఈఈఈ కోర్సులు ఉన్నాయి. రెగ్యులర్ బ్రాంచికి 60 సీట్లు కాగా దీనికి సంబంధించి ఒక్కో బ్రాంచికి 30 సీట్లకు ఏపీసీటీఈ అనుమతులు ఇచ్చింది. కొత్తగా వచ్చిన ఈ కోర్సులు, కళాశాలల నిర్వహణ, సీట్ల భర్తీకి ఉన్నత విద్యామండలి మార్గదర్శకాలు సిద్ధం చేస్తోంది. వీటిని ప్రభుత్వానికి సమర్పించనుంది. ఆ తార్వత విశ్వవిద్యాలయాలు అనుమతులు ఇస్తాయి. ప్రవేశాలకు ఏపీసీటీఈ మార్గదర్శకాలివి...కోర్సు నిర్వహించేందుకు మొత్తం సీట్లలో 1/3 సీట్లు భర్తీ కావాలి. అర్హత పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగా ప్రవేశాలు కల్పించాలి. విద్యా సంస్థకు 50 కిలోమీటర్ల దూరంలో పరిశ్రమలు ఎంఎస్ఎంఈ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో పని చేస్తూ ఉండాలి. పాలిటెక్నిక్ డిప్లొమా చేసిన వారు బీటెక్ రెండో ఏడాదిలో నేరుగా ప్రవేశాలు పొందొచ్చు మూడేళ్ల చదవాల్సి ఉంటుంది. పరీక్షలు, పాఠ్యాంశాలు రెగ్యులర్ విధానంలో ఉన్నట్లే నిర్వహిస్తారు. ఈ కోర్సులకు కళాశాలల్లో అందుబాటులో ఉన్న మానవ వనరులు, సదుపాయాలను ఉపయోగించుకోవచ్చు. అలా ఉపయోగించుకున్న సేవలకు అదనంగా గౌరవ వేతనం చెల్లించాలి. వర్కింగ్ ప్రొఫెషనల్స్ ప్రవేశాలకు విశ్వవిద్యాలయాలు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

# తిరుమల సమాచారం

## పవిత్రప్రతిష్టతో గోవిందుని పవిత్రోత్సవాలు



**తిరుమల,ఆగస్ట్ 15ప్రభాతవార్తప్రతినిధి:** వైష్ణవ సాంప్రదాయం ప్రకారం జాతశౌచం, మృతశౌచం వంటి సమయాల్లో తెలిసీతెలియకో భక్తులు, ఆలయ సిబ్బందిచేత కలిగే దోషాల వల్ల ఆలయ పవిత్రతకు ఎటువంటి భంగం వాటిల్లకుండా జరిపించే మూడురోజుల పవిత్రోత్సవాలు గురువారం ఉదయం ప్రారంభమయ్యాయి. వైఖానస ఆగమోక్తంగా జరిపించే ఈ ఉత్సవాల్లో తొలిరోజు ఉదయం శ్రీదేవి భూదేవిసమేత మలయప్పస్వామివారిని సంపంగిప్రాకారంలోని పవిత్రమండపంలోనికి వేంచేపుచేశారు. అక్కడ హోమాలు తదితర వైదిక కార్యక్రమాలు చేపట్టారు. వేడుకగా ఉత్సవమూర్తులకు పాలు,పెరుగు, తేనె, చందనం, కొబ్బరిజలం సుగంధద్రవ్యాలతో అభిషేకించారు. వేదపండితులు వేదసూక్తాలను పఠించారు. సాయంత్రం ఉత్సవమూర్తులు స్వామిఅమ్మవార్లు ఆలయ నాలుగు మాఢ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో స్వామివారికి జరిగే ఆర్జితసేవలు రద్దుయ్యాయి. పవిత్రోత్సవాల్లో తొలిరోజు గురువారం మధ్యాహ్నం శ్రీదేవిభూదేవిసమేల మలయప్పస్వామికి పవిత్ర ప్రతిష్ట చేశారు. ఈ సందర్భంగా తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకారసేవలు రద్దయ్యాయి.

ఈ కార్యక్ర మంలో పెద్దజీయంగారు, చిన్నజీయంగారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధానఅర్చకుడు వేణు గోపాలదీక్షితులు, అర్చకులు పాల్గొన్నారు.

## పిఎస్ఎల్‌వి -డి 3 విజయవంతం కావాలి

### - తిరుమలలో ఇస్రో శాస్త్రవేత్తలు



**తిరుమల,ఆగస్ట్ 15ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశం ఖ్యాతి అంతర్జాతీయ స్థాయిలో మరింత ఇనుమడింపజేసేందుకు శ్రీహరికోటలోని ఇస్రో నూతన ప్రయోగాలు చేస్తూండటం తార్కాణమని ఇస్రో శాస్త్రవేత్తలు తెలిపారు. నూతనంగా ఇస్రో చేపడుతున్న పిఎస్ఎల్‌వి-డి 3 ఉపగ్రహం ప్రయోగం మరో 48గంటల్లో మొదలవనుండగా గురువారం ఉదయం ఇస్రో శాస్త్రవేత్తలు డైరెక్టర్ ఎకె పాత్ర, ప్రిన్సిపల్ కార్యదర్శి యశోధ బృందం తిరుమలకు చేరుకున్నారు. ఈ బృందం ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. నమూనా ఉపగ్రహాన్ని స్వామివారి పాదాలచెంత ఉంచి పూజలు చేశారు. అనంతరం ఈ ప్రయోగం విజయవంతం కావాలని శాస్త్రవేత్తలు శ్రీవారిని వేడుకున్నారు. తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి సుప్రభాతసేవలో నటుడు మహేశ్‌బాబు కుటుంబం



**తిరుమల,ఆగస్ట్ 15ప్రభాతవార్తప్రతినిధి:** స్వాతంత్ర్యదినోత్సవ వేల కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం బాగా జరిగిందని, స్వామివారిని సుప్రభాతసేవలో దర్శించుకోవడం మనసు ఆనందంగా ఉందని సినీనటుడు మహేశ్‌బాబు కుటుంబం భార్య నమ్రత శిరోద్కర్, కుమారుడు గౌతమ్, కుమార్తె సితారతో కలసి దర్శనం చేసుకుంది. వేకువజామున ఆలయం వద్దకు చేరుకున్న వీరికి టిటిడి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. సుప్రభాతసేవలో స్వామివారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి, శేషవస్త్రం, స్వామిచిత్రపటం బహుకరించారు. ఆలయం వెలుపల వీరిని చూసేందుకు అభిమానులు ఉత్సాహంచూపారు.

# ఉత్తమ అవార్డును అందుకున్నమున్సిపల్ కమిషనర్



దేవాదాయశాఖ మంత్రి నుంచి ఉత్తమ కమిషనర్ అవార్డు అందుకుంటున్న రమేష్‌బాబు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 15 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా అందించే ఉత్తమ పని తీరు అవార్డులలో ఈ ఏడాది శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్‌బాబు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ్‌నారాయణ రెడ్డి చేతులు మీదుగా అందుకున్నారు. గురువారం తిరుపతి కలెక్టరేట్ వద్ద విధి నిర్వహణలో జవాబుదారితనంతో వ్యవహారించి ప్రజాసంక్షేమ కార్యక్రమాల్లో చొరవ చూపిన అధికారులకు 'ఉత్తమ అధికారి' అవార్డులను అందించారు.ఈ అవార్డుల పండగలో శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబుకు అవకాశం దక్కింది. రమేష్‌బాబు 2017-2019లో ఇక్కడ తెలుగుదేశం పాలనలో కమిషనర్‌గా పని చేసారు. ఆయన హయాంలో టిడ్కో ఇళ్ళ నిర్మాణం,అన్నా క్యాంటిన్లు,రోడ్లు, మురుగునీటి కాలువలు,అమృతపథకాలు అమలు జరిగాయి. 2022లో మళ్ళీ ఇక్కడకు కమిషనర్‌గా వచ్చారు..ఆయన వచ్చినప్పటి నుంచి 'ప్లాస్టిక్ మీద యుద్ధం ప్రకటించారు.' ఇక తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత శాసనసభ్యుడు వెంకటసుధీర్‌రెడ్డి సూచనలతో అభివృద్ది కార్యక్రమాలు చేపడుతున్నారు. ముఖ్యంగా శానిటేషన్ మీద దృష్టి సారించారు. పరిపాలనలో ఆయన సిబ్బంది ద్వారా పని చేయించటంలో ఉదయమే వార్డుల్లో దర్శనమిస్తుంటారు. ఇక స్థానికంగా జరిగే శివరాత్రి, ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలు, సుబ్రమణ్యం స్వామి మహోత్సవాల్లో పారిశుధ్యం విషయంలో ఆయన పని తీరు ప్రత్యేకంగా ఉంటుంది. ఉత్సవాల సందర్భంగా రోడ్ల మీద పడే చెత్త కంటికి కనబడకుండా తొలగించటానికి ప్రణాళికా బద్ధంగా వ్యవహారించారు.ఉత్తమ కమిషనర్ అవార్డును దేవాదాయశాఖ మంత్రి ఆనం, కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు ఇచ్చారు.

వార్త

మితిమీరిన ఆశలకు పోయేవారే ఎక్కువగా మోసాలకు గురి అవుతుంటారు.

-అరిస్టాటిల్

# చిద్రమవుతున్న చిన్ననీటి వనరులు?

పాలకుల అలక్ష్యం, ఆశ్రితపక్షపాతం, అవినీతి కారణంగా ఒకనాడు దేశంలో కోట్లాది ఎకరాలకు సాగునీరు అందించిన లక్షలాది చిన్ననీటి వనరుల్లో అధికశాతం ఆక్రమణలకు గురై అదృశ్యమైపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. దేశంలో స్వాతంత్ర్యం వచ్చేనాటికి ఎన్ని చెరువులు,కుంటలు లాంటి చిన్ననీటి వనరులున్నాయి? ప్రస్తుతం ఎని ఉన్నాయి? ఉన్న వాటిలో ఎన్ని సాగునీరు అందిస్తున్నాయి? పరిశీలిస్తే దాదాపు సగానికిపైగా అదృశ్యమైపోయాయని చెప్పొచ్చు. వాటి స్థానాల్లో కొన్ని ప్రాంతాల్లో కాలనీలకు కాలనీలే వెలిస్తే మరికొన్ని ప్రాంతాల్లో చిన్ననీటి వనరుల కట్టలను తెంచివేసి సాగుభూములుగా మార్చుకున్నారు.ఉన్నవాటిని కూడా కాపాడేందుకు అటు కేంద్రం, ఇటు రాష్ట్రపాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. దశాబ్దాల తరబడి మరమ్మత్తులకు నోచుకోని చిన్ననీటి వనరులు వేల సంఖ్యలో ఉన్నాయని చెప్పొచ్చు. అయితే తెలంగాణకు సంబంధించి గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ కాకతీయ ద్వారా పూడికలు తీయించే కార్యక్రమం చేపట్టి మరమ్మత్తులు కూడా చేయించింది. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాజధాని హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉన్న చెరువుల స్థానంలో వెలిసిన అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు గతవారం రోజులుగా గట్టి ప్రయత్నమే చేస్తున్నది. భారత్‌లో ఒకనాడు చెరువుల సంఖ్యలోనూ వాటి కింద సాగు అవుతున్న విస్తీర్ణంలోనూ ఉమ్మడి రాష్ట్రం ఎంతో ముందు ఉండేది. ఆనాటి పాలకులు చిన్ననీటి వనరులకు ఎంతో ప్రాము ఖ్యత ఇచ్చేవారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత క్రమేపీ చిన్ననీటి వనరులపై శ్రద్ధతగ్గిపోయిందని చెప్పొచ్చు. అందులో ముఖ్యంగా ఆయా ఆయకట్టులోని రైతులను భాగస్వాములను చేయకుండా చేపట్టిన మరమ్మత్తులు కాంట్రాక్టర్లకు కల్పతరువుగా మారిపోయింది. అందుకే ఎన్నో చిన్న నీటి వనరులకు మరమ్మత్తులు చేసినట్లు రికార్డుల్లో లక్షలాది రూపాయలు వెచ్చించినట్లు రాసినా వాస్తవంగా క్షేత్రస్థాయిలో ఖర్చుపెట్టలేదు. చిన్ననీటి వనరులు అంతరించిపోతున్నాయనే విమర్శలు వెల్లువెత్తడంతో దేశంలో చెరువులకు మరమ్మత్తు చేసి పునరుద్ధరణకు సంబంధించి ప్రత్యేక పథకం అమలుకు శ్రీకారం చుట్టినా పాలకులు క్షేత్రస్థాయిలో అంతగా ఉపయోగించలేకపోయారు. సాక్ష్యాత్తు కేంద్ర మంత్రిత్వశాఖే ఆనాడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఒకదశలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న సమస్యలేమిటో తెలుసుకోవాలని, చెరువులపై అధ్యయనం చేసిన స్థాయీసంఘాన్ని ఆదేశించిందంటే అర్థం చేసుకోవచ్చు. వాస్తవంగా ఈ చిన్ననీటి వనరులపై అధ్యయనం చేసినకేంద్రం నియమించిన స్థాయీసంఘం ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో పర్యటించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లింది. ఉమ్మడిరాష్ట్రంలో డెబ్బైఐదువేల ఏడువందల అరవై ఒక్క చెరువులు, చిన్ననీటి వనరుల ద్వారా 16.4 లక్షల హెక్టార్ల సాగునీరు అందేదని ప్రస్తుతం ఎన్ని చిన్ననీటి వనరులున్నాయో వాటికింద ఏమేరకు సాగవుతుందో ప్రభుత్వం వద్ద నిర్దిష్టమైన రికార్డులు లేవనిపదేళ్ల క్రితమే స్పష్టం చేసింది. ఈ చెరువుల మరమ్మత్తుకు కేంద్రం ఇచ్చిన నిధులను కూడా అప్పటి పాలకులు ఏమాత్రం ఉపయోగించుకోలేకపోయారని స్థాయీసంఘం ఆ నివేదికలో వెల్లడించింది. ఉమ్మడి రాష్ట్రానికి ప్రపంచబ్యాంకు రుణం ఇరవైఐదు శాతం, కేంద్రం నిధులుకలిపి వెయ్యి నలభైనాలుగువేల కోట్ల రూపాయలతో మూడువేల చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాన్ని 2007-08లోప్రారంభించగా, 2014 ఆరంభం నాటికి కేవలం ఆరువేల ఎనిమిది వందల తొంభైఆరు చెరువులే మరమ్మత్తులకు నోచుకున్నాయని నివేదికలో వెల్లడించారు. అంతేకాదు వ్యవసాయవ్యర్థాలు, వ్యవసాయ రసాయనికాలు, మురుగునీరు, పారిశ్రామిక వ్యర్థాలతో చాలాప్రాంతాల్లో చెరువులు నిండిపోయి నిరుప యోగంగా మారిపోతున్నాయని, భూగర్భజలాలు కూడా కలుషితమవుతున్నాయని ఆందోళన వ్యక్తంచేసింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి ఇప్పటికికూడా ఎవరు అధికారంలోఉన్నాభారీ ప్రాజెక్టుల విషయంలో తీసుకున్నశ్రద్ధ పదోవంతు కూడా ఈ చిన్ననీటి వనరుల విషయంలో తీసుకోవడంలేదనే విమర్శను కొట్టివేయలేం. కొన్ని మరమ్మత్తులకు నోచుకోక వరద నీటికి పడినగండ్లు పూడ్చేవారులేక, మరికొన్ని సాగు కోసమో, లేక ఇళ్లపట్టాల కోసమో ఆక్రమణకు గురై వేలాది చిన్ననీటి వనరులు అదృశ్యమైపోయాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రపరిశీలిస్తే చిన్ననీటి వనరులకు మన పెద్దలెంత ప్రాధాన్యం ఇచ్చారోఅర్థమవుతుంది. కాకతీయులు కానీ, ఆ తర్వాత వచ్చిన విజయనగరాధీశుడు శ్రీకృష్ణదేవరాయల కాలం నుంచి సాగునీటికి ముఖ్యంగా చిన్ననీటి వనరులకు ఎంతోప్రాధాన్యత ఇచ్చారు. వాననీటిని వృధాగా పోనీయకుండా భౌగోళికపరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఒక క్రమపద్ధతిద్వారా నీటిపారుదల వ్యవస్థను ఏర్పాటు చేశారు. వాగులు, వంకలకు అడ్డుకట్టవేసి నీటిని మళ్లించి చిన్నచిన్న కుంటలు ఏర్పాటుచేయడం, అవి నిండితేఅలుగు ద్వారా మరొక కుంటలోకి నీటిని మళ్లించడం ఇలా కుంటలు, చెరువులు ఏర్పాటుచేశారు. వర్షాలవల్ల వస్తున్ననీటిని అంచనావేసి చిన్న, పెద్ద చెరువులను నిర్మించారు. రాజుల తర్వాత వచ్చిన బ్రిటిష్ కాలంలోనూ ఆయా ప్రాంతాల అవసరాలను బట్టి భూములను బట్టి వేలాది చిన్ననీటి వనరులను ఏర్పాటు చేశారు. కొత్త చిన్ననీటి వనరులను నిర్మించకపోతే పోయారు ఉన్నవాటిని కాపాడేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రతిపాదనలు, ప్రణాళికలు కాగితాల్లో తయారు చేసుకుంటే సరిపోదు. ఆచరణ రూపం దాల్చాలి. నీరు లేకుండా మనిషి మనుగడే కాదు నాగరికత ఊహించడం కష్టం.

చదరంగంలో మాదిరిగానే జీవితంలో కూడా ముందుచూపు ఎంతో అవసరం.



ఐ.జాన్సన్

జీవితంలో ఏదీ వ్యసనంగా పరిణమించకూడదు. అదే జీవితానికి ప్రధాన సూత్రం.



బైరన్

# ప్రజావాక్కు



## వైద్యుల దుస్థితి

కోల్‌కతా నగరంలో ఆర్‌జికార్ ప్రభుత్వ వైద్య కళాశాల ఆస్పత్రిలోవిధుల్లోఉన్న మహిళావైద్యురాలిపై అత్యాచారం చేసి, హత్య చేసిన దారుణ సంఘటన దేశాన్ని దిగ్భ్రాంతికి, తీవ్ర ఆందోళనకు గురి చేసింది. దేశంలో ఎలాంటి ప్రమాదకర పరిస్థితుల్లో, రక్షణ కొరవడిన స్థితిలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది ముఖ్యంగా మహిళలు విధుల్ని నిర్వహించాల్సి వస్తుందో ఇంకోసారి తేటతెల్లం చేసిన దుర్ఘటన. ఆపీజీ వైద్య విద్యార్థి36గంటలుగా విధుల్లో ఉన్నారు. అర్ధరాత్రి దాటాక కాసేపు సెమినార్‌రూమ్‌లో విశ్రమించిన సమయంలో దారుణ సంఘటనకి బలయ్యారు. నగరం మధ్యలో ప్రభుత్వఆస్పత్రిలో తమకి బాగా పరిచయమైన స్థలంలో తమ రక్షణకి ఇంతతీవ్రమైన ప్రమాదం ఉంటుందని ఆమె కలలో కూడా ఆనుకుని ఉండరు. అక్కడ సిసి కెమెరాలు పనిచేయడంలేదట. ఆగంతకులు రాకుండా సరిపడా భద్రత, సరైన వెలుతురు లేనిక్యాంపస్. ఇవన్నీ ఆ కిరాతక చర్యకు దోహదపడ్డాయి. ఇది వ్యవస్థాగత లోపం.

-డా.డి.వి.జి.శంకరరావు, విజయనగరం

## డ్రైనేజీ సమస్యలను తీర్చండి

తెలంగాణ రాజధానికి మరిన్నిహంగులంటూ ప్రభుత్వం సేకరిస్తామంటున్న వివరాలుతమవద్ద ఉన్నవే. ఇంటిపన్ను, కరెంట్, నీటి బిల్లులు మొదలైన ఆన్‌లైన్‌లో చెల్లించిన సమాచారం ప్రింట్‌వుట్లు తీసి పెట్టుకోవడం ఓపని. అదనంగా డిఫాల్టులుప్రభుత్వానికి తెలియందికాదు. మేకను మేపేది బలికేనని జనానికి తెలుసు. రోడ్లపైకి వస్తున్న డ్రైనేజీ చిన్న వానకు మునకలేస్తున్నా రోడ్లను సరిచేయడం సవాలుగా తీసుకుంటే ఏలిన వారిని తలుచుకుంటారు జనం.

-వి.ఆర్.ఆర్.ఎ.రాజు, హైదరాబాద్

## నిరాశ పరిచిన తీర్పు

ఎంతో శ్రమకోర్చి ఒలింపిక్స్‌లో బంగారు పతక అర్హత చేజార్చుకున్న భారత్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ కేవలం వంద గ్రాముల బరువే ఆమెపై అనర్హత వేటు వేసింది. అప్పటికి చాలా కష్టపడి ఎన్నో ప్రయాసలు, ప్రయత్నాలు చేసి బరువుతగ్గినా ఆ వందగ్రాముల బరువే భారమైంది. ఆమె దీనిపై కౌన్సిల్‌లో అప్పీల్‌చేసింది. తీర్పుని వాయిదాలు వేసి ఆమెతోపాటు భారత దేశ ఆశలని ఆశ నిరాశపరిచారు. ఆమెని వెన్నుతట్టి మరో విజయానికి ప్రోత్సహించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## హామీలను నెరవేర్చాలి

ఎపిలో మూడు పార్టీలకూటమి అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అయితే ఆ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి నెల దాటిపోయినా వారిచ్చిన హామీఅమలుకు నోచుకోలేదు. అధ్యయనం అంటు కాలయాపన చేస్తూ వచ్చారు. మరికొన్ని పథకాల విషయంలోను వారి తీరు ఇలానేఉంది. మాట మార్చేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. అయితే తెలంగాణలో అధికారంలోకి వచ్చిన రెండోరోజు నుంచే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆ వెంటనే యువతకు ఉద్యోగ అవకాశాలు. ఆసరా పథకం ద్వారా డబ్బులు అందిస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ మధ్యనే రైతు రుణమాఫీ పథకాన్ని అమలులోకి తెచ్చారు. కొందరి రైతుల రుణాలను మాఫీ చేశారు. దశలవారీగా రైతులందరి రుణాలు మాఫీ చేసి తీరు తామని అంటున్నారు. అయితే బిజెపి నాయకులు ప్రతి రోజూ విమర్శలు చేస్తున్నారు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## బాధ్యతను విస్మరిస్తున్న నాయకులు

తమ పార్టీ ఎన్నికల్లో ఓడి అధికార పక్షం నుంచి ప్రతిపక్షంలోకి రావటాన్ని బిఆర్ఎస్ నాయకులు భరించలేకపోతున్నారు. ప్రతిపక్ష స్థానంలో కూర్చోవటం అంటే ముళ్లపై కూర్చోవడంలా భావిస్తూ బాధపడుతున్నారు. ప్రభుత్వానికి సహకరించడం పోయి వారు చేస్తున్న ప్రతిఒక్క పనిని విమర్శిస్తున్నారు. అడ్డు తగులుతున్నారు. మరో ప్రతిపక్ష పార్టీ అయిన బిజెపి కూడా ఇలానే ఉంది. రాష్ట్రాన్ని అభివృద్ధిపరచడంలో భాగస్వాములు కావలసిన బిఆర్ఎస్, బిజెపి నాయకులు తమ బాధ్యతను విస్మరించి ప్రవర్తిస్తున్నారు. ఇది సమంజసం కాదు. ప్రతిపక్ష స్థానంలో కూర్చోవటం ఎంతటి వారికయినా తప్పదని ఈ పార్టీల నాయకులు గ్రహించాలి.

-మిథునం, హైదరాబాద్

## పన్నుల మోత

గత కొంతకాలంగా కేంద్రప్రభుత్వం వారుదాదాపు ప్రతి వస్తువుపై పన్నులమోత మోగిస్తుండటంతో సామాన్య ప్రజలు బేజారెత్తిపోతున్నారు. ముఖ్యంగా ప్యాక్ చేయని వస్తువులను మినహాయిస్తే ప్యాకింగ్ అయిన ప్రతి వస్తువుపై కేంద్రప్రభుత్వం ఎడాపెడా జిఎస్టీ విధిస్తూ సామాన్య ప్రజల అరకొర ఆదాయంపై చాలా తీవ్రస్థాయిలో కొరడా ఝుళిపిస్తుండటంతో వారు దిక్కుతోచని పరిస్థితులలోకి నెట్టివేయబడుతున్నారు.

-బి. మధుసూదనరెడ్డి, నంద్యాలజిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# తెలంగాణ ఐజిఎస్టీలో భారీ మోసం!

**ఐఐటీ హైదరాబాద్ తయారు చేసిన అప్లికేషన్ సర్వర్‌లోని వివరాలు స్పెషల్ ఇనీషియేటివ్స్ వాట్సాప్ గ్రూపులోకి వెళ్లాయని తేలింది. వాణిజ్య పన్నుల శాఖలో చాలా అక్రమాలు జరిగినట్లుగా అల్గారిథమ్ గుర్తించిన విషయం ప్రొఫెసర్ శోభన్‌బాబుకు తెలుసు. ఆ డేటాను ట్రాన్స్‌ఫర్ చేయాలని వాణిజ్య పన్నులశాఖ ఎన్నిసార్లు అడిగినా చేయలేదు. ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ఫిబ్రవరి 8న మెయిల్లో స్పందిస్తూ, ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఇచ్చిన ఆదేశాలనే వాణిజ్య పన్నుల శాఖాధికారులు అనుసరిస్తున్నట్లు చెప్పారు. ఈ పరిణామాలన్నీ నిశితంగా పరిశీలిస్తే సోమేశ్‌కుమార్‌కి కృష్ణ జన్మభూమికి వెళ్లక తప్పదని తెలుస్తుంది.**



మన్నారం నాగరాజు

తెలంగాణలో ఐజిఎస్టీ (ఇంటిగ్రేటెడ్ గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్) ఎగవేత ద్వారా రూ. వెయ్యి కోట్ల మోసం జరిగినట్లు తెలంగాణ కమర్షియల్ ట్యాక్స్ విభాగం తెలిపింది. ఈ వ్యవహారంపై నమోదైన కేసులో తెలంగాణ ప్రభుత్వ మాజీప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ పేరును ఏ5గా పోలీసులు చేర్చారు. ఇదే కేసులో ఏ1గా తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్ ఎస్వీ కాశీ విశ్వేశ్వరరావు, ఏ2గా ఉపకమిషనర్ ఎ.శివరామ్ ప్రసాద్, ఏ3గా హైదరాబాద్ ఐఐటీ ప్రొఫెసర్ శోభన్‌బాబు, ఏ4గా ప్లియంటో టెక్నాలజీస్ కంపెనీలు ఉన్నాయి. ఈ కుంభకోణంపై వాణిజ్య పన్నుల శాఖ సెంట్రల్ కంప్యూటర్ వింగ్ జాయింట్ కమిషనర్ రవి కానూరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిపిఎస్ (సెంట్రల్ క్రైం స్టేషన్) పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రభుత్వానికి రావాల్సిన ట్యాక్స్‌లను సొంత జేబులోకి తీసుకోవడం మహాపాపం. అటువంటి పాపానికి పాల్పడటం, వారిని శిక్షించడం అనివార్యమని చెప్పకతప్పదు. వ్యాపారుల నుంచి వాణిజ్య పన్నుల శాఖ గూడ్స్ అండ్ సర్వీస్‌ట్యాక్స్‌లో భాగంగా సిజిఎస్టీ, ఎస్జీఎస్టీ, ఐజిఎస్టీ, సెస్ వసూలు చేస్తూ ఉంటుంది. బిగ్ లీఫ్ టెక్నాలజీస్ అండ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ మానవ వనరులను సరఫరా చేస్తుంటుంది. ఈసంస్థ పన్ను చెల్లించకుండానే ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ తీసుకుందనేది ఆరోపణ. 2023 డిసెంబరులో ఆ కంపెనీ పన్నుల చెల్లింపుపై చేసిన ఆడిట్‌లో రూ.22.51 కోట్లు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ తీసుకున్నట్లు తేలింది. ప్రభుత్వానికి ఎలాంటి పన్నులూ చెల్లించకుండానే ఈ మొత్తాన్ని క్లెయిమ్ చేసుకున్నట్లు వాణిజ్య పన్నుల శాఖాధికారులు తేల్చారు. దీని మీద విచారణ ప్రారంభించిన వాణిజ్య పన్నుల విభాగం, మరికొన్ని కంపెనీలు కూడా ఈ తరహాలోనే ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొంది భారీ కుంభకోణానికి పాల్పడినట్లు గుర్తించారు. కొందరు వ్యాపారులు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను వివిధ రకాలుగా క్లెయిమ్ చేసుకుని మోసానికి పాల్పడ్డారనివాణిజ్య పన్నుల శాఖ, సెంట్రల్ కంప్యూటర్ వింగ్ జాయింట్ కమిషనర్ రవి కానూరి మీడియాతో తెలిపారు. వ్యాపారులు ఏదైనా వస్తువు కొన్నప్పుడు తమ పెట్టుబడిపై కొంత పన్ను కడుతుంటారు. ఆ వస్తువును ప్రాసెస్‌చేసి మరొక రాష్ట్రానికి విక్రయించినప్పుడు మళ్లీ అమ్మకం పన్ను చెల్లిస్తారు. దీంతో కొనుగోలు పన్నును ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌గా తీసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది. దీన్ని అవకాశంగా తీసుకొన్ని కొందరు వ్యాపారులు వస్తువుల కొనుగోలు, అమ్మకాలను కేవలం కాగితాలపైనే చూపించి ఇన్‌పుట్ క్రెడిట్‌ను పొందినట్టు తేలిందన్నది తెలిసిందే. ఇలా మొత్తం 11 కేసులకు సంబంధించి రూ. 400 కోట్ల కుంభకోణం జరిగినట్టు గుర్తించినట్లు సిసిఎస్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ద్వారా బహిర్గతం అయింది. ఇందులో తెలంగాణ ప్రభుత్వరంగ సంస్థ తెలంగాణ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ కూడా ఉంది. ఈ సంస్థ కూడా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ విషయంలో అవకతవకలకు పాల్పడిందని అధికారులు వెల్లడించారు. మరింత లోతుగా విచారణ చేయగా దాదాపు రూ.1000 కోట్ల కుంభకోణం జరిగినట్టు తేలిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. బోగస్ క్లెయిమ్‌లకు పాల్పడకుండా




ఐఐటీ హైదరాబాద్ సహకారంతో ఓ ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను వాణిజ్య పన్నుల శాఖ సమకూర్చుకుంది. తెలంగాణలో వ్యాపారుల ట్యాక్స్ రిటర్న్లలో ఏమైనా తేడాలుంటే ఈ సాఫ్ట్‌వేర్ పసిగడుతుంది. ఈ సాఫ్ట్‌వేర్‌ను నిర్వహించే ఐఐటీ హైదరాబాద్ వెంటనే ఆ సమాచారాన్ని వాణిజ్యపన్నుల శాఖకు అందిస్తుంది. అయితే బిగ్ లీఫ్ టెక్నాలజీస్ కంపెనీకి సంబంధించి ఆడిట్‌లో ఇన్‌పుట్ ట్యాక్స్ అదనంగా తీసుకున్నట్టు తేలినా, ఈప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లోని 'స్క్రూటినీ మాడ్యూల్' రికార్డు చేయలేదు. వాణిజ్య పన్నుల శాఖకు చెందిన అధికారి 2023డిసెంబర్ 26న ఐఐటీలో విచారణ చేశారు. సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసి ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పరంగా చేస్తున్న మోసాలు బయటకు రానివ్వకుండా చేసినట్లు విచారణలో తేలింది. సాఫ్ట్‌వేర్‌లో మార్పులకు అప్పటి వాణిజ్య పన్నుల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా కూడా ఉన్న సోమేశ్ కుమార్‌తోపాటు అదనపు కమిషనర్ ఎస్వీ కాశీ విశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ శివరామ్ ప్రసాద్ నుంచి వచ్చిన సూచనలే కారణమని, ఆమేరకు స్క్రూటినీ రిపోర్ట్సులో ఐజిఎస్టీలో అవకతవకలు రికార్డు కాకుండా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసినట్లు తేలింది అని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. రవి కానూరి ఈ వ్యవహారంపై 2024 జనవరి 8న కాశీవిశ్వేశ్వరరావు, శివరామ్ ప్రసాద్‌కువాణిజ్య పన్నుల శాఖ మెమోజారీ చేసింది. ఈ మెమోకు వారిద్దరూ సమాధానం ఇచ్చారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్ నుంచి వచ్చిన ఆదేశాలను అనుసరించామని, ఐజిఎస్టీ, సీజీఎస్టీ, ఎస్జీఎస్టీ, సెస్‌లోటుపాట్లు కప్పిపుచ్చేలా ఒక ఫార్మాట్ ఇచ్చామని వాళ్లుతెలిపారు. ఈవ్యవహారంపై ఆడిట్ విభాగంతోపాటు సీడ్యాక్ (సెంటర్ ఫర్‌డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్)తో పూర్తిస్థాయి ఆడిట్ చేయించింది వాణిజ్య పన్నులశాఖ. జనవరి 30న ఆడిట్ వివరాల మీద చర్చించేందుకు సీడ్యాక్, ఐఐటీ హైదరాబాద్, వాణిజ్య పన్నుల శాఖాధికారులు సమావేశమయ్యారు. సోమేశ్ కుమార్, కాశీ విశ్వేశ్వరరావు, శివరామ్‌ప్రసాద్, ఐఐటీ హైదరాబాద్ ప్రాజెక్టు ఇన్వెస్టిగేటర్‌గా ఉన్న శోభన్‌బాబుతో స్పెషల్ ఇనీషియేటివ్స్ పేరిట వాట్సాప్ గ్రూపు ఏర్పాటైంది. గ్రూపులో వచ్చే ఆదేశాలను శోభన్‌బాబు పాటించేవారు. ఈవ్యవహారంపై వాణిజ్య పన్నులశాఖ ఇచ్చిన నోటీసుకు కాశీవిశ్వేశ్వరరావు సమాధానం ఇచ్చారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ పర్యవేక్షణలో వాట్సాప్ గ్రూప్ పనిచేసిందని, 2022 డిసెంబర్ నుంచి గ్రూప్ యాక్టివ్‌గా లేదు. ఫొటోలు, ఇతర వివరాల్లేకుండా వాట్సాప్ చాట్ హిస్టరీని ఇచ్చారు. దీంతో అన్నివివరాలు ఇవ్వాలని వాణిజ్య పన్నుల శాఖ మరో మెమోఇచ్చింది. వాణిజ్య పన్నుల శాఖ ఉన్నతాధికారులు చేసిన విచారణలో మాత్రం 2024 ఫిబ్రవరిలోనూ వాట్సాప్ గ్రూపులో చాట్ నడిచినట్లు చెప్పారు. వాట్సాప్ చాట్ హిస్టరీని పరిశీలించినప్పుడు ఐజిఎస్టీ నష్టం గురించి రిపోర్టులు ఉన్నట్లు వాణిజ్య పన్నులశాఖ గుర్తించింది. అక్రమ కేసులు గుర్తించినా రిజిస్ట్రేషన్లు రద్దు చేయవద్దని ఆదేశాలు ఉన్నట్లు తేలింది. దీని ఆధారంగా కాశీ విశ్వేశ్వరరావు, శివరామ్ ప్రసాద్‌ల మొబైల్ ఫోన్లను జిఎస్టీ అదనపు కమిషనర్ ఎన్.సాయికిశోర్ సీజ్ చేశారు. దీనిపై వారిద్దరూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా, వారి పిటిషన్ తిరస్కరణకు గురైంది. సీడ్యాక్ ఇచ్చిన నివేదిక ప్రకారం 75 మంది పన్ను చెల్లింపుదారుల వివరాలను ఉద్దేశపూర్వకంగానే కప్పిపుచ్చారు. కొందరు అధికారుల, ఉద్యోగుల ఐడీలను కూడా కనిపించకుండా చేశారు. ఐఐటీ హైదరాబాద్, వాణిజ్య పన్నుల శాఖ డాటా బేస్‌ను ఆంధ్రప్రదేశ్‌లోని హిందూపురం నుంచి థర్డ్‌పార్టీ నిర్వహించినట్లు తేలింది. దీనికి ఐపి 103.168. 83.131గా ఉంది. పాస్‌వర్డ్ ప్లియాంటోగాఉన్నట్లు తేలింది. ఐఐటీ హైదరాబాద్ తయారు చేసిన అప్లికేషన్ సర్వర్‌లోని వివరాలు స్పెషల్ ఇనీషియేటివ్స్ వాట్సాప్ గ్రూపులోకి వెళ్లాయని తేలింది. వాణిజ్య పన్నుల శాఖలో చాలా అక్రమాలు జరిగినట్లుగా అల్గారిథమ్ గుర్తించిన విషయం ప్రొఫెసర్ శోభన్‌బాబుకు తెలుసు. ఆ డేటాను ట్రాన్స్‌ఫర్ చేయాలని వాణిజ్య పన్నులశాఖ ఎన్నిసార్లు అడిగినా చేయలేదు. ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ఫిబ్రవరి 8న మెయిల్లో స్పందిస్తూ, ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శిఇచ్చిన ఆదేశాలనే వాణిజ్య పన్నుల శాఖాధికారులు అనుసరిస్తున్నట్లు చెప్పారు. మొత్తం ఈ వ్యవహారాన్ని మరింత లోతుగా దర్యాప్తు జరిపితే విస్తుపోయే విషయాలు వెలుగుచూస్తాయి. ●

# భవిష్యత్తు నిర్ణయాలతో భవితకు భరోసా!

మోటె చిరంజీవి

పాఠశాలల సమూహం నాణ్యమైన విద్యను విశ్వసిస్తుంది. నాణ్యమైన విద్య అనేది కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ఒక రకమైన విద్యగా పరిగణించబడుతుంది. శారీరక, మానసిక, మేధోపరమైన కోణంలో అభ్యాసకుడికి సర్వతోముఖాభివృద్ధిని కలిగించే విద్యఇది. ఆరోగ్యకరమైన శరీరంలో ఆరోగ్యకరమైన మనస్సు పదునుగా, మరింత గ్రహణశక్తిని కలిగి ఉంటుంది. కాబట్టి సమూహం విద్యార్థుల మానసిక కోణాన్ని సుసంపన్నం చేయడానికి అనేక కార్యకలాపాలను నిర్వహించడంజరుగుతుంది. నాణ్యమైన విద్య అందని ద్రాక్షగా మారింది. పాఠశాల విద్యపై ప్రభుత్వాల పట్టింపు లేనితనంతో రానురాను విద్యాప్రమాణాలు క్షీణిస్తున్నాయని ఇటీవల కేంద్ర విద్యాశాఖ విడుదల చేసిన పనితీరు గ్రేడింగ్ సూచికల నివేదిక తేటతెల్లం చేస్తున్నది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు బాగా పడిపోయాయి. సర్కారుబడుల్లో విద్యార్థులు నమోదు అంతకంతకూ తగ్గుతున్నది. జాతి భవిత తరగతి గదిలో రూపుదిద్దుకుంటుంది. కాబట్టి నాణ్యమైన విద్య అందరికీ అందినప్పుడే మానవ వనరులు అభివృద్ధి చెందుతాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యపై అధికంగా నిధులు వెచ్చించాల్సిన అవసరం ఉంది. విద్య లేకుండా సామాజిక, ఆరోగ్య, ఆర్థిక, రాజకీయ ప్రగతిసాధ్యం కాదు. కాబట్టి ప్రపంచ భవిష్యత్తుకు విద్యపై పెట్టుబడి చాలా అవసరం. చాలా సంవత్సరాలకుపైగా యాక్షన్ ఎడ్యుకేషన్ అనేది అందరికీ నాణ్యమైన విద్యను అందించడానికి, ప్రధానంగా బలహీన అట్టడుగు జనాభాకు ప్రాప్తిని ప్రోత్సహించడానికి భూమిపై పనిచేస్తుంది. కార్పొరేట్‌కు దీటుగాప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడంతో పేద విద్యార్థులు ఉన్నతమైన స్థానాలు అధిరోహిస్తున్నారని విద్యా అంటున్నారు. నాణ్యమైన విద్య పేదరికాన్ని తగ్గిస్తుంది. పర్యావరణాన్ని కాపాడుతుంది. విద్యతో ఎటువంటి వ్యాధులు ధరి చేరకుండా చూసుకోవచ్చు. ఒకవేళ ఏవైనా వ్యాధులు వచ్చినా అతి త్వరగా బాగు చేసుకునేందుకు వీలుంటుంది. తక్కువ ఆదాయ వనరులు గత దేశాల్లోని పిల్లలందరూ చదవగలిగేలా పాఠశాలలకు పంపిస్తే ప్రపంచ



పేదరికం 12శాతం తగ్గుతుంది. పేదలందరూ సెకండరీ విద్యను పూర్తిచేస్తే నాలుగు వందల మిలియన్లకుపైగా ప్రజలు పేదరికం నుండి బయటపడవచ్చు. ప్రపంచవ్యాప్తంగా మొత్తం పేదల సంఖ్యను సగానికి పైగా తగ్గించవచ్చు. ఒక అదనపు సంవత్సరం పాఠశాల పురుషుల ఆదాయాన్ని కనీసం పదిశాతం, మహిళల ఆదాయాన్ని కనీసం 20 శాతం పెంచవచ్చు. భారతదేశంలోని ప్రతి అమ్మాయి, అబ్బాయికి నాణ్యమైన విద్యను పొందే ప్రాథమిక హక్కు ఉంది. ఇది ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాజ్ఞానాన్ని పొందేందుకు, నిర్భయంగా నేర్చుకోవడాన్ని ఆస్వాదించడానికి, వారుఎక్కడినుంచి వచ్చినా వారితో సంబంధం లేకుండా విలువైనదిగా సహాయపడేదే విద్య. పాఠశాలలో విజయవంతమైన పనితీరు సంప్రదాయ అక్షరాస్యత, సంఖ్యానైపుణ్యాలకు అతీతంగా విస్తృతశ్రేణి సామర్థ్యాలు, వైఖరులు, సామాజిక భావోద్వేగ సామర్థ్యాల ద్వారా మద్దతునిస్తుంది. జీవిత నైపుణ్యాలు నేర్చుకోవడానికి గణనీయంగా దోహదం చేస్తాయి. విద్యాశాఖలో సమూల మార్పులు జరగాలి. విలువలతో కూడిన నాణ్యమైన విద్యఅందించేలా ప్రభుత్వాలు చర్యలుతీసుకోవాలి. ముఖ్యంగా మారుతున్న కాలానికి అనుగుణంగా, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని సిలబస్‌లో మార్పులు చేయాలి. ఇందుకోసం విద్యారంగ నిపుణులు, మేధావులు, ఆయా రంగాల ప్రముఖులతో చర్చించి నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ప్రభుత్వాలపైన ఉంది. విద్య ప్రతిఒక్కరి హక్కు. బడి ఈడు పిల్లలు బయట ఉండడానికి వీలు లేకుండా ఈ విషయంలో కఠినంగాఉండాలి. శిధిలావస్థలో ఉన్న భవనాలు, వాటిని పునరుద్ధరించేలా ప్రణాళికలు, నిధులు ఏర్పాటు, పిల్లలకు సురక్షిత తాగునీరు సరఫరా, పారిశుధ్య నిర్వహణలో భాగంగా మరుగుదొడ్లు ఏర్పాటు, బాలికలకు ప్రత్యేకంగా మరుగుదొడ్ల ఏర్పాటు, ఆటలకు అనుకూలంగా క్రీడారంగాన్ని ప్రోత్సహించాలి. ప్రైవేట్ విద్యాసంస్థలతో ప్రభుత్వ స్కూళ్లు పోటీపడేలా, ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకోని బోధన చేయాలి. విద్యార్థుల హాజరు 100శాతంఉండేలా, డిగ్రీవరకు ఇది కొనసాగేలా పర్యవేక్షించాల్సిన బాధ్యత తల్లిదండ్రులది, అధ్యాపకులది. ప్రైవేట్ స్కూళ్ల తరహాలో ప్రభుత్వపాఠశాలల్లోకూడా తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి పిల్లల చదువు ఏ విధంగా ఉందో వారికి తెలియచేయాలి. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు యేటా ప్రతిభాఅవార్డులు అందించి ప్రోత్సహించాలి. అప్పు డే చదివే పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుంది. ●

# మౌలిక సదుపాయాల కల్పనతోనే రాష్ట్రాభివృద్ధి

డా.చిట్యాల రవీందర్

రోడ్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, వాష్‌రూమ్స్ పరంగా అభివృద్ధి దిశగా సాగాలి మనదేశం. భారతదేశం ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఒకటిగా నిలుస్తోంది. కానీ ఇంకా మౌలిక సదుపాయాలలో కొన్ని లోటుపాట్లు సరిచేసుకోవాల్సినవి ఉన్నాయి. ముఖ్యంగా రోడ్లు, ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు, ప్రజలకు సరైన వాష్‌రూమ్స్ అందుబాటులో ఉండాలి. ఈ అంశాలు అభివృద్ధి చెందే దేశం నుండి అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి చాలా ముఖ్యం. రోడ్ల నాణ్యత, సదుపాయాలు, ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు నగరాల్లో ప్రజల రవాణాకు ముఖ్యమైనవి. అభివృద్ధి చెందిన దేశాలో, ముఖ్యంగా అమెరికాలో ప్రతి పౌరుడికి ఒక సురక్షితమైన, సులభమైన ప్రయాణ మార్గం ఉంది. అక్కడి రోడ్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు అత్యధిక నాణ్యతతో నిర్మించబడినవి. రవాణా సమస్యలు లేకుండా ప్రజలు సులభంగా గమ్యస్థానానికి చేరుకోగలరు. భారతదేశంలో ఈ అంశాలు ఇంకా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది. పేద ప్రాంతాలు, నగరాల కనీస సదుపాయాలు లేనివారి పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలి. ముఖ్యంగా ప్రధాన నగరాలు, మహానగరాలు నుండి ప్రారంభించి ఈ సదుపాయాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. వాష్‌రూమ్స్ పరిస్థితి చూస్తే అమెరికా, భారతదేశం మధ్య చాలా తేడాలున్నాయి. అమెరికాలో ప్రతి వెయ్యి మందికి సుమారు 20-25 పబ్లిక్ వాష్‌రూమ్స్ అందుబాటులో ఉంటాయి. ఇవి ప్రధానంగా పబ్లిక్ పార్కులు, మాల్‌లు, ట్రాన్స్‌పోర్టు హబ్‌ల వంటి చోట్ల కేంద్రీకృతం చేయబడ్డాయి. ఇదే సమయంలో భారతదేశంలో ఈ సంఖ్య చాలా తక్కువగా ఉంది. పబ్లిక్ వాష్‌రూమ్స్ అందుబాటులో ఉండటం చాలా పెద్ద సమస్యగా ఉంది. భారతదేశంలో ప్రతి వెయ్యి మందికి సగటున 3-5 పబ్లిక్ వాష్‌రూమ్స్ మాత్రమే ఉన్నాయి. చాలా ప్రాంతాల్లో ఈ వాష్‌రూమ్స్ సరిగ్గా నిర్వహించబడటం లేదు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సులభ్ కాంప్లెక్స్‌ల నిర్వహణ కొంత వరకు పర్యాలేదు. 2022లో గ్రామీణ ప్రాంతాల్లో సుమారు 95.4 శాతం కుటుంబాలకు ఇంటి వద్ద టాయిలెట్ సదుపాయం



ఉందని చెప్పబడింది. కానీ వాస్తవంలో ఇది వివిధ రాష్ట్రాల్లో విస్తృతంగా మారుతుంది. కొన్ని రాష్ట్రాల్లో ర్యాపిడ్ అసెస్మెంట్ చేసినప్పుడు అంచనా గణాంకాలతో పోల్చితే చాలా తక్కువ సదుపాయాలు ఉండటం బయటపడింది. భారతదేశం అభివృద్ధి చెందాలంటే, మౌలిక సదుపాయాల పరంగా రోడ్లు, ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు, వాష్‌రూమ్స్ వంటి అంశాలు ప్రాధాన్యంగా తీసుకుని అభివృద్ధి జరగాలి. అభివృద్ధి చెందడానికి కావాల్సిన క్రమంలో ఈ అంశాలను దృష్టిలో పెట్టుకుని పథకాలు రూపొందించాలి. ఇంకా అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చి చూస్తే భారతదేశం ఇంకా ఈ దిశలో సాగాల్సిన మార్గం చాలా ఉంది. భారత ప్రభుత్వం స్వచ్ఛభారత్ మిషన్ వంటి పథకాల ద్వారా శుభ్రత, సులభత పెంచే చర్యలు తీసుకుంటోంది. కానీ వాటిని సురక్షితంగా కొనసాగించడం, ప్రతిపౌరుడికి సౌకర్యాలు అందించడం చాలా ముఖ్యం. ఈ ప్రణాళికలు త్వరితిగతిన అమలు చేయబడితే, భారతదేశం అభివృద్ధి దిశలో ముందడుగు వేయగలదు. తెలంగాణలో మౌలిక సదుపాయాలు రోడ్లు, ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు, వాష్‌రూమ్స్, జనాభాపరంగా గమనిస్తే తెలంగాణ రాష్ట్రం గత కొన్ని సంవత్సరాలుగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. కానీ ఇంకా మౌలిక సదుపాయాలపరంగా కొన్ని సమస్యలు ఉద్భవిస్తున్నాయి. ముఖ్యంగా రోడ్లు, ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు, పబ్లిక్ వాష్‌రూమ్స్ విషయంలో ప్రధాన నగరాలు, పట్టణాల్లో ప్రజలకు సమర్థవంతమైన రవాణా, హైజీన్ సౌకర్యాలు అందించేందుకు అవసరవుతున్నాయి. రోడ్లు, ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు తెలంగాణలో కొద్దిగా మెరుగుపడినప్పటికీ ఇంకా చాలాచోట్ల ఈ అంశంలో అభివృద్ధి జరగాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్ వంటి మహానగరాల్లో ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా ఉంటాయి. తెలంగాణ ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాల్లో రోడ్ల విస్తరణ, కొత్త ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణం వంటి కార్యక్రమాలను చేపట్టింది. అయినప్పటికీ వీటి సమర్థవంతమైన నిర్వహణ కోసం ఇంకా ఎక్కువ నిధులు, ప్రణాళిక అవసరం. 2023గణాంకాల ప్రకారం రాష్ట్రంలో మొత్తం రోడ్ల పొడవు సుమారు 2,20,000కిమీ కాగా హైదరాబాద్‌లోని ప్రధాన రహదారులు అనేక చోట్ల ట్రాఫిక్ కాంప్లెక్స్ కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలు కలిసి పనిచేసి, ప్రతి పౌరుడికి సౌకర్యాలు అందించాల్సిన బాధ్యత తీసుకోవాలి. దీంతో రాష్ట్రం కూడా వేగంగా అభివృద్ధి చెందుతుంది. ●

MN 5 PAGE-vjaff:MN 5 PAGE-vjaff 01/01/01 10:59 AM Page 1



విజయవాడ వార్త

## కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఆర్డీవో..



నందిగామ ఆగస్టు 15 ప్రభాతవార్త: 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్బంగా నందిగామ రెవెన్యూ డివిజనల్ అధికారిగా మరియు నందిగామ నియోజకవర్గ రిటిర్నంగ్ అధికారిగా సాధారన ఎన్నికలు 2024 నందు వారు చేసిన సేవలకు గాని గౌరవ జిల్లా కలెక్టర్ చేతులమీదుగా మెరిటోరియస్ అవార్డు తీసుకున్న నందిగామ రెవెన్యూ డివిజనల్ అధికారి, ఏ.రవీంద్రరావు.

## శ్రీ సత్యమ్మ తల్లి దేవస్థానంలో విశేష పూజలు



నందిగామ ఆగస్టు 15 ప్రభాతవార్త: నందిగామ మండలం అంబారుపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సత్యమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గురువారం నూతనంగా నిర్మించిన యాగశాలను వేదమంత్రోచ్చారణ, అర్చన నడుమ ప్రారంభించారు. శ్రీ సత్యమ్మ దేవికి అమ్మవారికి విశేష అర్చనలు పూజల అనంతరం గ్రామానికి చెందిన కొత్తూరి సుబ్రహ్మణ్యం దంపుతులు పలువురు దాతల సహకారంతో నిర్మించిన యాగశాలలో వేద పండితులు నందిగామ ఆద్వర్యంలో దాతలు కొత్తూరి సుబ్రహ్మణ్యం దంపతులు లక్ష్మీ గణపతి మహీ సరస్వతి చండీ సహిత రుద్ర మృత్యుంజయ హోమాధి క్రతువులు పూజలో పాల్గొన్నారు. యాగశాలకు నిధులు సమకూర్చిన దాతలకు ఆలయ ఈవో పామర్తి సీతారామయ్య అమ్మవారి శేష వస్త్రం, ప్రసాదాలను అందజేశారు.

# ఉత్సాహంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**గుంటూరు,మంగళగిరి ఆగస్టు 15,ప్రభాతవార్త :**

గుంటూరు పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో రాష్ట్ర విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిధిగా పాల్గొని 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆధ్యంతం ఉత్సాహభరితంగా సాగాయి.ఈ వేడుకల్లో వివిధ ప్రభుత్వ శాఖలు ప్రదర్శించిన శకటాలు,స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.కూటమి ప్రభుత్వం చేపట్టబోయే వివిధ,అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ప్రదర్శనలు సాగాయి.రాష్ట్రప్రగతిని ప్రతిబింబించే విద్యాశాఖ,వ్యవసాయ, ఉద్యానశాఖ,1 08,104, తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్, ఆరోగ్యశాఖ,ఎన్టీఆర్ గృహ



నిర్మాణ సంస్థ, మంగళగిరి-తాడేపల్లి మున్సిపాల్ కార్పొరేషన్,రవాణ, మహిళాభివృద్ధి- శిశుసంక్షేమ శాఖ,పంచాయితీ రాజ్-గ్రామీణాభివృద్ధి శాఖ, పారిశుధ్యం,గుంటూరునగరపాలక సంస్థ, మెప్మా, జల్ జీవన్ మిషన్,విపత్తు స్పందన,సేవల శాఖ, అగ్నిమాపక శకటాలు ప్రతిఒక్కరిని ఆకట్టుకున్నాయి.

**చిన్నారులను ఆప్యాయంగా ముద్దాడిన మంత్రి లోకేష్..**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గుంటూరులోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. విజేతలుగా నిలిచిన వారికి మంత్రి నారా లోకేష్ బహుమతులు అందజేశారు. అంతకు ముందు తనవద్దకు వచ్చిన చిన్నారులను మంత్రి నారా లోకేష్ ఆప్యాయంగా పలకరించి ముద్దాడారు.

**స్టాల్స్‌లో చీరలు,హ్యాండ్‌బ్యాగ్,తెనే కొనుగోలు చేసిన లోకేష్..**

### ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ప్రభుత్వ శాఖల శకటాలు,స్టాళ్ళు -ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లాకు చెందిన వివిధ ప్రభుత్వ శాఖలుఏర్పాటుచేసిన 12స్టాళ్ళను మంత్రి నారా లోకేష్ సందరి ్శంచారు. నైపుణ్యాభివృద్ధి శాఖ,చేనేత వస్త్ర ప్రదర్శన, మెప్మా,జిల్లా నీటి యాజమాన్య సంస్థ,ఏపి సూక్ష్మ నీటి సాగు పథకం,ఎస్సీ ఎస్టీబిసి మైనార్టీ సంక్షేమ శాఖలు,విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్‌జెండర్స్, వయోవృద్ధుల సంక్షేమశాఖ, ఆయుష్ శాఖ,పశు సంవర్ధక శాఖ,మత్స్యశాఖ, ఉద్యానశాఖ, వ్యవసాయ శాఖ స్టాల్స్ ఆకట్టు కున్నాయి.ఈ సందర్భంగా మూడు చీరలు,హ్యాండ్ బ్యాగ్,తెనే ,కారంపొడి, సున్ని ఉండలు,జ్యూట్ బ్యాగ్‌ను మంత్రి కొనుగోలు చేశారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వీక్షించేందుకు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. వారితో ఫోటోలు, సెల్ఫీలు దిగిన మంత్రి నారా లోకేష్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.

**ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కృషి..**

గుంటూరు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధిచేసి ప్రజలకు కావలసిన సౌకర్యాలను సమకూర్చేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందని రాష్ట్ర మానవవనరులు, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నగరంలోని పోలీసుపెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.తదుపరి అలంకరించిన శకటంలో పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌ను చుట్టుముట్టి వచ్చారు.అతిధులు, పెద్దల గౌరవవందనాన్ని స్వీకరిస్తూ అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ అభివృద్ధి సంక్షేమమే ప్రభుత ్వ ఆశయమన్నారు.సూపర్ సిక్స్ హామీలకు ప్రభుత్వం కట్టుబడి ఉంద న్నారు.ఫించన్ల మొత్తాన్ని అందిస్తున్నామ న్నారు. రైతులకు ఏడాదికి రూ.20వేలు అందిస్తా మన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తామని ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు అందిస్తామని తెలిపారు. యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. అమరావతి పనులను వేగవంతం చేసి త్వరలోనే పూర్తిచేస్తా మన్నారు.పిల్లలకు పౌష్టికాహా రాన్ని అందిస్తామని తెలిపారు.భూసార పరీక్షలు జరుపుతా ామని కౌలు రైతులకు రుణాలు అందిసా ్తమన్నారు.పాడి రైతులకు రుణాలను మత్స్యకారు లకు సాయాన్ని అందిస్తామన్నారు. సాగునీటి పథకాలను వేగవంతం చేస్తున్నా మన్నారు.ప్రజలు కూడా సహకరించి ప్రభుత్వ పథకాలన్నీ సక్రమంగా నిర్వహించేందుకు తోడ్పడాలన్నారు. మహిళాభివృద్ధి,తల్లికి వందనం,మధ్యాహ్న భోజన పథకం, పనికి ఆహార పథకం వంటివి ఇప్పటికే ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో గుంటూరు శాసనసభ్యులు,జిల్లా కలెక్టర్,ఎస్పీ,ఐజి,నగరపాలక సంస్థ కమీషనర్,డిప్యూటీ మేయర్,ప్రజాప్రతినిధులు పలువురు అధికారులు పాల్గొన్నారు. అనంతరం వివిధ శాఖల శకటాల ప్రదర్శన పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను ఆసక్తితో తిలకించారు.









# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

నందిగామ ఆగస్టు 15 ప్రభాతవార్త: నందిగామ మండల పరిధిలోని 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పలు స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలో 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నందిగామ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, గ్రామ సచివాలయాలలో జాతీయ జెండాను పాలకులు ఎగురవేశారు. నందిగామ వైఎస్సార్ పార్టీ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు ఆర్డీవో కార్యాలయంనందు ఆర్డిఓ ఏ రవీంద్రరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు సిఐ కార్యాలయంలో సిఐ ఎన్.వి. నాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. నందిగామ మున్సిపల్ కార్యాలయం నందు ఇన్చార్జి మున్సిపల్ చైర్ పర్సన్ ఓర్సు లక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించారు. నందిగామ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు యేచూరు రాము మెయిన్ బజార్లో జాతీయ జెండాను ఎగురవేశారు. నందిగామ మండల ఆర్యవైశ్య సంఘ సభ్యులు చవట నాగేశ్వరరావు, పబ్బతి సీతారం గుప్తా, మహంకాళి చంద్రశేఖర్ , జిల్లా రవి మారం రమేష్ కొత్తూరు రవి కొత్త కృష్ణలు భరతమాత, బాపూజీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. జాతీయ జెండా ఎగరవేశారు. కోర్టు భవన సముదాయంనందు సివిల్ ప్రిన్సిపల్ జడ్జి రాజ్యలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయం నందు ఇంచార్జ్ ఎంపీడీవో ఆకుల హనుమంతురావు ఎంపీడీవో శ్రీనివాసరావు జాతీయ జెండా ఆవిష్కరించారు. కాకతీయ స్కూల్ నందు ఏ రవీంద్ర నాథ్ చైతన్య కాలేజీ నందు రమేష్ బాబు జాతీయ జెండాలు ఎగురవేశారు. అనంతరం కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. బిజెపి కార్యాలయంలో భరతమాత బాపూజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటాలకు పూలమాలలు వేసిన వాళ్ల అర్పించారు. రిటైర్ ఆర్మీ ఆరోగ్య నాథ్, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ తొర్లి కొండ సీతారామయ్యలు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ప్రాణ త్యాగం చేసి అమరవీరుల త్యాగ ల నిదర్శనమే ఈ ఆగస్టు 15 అని వారన్నారు. బండారు కేదార్నాథ్ శర్మ, శ్రీనివాసరవావు, పులిపాటి లక్ష్మణరావు అశోక్ కొమ్మరిగిరి వాచెస్పతి,తాటి కృష్ణలు కొనియాడారు. జాతీయ జెండాను ఆవిష్కరణలో భాగంగా నందిగామ మండలంలో గల మాగల్లు గ్రామంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో గ్రామ ప్రథమ పౌరురాలు సర్పంచ్, వార్డు సభ్యులు గానీ పాల్గొనగా పోవడంతో గ్రామ నాయకుడు జాతీయ జెండాను ఎగరవెయ్యడం పట్ల పలువురు అసంతృప్తిని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ శ్రేయస్సుకు ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉంటానని ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎన్నికల్లో గెలిపించిన గ్రామపంచాయతీ సర్పంచ్ తన బాధ్యతను విస్మరించి ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోవడంలేదని ఆరోపిస్తూ స్వాతంత్ర్య దినోత్సవం రోజున వారు పాల్గొనకపోవడం బాధాకరమని పలువురు గ్రామస్తులు అసంతృప్తిని వ్యక్తం చేశారు.



# అత్యంత వైభవంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### - అన్ని సమాజిక వర్గాల అభ్యున్నతే తెదేపా ప్రభుత్వ లక్ష్యం: గొట్టిపాటి

బాపట్ల,ఆగస్టు15,ప్రభాతవార్త: మహానుభావుల త్యాగం,విరోచితమైన పోరాటాల కృషి ఫలితంతోనే స్వాతంత్ర ఫలాలు అందుకున్నామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.78వ స్వాతంత్ర ధినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలను బాపట్ల జిల్లాలో కన్నుల పండుగగా గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఎస్పీ కార్యాలయంలోని పోలీసు కవాతు మైదానంలో నిర్వహించిన వేడుకలు అంబరాన్ని తాకాయి.తొలుత రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ జాతీయ పతాకాన్ని అవిష్కరించి గౌరవ వందనం చేశారు.మువ్వన్నెల పుష్పాలతో ప్రతే ్యకంగా అలరించిన వాహనంలో మంత్రి పోలీసు కవాతు మైదానంలో పర్యటించి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా అభివృద్ధి లో పౌరులంతా భాగస్వావ ులు కావాలన్నారు. బాపట్ల సర్వోతోముఖా భివృద్ధికి అందరూ కలిసి రావాల న్నారు.జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలు సమర్ధవంతంగా అమలు చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు.ఇది ప్రజా ప్రభుత్వం అని అందువలనే ప్రజలకు ఇచ్చిన హామి లన్నింటిని ఖచ్చితంగా నెవరవేరుస్తుందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామిలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టగానే నెరవేర్చారని అన్నారు. ప్రజల ఆస్తులను కాపాడటానికి ప్రభుత్వ ం తక్షణమే పలు నిర్ణయాలను తీసుకుందన్నారు. ప్రజలను భయపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశామని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే హామిని అమలు చేయడం సాహసోపేత నిర్ణయం అన్నారు. జగనన్న పాసుపుస్తకాలను రద్దుచేసి ఏపి రాష్ట్ర ప్రభుత్వం రాజ భద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నామి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న ప్రజా ప్రభుత్వమని ఆయన పునరుద్ఘాటించారు. సమిష్టి కృషితోనే బాపట్ల జిల్లా అభివృద్ధి బాటలో పయనిస్తుంద న్నారు.అందరి భాగస్వామ్యంతోనే పురోభివృద్ధి సాధ్యమన్నారు. ఒకవైపు అధికారులు,మరోవైపు ప్రజల సహకారంతోనే జిల్లాను మరింత ముందజలోకి తీసుకువెళ్తామన్నారు. అన్ని ప్రాంతాలు, అన్ని సామాజిక వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. అనంతరం పుష్పాలతో అలంకరించిన ప్రత్యేక వాహనంలో మంత్రి రవికుమార్, ఎంపి కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ వెంకట మురళి, ఎస్పీ తూషార్ దూడి, సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు,బాపట్ల,చీరాల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ,ఎం.ఎం. కొండయ్యలు కలసి ప్రాంగణంలో పర్యటించారు. దేశభక్తి గీతాలకు విద్యార్థులచే నృత్య ప్రదర్శన ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి.చిన్నారుల కేరింతలు,ప్రేక్షకుల కరతాల ధ్వనులు అంబరాన్ని అంటాయి.అభివృద్ధి, సంక్షేమాన్ని చాటిచెప్పేలా శకటాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.విద్యార్థులు మదినిండా జాతీయ భావాన్ని నింపుకుని కేరింతలతో మరింత ప్రొత్సహించారు. అనంతరం స్వాతంత్ర ఉద్యమంలో అసువులు బాసిన సమరయోధుల కుమారులను మంత్రి ఘనంగా సత్కరించారు.





## ప్రతిభ కనబరిచిన పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేత

**వీరులపాడు ఆగస్టు 15 ప్రభాతవార్త:** 78 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నూకవరపు బుచ్చే శ్వరరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వెల్లంకి గ్రామంలోని వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేశారు. క్రీడలు చదువు లలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో ప్రతిభ కనబరిచిన వారికి ఈ బహుమతులు అందజేశారు. గత సంవత్సరం 10వ తరగతి పరీక్షలలో మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించడమే కాక ట్రిబుల్ఐటీలో



కూబా సీటు సాధించిన సమీరా అర్పోజుకు ప్రధానోపాధ్యాయురాలు చెరుకూరి విజయలక్ష్మి చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు. అంతేకాక గ్రామంలోని వృద్ధులకు నూతన వస్త్రాలు, పండ్లు పంపిణీ చేసి, వారిని శాలువాలతో సత్కరించారు. ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పాఠశాల విద్యార్థులు గ్రామస్తుల మధ్య జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ట్రస్ట్ నిర్వహక చైర్మన్ నూకవరపు వాసు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది గ్రామస్తులు వివిధ పార్టీల మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవ అవార్డు అందజేత

**ఎ కొండూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండల హార్టీకల్చర్ ఆఫీసర్ బి.నరేంద్ర కుమార్ వరుసగా రెండోసారి రైతులకు ఉత్తమ సేవలందించినందుకు ఇండిపెండెంట్ డే సందర్భంగా ఉత్తమ ఉద్యాన అధికారిగా ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన చేతుల మీదుగా అవార్డు స్వీకరించారు. ఉద్యాన పంటల విస్తరణలో భాగంగా ఈ మెట్ట మండలంలో 100 హెక్టార్లలో మామిడి, 500 హెక్టార్లలో పామాయిల్, 30 హెక్టార్లలో బొప్పాయి అలాగే 520 హెక్టార్లలో డ్రిప్ ఇరిగేషన్ 7 పాక్ హౌస్‌లు, 14 కలెక్షన్స్ సెంటర్‌లు ఒక కోల్డ్‌రూమ్, 50 హెక్టార్లకు ఫ్రూట్ కవర్స్ 2వేల ప్లాస్టిక్ క్రేట్స్ రైతులకు అందించడంలో విశేష సేవ కృషికి గుర్తింపుగా ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఈ అవార్డు అందించారు. మండల ప్రాంత ప్రజలు రైతులు హార్టీకల్చర్ ఆఫీసర్ బి.నరేంద్రకుమార్‌ను అభినందించారు.



## చిన్న పట్టణాల్లోకూడా పాలసీబజార్

విజయవాడ, ఆగస్టు 15, ప్రభాత'వార్త' : దేశవ్యాప్తంగా ఇన్సూరెన్స్ సేవలందిస్తున్న తాము ఇకపై చిన్నపాటి పట్టణాల్లో కూడా బ్రాండ్, పిబి పార్టనర్స్, దాని పిఓఎస్‌పి మోడల్ ద్వారా సేవలందిచనున్నట్లు పాలసీ బజార్ ప్రతినిధులు ప్రకటించారు. పిబి పార్టనర్స్ కొత్తఎక్స్పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించిందని, ఏజంట్ భాగస్వామి, ఎంగేజ్‌మెంట్, ఆఫ్ స్కిల్‌మెంట్ పట్ల పిబి పార్టనర్స్ కొనసాగిస్తున్న నిబద్దతను కలిగి వుంటుందన్నారు.

## ఎస్ఆర్ఎం వర్సిటీలో జెండా పండుగ

**మంగళగిరి,ఆగస్టు 15,ప్రభాతవార్త :** ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో గురువారం ఉదయం 78వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి.యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా జాతీయ జెండాను ఎగురవేసి ప్రసంగించారు.ఈ సందర్భ ంగా జరిగిన వేడుకల సభలో ఐదేళ్ళ సర్వీసు పూర్తిచేసుకున్న ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు,జ్ఞాపికలను ప్రధానంచేశారు.విద్యార్థులు ఆలాపించిన దేశభక్తి గీతాలు ఎంతగానో అలరించాయి.వీరు ప్రదర్శించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో రిజి స్ట్రార్ ఆర్.ప్రేమ్‌కుమార్,పలువురు డైరెక్టర్లు పాల్గొన్నారు.



## డిజర్ట్‌గ్రిల్ బాదంతో రక్షాబంధన్


విజయవాడ, ఆగస్టు 15, ప్రభాత'వార్త' : దేశవ్యాప్తంగా జరుపుకునే రక్షాబంధన్ వేడుకల్లో డిజర్ట్ గ్రిల్ట్ బాదం తో తాను ప్రత్యేక పోషకకరమైన సంబరాలను జరుపుకుంటామని ప్రముఖ బాలివుడ్ నటీమణి సోహా ఆలీఖాన్ ప్రకటించారు. సోదర, సోదరీ సంబంధాలను కలకాలం గుర్తుంచుకునే ఈ రక్షాబందన్ వేళ విటమిన్‌ఇ, ఆరోగ్యకరమైన కొవ్వునందింస్తుందని ప్రముఖ నిపుణులు కూడా అభిప్రాయపడిన బాదంతో కూడిన పోషకాహారం ఎంతో మేలు చేస్తుందన్నారు.

## శాంసంగ్ నిర్వహించిన పోటీల్లో షార్ట్‌లిస్ట్‌లో హమారా ల్యాబ్స్

**విజయవాడ, ఆగస్టు 15, ప్రభాత'వార్త' :** శాంసంగ్ 'సాల్వ్‌ఫర్ టుమారో' టాప్ 20 సెమిఫైనలిస్ట్‌లో వైజాగ్‌కు చెందిన హమారా ల్యాబ్స్ బృందం షార్ట్‌లిస్ట్‌లో నిలిచిందని శాంసంగ్ ప్రతినిధులు ప్రకటించారు. 2024కోసం నిర్వహించిన ఈ పోటీల్లో 12 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన వ్యక్తులు సెమీఫైనలిస్ట్‌లుగా ఎంపికయ్యారన్నారు. 3వ ఎడిషన్‌లో విద్యార్థులు తమ ఆలోచనలను కమ్యూనిటీ, ఇన్‌క్లూజన్, పర్యావరణం, సుస్థిరత అనే రెండు అంశాల కింద సమర్పించారని, దేశంలో స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను పెంచే స్థానిక ప్రతిభావంతుల ప్రయాణాన్ని చూసేందుకు తాము ఎంతో సంతోషిస్తున్నామని ఐఐటి ఢిల్లీ ఎఫ్ఐటిటి ఎండి ప్రొఫెసర్ ప్రీతిరంజన్ పాండా పేర్కొన్నారు.

## ఘనంగా 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కంచికచర్ల ఆగస్టు 15 ప్రభాతవార్త:** కంచికచర్ల మండల పరిధిలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల



ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మలక బషీర్ జెండా ఆవిష్కరణ చేసారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద రిసర్వే డిటి అనూష్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది రేషన్ డీలర్లు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్, మరియు రూరల్ సీఐ ఆఫీసు వద్ద ఎస్సై సుబ్రహ్మణ్యం జెండా ఆవిష్కరణ చేశారు. కంచికచర్ల గ్రామ పంచాయతీ కార్యలయం వద్ద గ్రామ సర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాస్ వార్డు సభ్యులు పంచాయతీ సిబ్బంది తదితరులపు ఘనంగా జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులను ఘనంగా సత్కరించి నూతన వస్త్రాలను అందజేశారు. కంచికచర్ల మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామ సర్పంచులు వార్డు సభ్యులు,అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్దక అధికారులు సిబ్బంది గ్రామ ప్రజలు విద్యార్థినీ విద్యార్థులకు ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు.

## భాష్, సీమెన్స్‌ల డిష్‌వాషర్లు విడుదల

విజయవాడ, ఆగస్టు 15, ప్రభాత'వార్త' : గృహోపకరణాల పరిశ్రలో అంతర్జాతీయ అగ్రగామిసంస్థ బిఎస్హెచ్ హోం అప్లయెన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి భాష్, సీమెన్స్ డిష్‌వాషర్ల యొక్క సరికొత్త శ్రేణిని విడుదల చేస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. పెద్ద భారతీయ కుటుంబాల అవసరాలను తీర్చిదిద్దడానికి రూపొందించబడిన ఈ అత్యాధునిక ఢిష్‌వాషర్లు 15 ప్లేస్‌సెట్టింగ్ సామర్థ్యంతో సరికొత్త నలుపు రంగులో సొగసైన స్టెయిన్‌లెస్ స్టీల్‌బేస్‌ను కలిగి వుంటాయన్నారు.

## విద్యార్థులు మానసిక వికాసం అలవర్చుకోవాలి

**అమరావతి, ఆగస్టు 15, ప్రభాత'వార్త' :** విద్యార్థులు విద ్యతోపాటు మానసిక వికాసాన్ని అలవర్చుకోవాలని ఆంధ్రప్రదేశ్ సర్వే కమీషనర్ ఆఫ్ వక్ఫ్ షేక్ శిరీన్ బేగం సూచించారు. విజయవాడలో ఫిట్జీ కళాశాల ఆధ్వర ్యంలో జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ఎందరో మహానుభావులు త్యాగాలఫలితంగా వచ్చిన స్వాతంత్ర స్ఫూర్తిని, వారి త్యాగనిరతని గుండెల్లో నిలుపుకుని దేశ ప్రగతికి పాటుపడాలని సూచించారు. ఫిట్జి కళాశాలలో చదువుకుని నేడు అమెరికాలో యూనివర్శిటీ ఆఫ్ సౌత్‌ఫ్లోరిడా స్టూడెంట్ అధ్యక్షుడుగా ఎన్నికైన గొట్టిపాటి సూర్యకాంత్‌ను అభినందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పిన్నెపు రమేష్‌బాబు, ప్రిన్సిపల్ సంపత్, అధ్యాపకబృందం, సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

వీరులపాడు ఆగస్టు 15 ప్రభాతవార్త: మండలంలోని ప్రతి గ్రామంలో వాడవాడలా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం జుజ్జూరు తహసిల్దార్ కార్యాలయం నందు ఎమ్మార్వో రాజకిషోర్, జడ్పిహెచ్ స్కూల్ నందు ప్రధానోపాద్యాయులు, పంచాయితీ కార్యాలయం నందు సర్పంచి రమావత్ కోటి, వీరులపాడు పోలీస్ స్టేషన్ నందు ఎస్సై మహాలక్ష్మిడు, ప్రెస్ క్లబ్ కార్యాలయం వద్ద స్థానిక విలేకరులతో కలిసి అధ్యక్షుడు జీవీఎస్ వరప్రసాద్, మండలంలోని ఇతర అన్ని గ్రామా పంచాయతీ కార్యాలయాల వద్ద ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# స్వాతంత్ర వేడుకలలో అబ్బురపరిచిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు

**-జిల్లా కలెక్టర్,ఎస్పీ పనితీరును అభినందించిన మంత్రి రవికుమార్**
**-జిల్లా అభివృద్ధిలో బాగస్వాములైన అధికారులకు ప్రశంసా పత్రాలు**

బాపట్ల,ఆగస్టు15,ప్రభాతవార్త: స్వాతంత్ర ఫలాలు ప్రజలందరికి సమానంగా చేరాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు.78వ స్వాతంత్ర దినోత్సవం గురువారం స్థానిక పోలీస్ కవాతు మైదానంలో నిర్వహించారు.జిల్లా ప్రగతిని చాటి చెప్పేలా శకటాల ప్రదర్శన స్వాతంత్ర వేడుకలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.విద్యుత్ శాఖ అధికారులు రూపొందించిన శకటానికి ప్రథమ బహుమతిని మంత్రి రవికుమార్ ప్రకటించారు.గృహ నిర్మాణ శాఖ శకటానికి ద్వితీయ బహుమతిని అందజేశారు.విద్యుత్ శాఖకు తృతీయ బహుమతిని మంత్రి అందించగా, అన్నా క్యాంటీన్ల అమలు తీరుపై మునిసిపాలిటీల శాఖ రూపొందించిన శకటానికి ప్రోత్సాహక బహుమతిని ఆయన అందించారు.పౌర సరఫరాల శాఖ, పౌర సరఫరాల సంస్థ శకటం, పశు సంవర్ధక, మత్స్య శాఖ కలిసి శకటాన్ని రూపొందించగా ఉద్యానవన,ఏపి ఎంఐపి శాఖలతో ఒక శకటం, వ్యవసాయ శాఖ, జిల్లా నరగామీణ అభివృద్ధి,డ్వామా పంచాయితీ రాజ్, అగ్నిమాపక శాఖలు శకటాలు ప్రదర్శించగా రెడ్ క్రాస్ సేవలపై ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించారు.స్వాతంత్ర వేడుకలలో జాతీయ భక్తి గీతాలకు చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆహుతలను ఎంతగానో అలరించాయి. నర్సాయ పాలెంకు చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సారే జహాసే అచ్చా అంటూ నృత్యం చేయగా, బాపట్ల కు చెందిన ఎస్ఎం. జి జూనియర్ కళాశాల విద్యార్థులు రేపల్లె ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహం విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు బ్యాంబో డాన్స్ చీరాల కేజీబీవీ విద్యార్థుల చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి .ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా స్టాల్స్ ప్రదర్శన సాగింది.వివిధ శాఖల అధికారులు ఏర్పాటు చేసిన 17స్టాల్స్ ను మంత్రి గొట్టిపాటి రవి కుమార్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, బాపట్ల,చీరాల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ, ఎం.మాల కొండయ్య,ఎస్పీ తూషార్ డూడి, సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు కలిసి తిలకించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్





# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు మరువలేము

**-ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**

**పొన్నూరు, ఆగస్టు 15,ప్రభాతవార్త:** మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చేందుకు కృషి చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను మరువలేమని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. పట్టణంలోని పలు ప్రాంతాలలో ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. జాతీయ వందనం చేశారు. ఈ సందర్భంగా ధూళిపాళ్ళ మాట్లాడుతూ ఆంగ్లేయుల చెర నుంచి విడిపించడానికి ఎంతోమంది మహనీయులు వారి ప్రాణాలను కూడా పణంగా పెట్టారన్నారు. అలాంటి మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి కర్తవ్యమన్నారు. తొలుత పట్టణంలోని రేపల్లె బస్టాండ్ ఆటో స్టాండ్ యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో పతాకాన్ని ఆవిష్కరించారు. ఇటికంపాడు రోడ్డులోని ది పొన్నూరు ఎక్స్ సర్వీస్‌మెన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పతాకాన్ని ఆవిష్కరించారు.25వ వార్డులోని ఎంఎం మదర్సా ఇంగ్లీష్ మీడియం స్కూల్లో పతాకాన్ని ఆవిష్కరించారు. అక్కడేర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను తిలకించారు. మునిసిపల్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొని పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వడ్రాణం మార్కండేయబాబు, మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, షేక్ మహ్మద్‌గౌస్, జాగర్లమూడి సుధీర్, చలమశెట్టి సీతారామయ్య, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

# వాడవాడల రెపరెపలాడిన మువ్వన్నెల జెండా





**బాపట్ల,ఆగస్టు15,ప్రభాతవార్త:** బాపట్ల పట్టణంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకొని వివిధ పార్టీల కార్యాలయాలు, పాఠశాలలు, వివిధ శాఖల కార్యాలయాలలో గురువారం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. అందరు భక్తి భావంతో జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు.

**టి.డి.పి కార్యాలయంలో :** ఎందరో త్యాగధనులు త్యాగఫలితమే నేడు మనము అనుభవిస్తున్న స్వాతంత్ర్య ఫలమని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ జాతీయ జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొలపల శ్రీనివాస రావు,తెలుగుదేశంపార్టీ, జనసేన,బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బాపట్ల మార్కెట్ యార్డ్‌లో:** బాపట్ల మార్కెట్ యార్డ్‌లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బాపట్ల ఎంపి టి.కృష్ణ ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, మాజీ శాసన సభ్యులు చీరాల గోవర్ధన రెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాస రావు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు,మార్కెట్ యార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్యాలయంలో :** బాపట్ల పురపాలక సంఘపురపాలక కార్యాలయంలో 78వ స్వాతంత్ర్య దినోత్సం సందర్భంగా బాపట్ల ఎంపి కృష్ణ ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, మున్సిపల్ కమీషనర్ నిర్మల్ కుమార్,మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన రెడ్డి,టి.డి.పి ,జనసేన,బిజెపి నాయకులు, కార్య కర్తలు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**నందిరాజుతోట జడ్పిహెచ్ స్కూల్‌లో :** మండల పరిధిలోని నందిరాజు తోట జిల్లా ఉన్నత పాఠశాలలో 78వ స్వాతంత్ర్య దినోత్సం సందర్భంగా బాపట్ల ఎంపి కృష్ణ ప్రసాద్ జాతీయ జెండాను ఆవి ష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ,టి.డిపి రాష్ట్ర కార్యానిర్వాహక కార్య దర్శి తాతా జయప్రకాష్ నారాయణ ,టి.డి.పి,జనసేన,బిజెపి నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**వృక్షనగర్ ఎంపిపి స్కూల్‌లో :** మండల పరిధిలోని వెదుళ్ళపల్లి వృక్షనగర్ ఎంపిపి స్కూల్‌లో 78వ స్వాతంత్ర్య దినోత్సం సందర్భంగా పాఠశాల అభివృద్ధికమిటీ ఛైర్మన్ జగన్నాథం జ్యోతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు బిస్కెట్‌లు,చాక్లెట్ పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు యాతం సౌజన్య, అంగన్వాడి కార్యకర్త శేషుకుమారి,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మంత్రి నాదెండ్ల మనోహర్‌కు సత్కారం



నరసరావుపేట, ఆగస్టు 15 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా ఇన్‌చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్‌ను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనను మర్యాద పూర్వకంగా ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిసి శాలువాను, బొకేను అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో జాతీయ జెండాను ఆవిష్కరించేందుకు నరసరావుపేటకు విచ్చేసిన మంత్రి మనోహర్‌కు ఘనంగా స్వాగతం పలికారు. నియోజకవర్గానికి సంబంధించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రభుత్వపరంగా పౌర సరఫరాలశాఖ సహకారాన్ని కోరుతున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు సయ్యద్ జిలానీ తదితరులు ఉన్నారు.

## స్వాతంత్ర్య పోరాటస్ఫూర్తితో ప్రజాపాలన : ఎమ్మెల్యే అరవింద్‌బాబు



నరసరావుపేట, ఆగస్టు 15 ప్రభాతవార్త : స్వాతంత్ర్య పోరాటస్ఫూర్తితో రాష్ట్రంలోనూ, నియోజకవర్గంలోనూ పేదలకు ప్రజాపాలన అందుతుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయంతో పాటు ఆర్డీవో, తహశీల్దార్, ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయం, ప్రభుత్వ హాస్పటల్, గ్రంథాలయం, పలు విద్యాసంస్థలలో ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు జాతీయ జెండాలను ఆవిష్కరించి సందేశం ఇచ్చారు. ఆర్డీవో కార్యాలయంలో పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతికి స్థానం లేకుండా పేద ప్రజలకు వైద్యశాలలో మెరుగైన చికిత్స అందించాలన్నారు. ప్రధాని మోడీ స్ఫూర్తితో పేదరికం లేని రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సాధించేందుకు ముందుకు వెళ్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులతో పాటు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ మాధవీలత, పార్టీ నాయకులు కపలవాయి విజయ్‌కుమార్, వాసిరెడ్డి రవి, కొట్టా కిరణ్, క్రాంతికుమార్, కొవ్వూరి బాబు, కొక్కిరాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా పంద్రాగస్టు వేడుకలు






**పొన్నూరు, ఆగస్టు 15,ప్రభాతవార్త:** మండల, పట్టణ పరిధిలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో, స్వచ్ఛంద సంస్థల్లో ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్యం సిద్ధించక మునుపు ఉన్న పరిస్థితులను, స్వాతంత్ర్యం యొక్క అవసరం, స్వాతంత్ర్యం కోసం పోరాడిన విషయాలను చక్కగా పలువురు వివరించారు. అర్బన్ పోలీస్ స్టేషన్‌లో అర్బన్ ఎఎస్పై షేక్ మహబూబ్ సుబాని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పైలు ఆంజనేయులు, పలువురు కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

**మామిళ్ళపల్లిలో:** మామిళ్ళపల్లి గ్రామంలో జరిగిన వేడుకల్లో తెలుగుయువత అధ్యక్షుడు మొవ్వా వెంకటకృష్ణ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. గాంధీ మహాత్ముడు, సుభాష్‌చంద్రబోస్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళ ఆధ్వర్యంలో:** స్వర్ణపురి మహిళక్లబ్ ఆధ్వర్యంలో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో క్లబ్ అధ్యక్షురాలు మన్నవ అనసూయాదేవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ వందనం చేశారు. స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి పరిస్థితులను వివరించారు. ఈ కార్యక్రమంలో జోన్ ఛైర్మన్ పరాశరం రంగవల్లి, పరాశరం శేషుకుమారి, శబాలాదేవి, విజయలక్ష్మి, కృష్ణకుమారి, ఎన్‌వి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

**లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో:** లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కొమ్మూరు దుర్గారాణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ వందనం చేశారు. పలు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఎన్‌రెడ్డి, కొల్లేరు శ్రీనివాసరావు, వాకర్స్‌క్లబ్ మాజీ అధ్యక్షుడు సిఎస్ఆర్కే శర్మ తదితరులున్నారు.

**భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో:** భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఆ పార్టీ పట్టణాధ్యక్షుడు గోవాడ వెంకటకృష్ణారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పరాశరం రంగవల్లి,కలపాల శ్రీనివాసరావు గురుబాలు, జనసేన నాయకులు షేక్ కరిముల్లా, వల్లంశెట్టి శ్రీధర్, నాగిశెట్టి సుబ్బారావు, టిడిపి నాయకులు సాయి తదితరులున్నారు.

# వివిధ శాఖల అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేత

బాపట్ల,ఆగస్టు15,ప్రభాతవార్త: భారత జాతీయ స్వాతంత్రోత్సవ వజ్రోత్సవాలను పురస్కరించుకుని బాపట్ల జిల్లా అభివృద్దిలో భాగస్వామలైన వివిధ శాఖల అధికారులకు గురువారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రశంసా పత్రాలను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా రాష్ట్రంలోనే అదర్శవంతమైన జిల్లాగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.బాపట్లను అభివృద్ధి పదంలో నడిపిస్తున్న జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి,జిల్లా ఎస్పీ తూషార్ డూడి ను ఆయన ప్రత్యేకంగా అబినందించారు.అదే విధంగా మంత్రి చేతుల మీదుగా ప్రసంసా పత్రాలను జిల్లా జెసి బి.సుబ్బారావు, ఆర్‌డివో రవీందర్, మున్సిపల్ కమీషనర్ నిర్మల్ కుమార్,వివిధ శాఖల నుంచి పలువురు అధికారులు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ జె వెంకట మురళి,ఎస్పీ తూషార్ డూడి, ఎమ్మెల్యే నరేంద్ర వర్మ, చీరాల శాసన సభ్యులు ఎం.ఎం.కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





సత్తెనపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త : నియోజకవర్గంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పార్టీ కార్యాలయంలోనూ, మున్సిపల్ కార్యాలయంలోనూ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా పట్టణంలోని వడ్డవల్లి అంకమ్మతల్లి గుడి దగ్గర జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు కన్నా నాగరాజు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సత్తెనపల్లి ఆర్డీవో వి.మురళీకృష్ణకు ప్రశంసాపత్రం లభించింది. ఆయనకు ప్రభుత్వ ఉద్యోగులు, పలువురు ప్రముఖులు శుభాకాంక్షలను తెలియజేశారు.

# పలువురికి ఉత్తమ అవార్డులు






**పొన్నూరు, ఆగస్టు 15,ప్రభాతవార్త:** విధి నిర్వహణలో అంకితభావం, శ్రద్ధాసక్తులు కనబంచిని అధికారులకు జిల్లా ఉన్నతాధికారులు, రాష్ట్ర మంత్రుల చేతుల మీదుగా ఉత్తమ అవార్డులను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అందజేశారు. పొన్నూరు మండల తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్‌గా పనిచేస్తున్న సీవిఎల్ ఫణికుమార్‌కు ఉత్తమ అవార్డును రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా అందజేశారు. ఇరిగేషన్ సబ్ డివిజన్ కార్యాలయంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీంగా పనిచేస్తున్న ఇనకొల్లు ధనలక్ష్మికి ఉత్తమ అవార్డు అందజేశారు. చేబ్రోలు తహశీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న గోపిశెట్టి అశోక్‌కు ఉత్తమ అవార్డును తెనాలి సబ్ కలెక్టర్ ప్రకార్ జైన్ అందజేశారు. ఉత్తమ సేవలు అందించిన సందర్బంగా పట్టణానికి చెందిన కొత్త శ్రీనివాసరావుకు నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అధికారులు ఉత్తమ అవార్డును, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వీరిని ఆయా కార్యాలయాల్లోని సిబ్బంది, ప్రజలు, అభిమానులు అభినందనలుతెలిపారు.

# మహనీయుల త్యాగాల ఫలమే నేటి మనందరి జీవితాలు

**- స్వాతంత్ర్య వేడుకల్లో ఎమ్మెల్యే ప్రత్తిపాటి**



చిలకలూరిపేట,ఆగస్టు15,ప్రభాతవార్త: నేటి ప్రజలంతా అనుభవిస్తున్న సౌకర్యాలు, వారందరి జీవితాలు స్వాతంత్ర్య సమరయోధులు, మహనీయుల త్యాగాలఫలమేనని మాజీమంత్రి, టిడిపి సీనియర్ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లా రావు అన్నారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చిలకలూరిపేట పట్టణం లో పలు ప్రాంతాలలో పాల్గొని జాతీయ జెండాలను ఎగురవేశారు. తొలుత టిడిపి కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల కు ఘనమైన నివాళులు అర్పించుకోవాల్సిన భాధ్యత పౌరులపై ఉందని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంతో పాటు ఆధునికి భారతానికి కొత్త దశను చూపిన మహా నాయకులు, దేశాన్ని సురక్షితంగా కాపుకాస్తున్న సైనికులు, అన్నం పెడుతున్న రైతన్నలను ప్రత్యేకంగా గౌరవించుకోవలసిన అవసరం ఉందన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ప్రత్తిపాటి ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎన్‌సిసి విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అదేవిధంగా తహసిల్దార్ కార్యాలయం, మార్కెట్ సెంటర్, బిఆర్ఐజి పాఠశాల, మోడరన్ షాపింగ్ కాంప్లెక్స్, కృష్ణమహల్ సెంటర్, పలు సచివాల యాల వద్ద జాతీయ పతాకాలను ప్రత్తిపాటి ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనాడు 140 కోట్లకు పైబడి ఉన్న జనాభా ప్రశాం తంగా బ్రతుకుతున్నారంటే అదంతా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితమేనని అన్నారు. దేశాభివృద్ధిలో మనమంతా భాగస్వామ్యం కావాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. చిలకలూరి పేట మున్సి పాలిటిని అన్నివిధాలుగా అభివృద్ధి పధంలో ముం దుకు తీసుకు వెళతామని అన్నారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు చిలక లూరి పేటను రాష్ట్రంలో నే అభి వృద్ధిలో ముందువరు సలో నిలబెట్టగలిగానని గర్వంగా చెప్పగలుగు తున్నానని, రూ4,208 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని వివరించారు. నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఉన్న అన్ని నియోజకవర్గాలలో మొదటి 10 స్థానాలలో ఉండే విధంగా తీర్చిదిద్దుతానని ధీమా వ్యక్తం చేశారు. పట్టణంలో ఆక్రమణల తొలగింపును ప్రారం భించా మని, ఇందులో రాజకీయ జోక్యం ఉండటానికి వీలులేదని, కొన్ని చోట్ల ద్విచక్ర వాహనాలు పోవడానికి కూడా వీలులేకుండా ఉందని తెలిపారు. తొలుతగా వార్డులలో ఆక్రమణల తొలగింపులు చేపట్టామని, ఎవరికి ఇబ్బందులు లేకుండా ఆక్రమ ణలు చేసినవారిని స్వచ్ఛందంగా వారే తీసివేయాలని కోరారు. లేని పక్షంలో మున్సిపల్ అధికారులే వాటిని తొలగిస్తారని ప్రత్తిపాటి వివరించారు. పట్టణంలో అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తామని, రాజకీయాలు ముఖ్యం కాదని, పట్టణం బాగుంటే ప్రజలు సంతోషిస్తారని అందరూ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని ప్రత్తిపాటి కోరారు.

# స్వాతంత్ర్య సమరయోధుల సేవలు మరువలేనివి



**విజయపురిసౌత్, ఆగస్టు 15 ప్రభాతవార్త:** విజయపురిసౌత్‌లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. విజయపురిసౌత్ పోలీసు స్టేషన్లో సబ్ ఇన్‌స్పెక్టర్ పట్టాభిరామయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతం త్ర్య సమరయోధుల సేవలను కొనియాడారు. వారి సేవలు మరువలేనివన్నారు. అనంతరం గ్రామంలోని సచివాలయాల్లో తెదేపా నాయకులు బొల్లా చౌదరి, సత్తిబాబు, పరమేశ్వరరావు, ఆడెపు కోటయ్య, బసివిరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. జాతిపిత మహాత్మాగాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబే ద్కర్ చిత్రపటాలకు కొబ్బరి కాయలు కొట్టి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు డాక్టర్ బసివిరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లయిన సందర్భంగా ఎందరో మహానుభావుల ప్రాణత్యాగమే మనకు లభించిన స్వాతంత్ర్యం అన్నారు. మనకు ఉన్నంతలో తోటివారికి సహాయపడుతూ, కులమతాలకు అతీతంగా అన్నదమ్ముల్లా కలిసిమెలసి ఉంటూ రాబోయే తరాలకు స్వాతంత్ర్యం గొప్పతనాన్ని చాటాలన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, క్యాంపు 1, 2 పాఠశాలలో ఛైర్మన్ చేతుల మీదుగా పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో గత సంవత్సరం పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు గుంజ నరసింహులు జ్ఞాప కార్థం వారి కుమారులు ఏపీసీపీ డీసీఎల్ ఏఏఓ రాంప్రసాద్, ఆత్మకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.వేణులు విద్యార్థులకు రూ.20 వేలు అందజేశారు. పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచర్ల రూరల్ బీజేపీ అధ్యక్షుడు బ్రహ్మం, టీడీపీ నాయకులు నరసింహులు, మస్తాన్, కట్టా రాజు, అప్పలరాజు, దేవుడు, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

# ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




వినుకొండ,ఆగస్టు15,ప్రభాతవార్త: భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు చేసిన త్యాగం సాగించిన పోరాటం ప్రతి భారతీయుడికి సూ ఫ్రర్తిదాయకమని ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని వినుకొండ పట్టణ ం, నియోజక వర్గంలోని అన్ని మండల కేంద్రాల్లోని ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో జాతీయ జెండాలు ఎగురవేశారు. పట్ టణంలోని తహశీల్దార్ కార్యాలయం, మున్సి పల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీ.వీ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఆనాడు బ్రిటిషర్లతో జరిగిన పోరాటంలో భారతీయులు ఎందరో అమరులైనారని వారిని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. స్వాతంత్ర్యద్యోమ స్ఫూర్తితో సమాజ శ్రేయస్సుకు అందరూ కృషి చేయాలన్నారు. వికసిత ఆంధ్రప్రదేశ్ సాకారమే సీఎం చంద్రబాబు స్వప్నమని అందుకు అను గుణంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అనేక అభివృద్ధి కార్యక్ర మాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. 2047 నాటికి ఏపీని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్రంలో పేద ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభించడం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకొని దేశానికి వన్నె తీసుకురావాలని ఆకాం క్షించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన, జనసేన నాయకులు నాగశ్రీనురాయల్, బీజేపీ నాయకులు మేడం రమేష్, తహశీల్దార్ సురేష్, ఎంఈవో జఫ్రుల్లా, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**గీతమ్స్ హై స్కూల్ నందు......** స్థానిక సిద్దార్ధ నగర్‌లోని గీతమ్స్ హై స్కూల్ నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. విద్యార్థులకు స్వాతంత్ర్య సమరయోధులు జీవిత విశేషాలు తెలియజేశారు. క్రమశిక్షణతో మెలగి ఉన్నత స్థాయికి చేరుకోవాల న్నారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు బ్యాటరీతో నడిచే మూడు చక్రాల సైకిళ్ళు, కృత్రిమ అవయవాలు పంపిణీ చేయాలి

నరసరావుపేట టౌన్, ఆగస్టు 15 ప్రభాతవార్త : పల్నాడు జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో ఏ నియోజకవర్గంలోని దివ్యాంగులకు అదే నియోజకవర్గంలో వారికి అవసరమైన బ్యాటరీతో నడిచే మూడు చక్రాల సైకిళ్ళు, కృత్రియ అవయవాలు, చంక కర్రలు అందించాలని నవభారత దివ్యాంగుల సంక్షేమ సంఘం గురువారం విజ్ఞప్తి చేసింది. అధ్యక్షులు కర్నాటి కృష్ణమూర్తి, కార్యదర్శి వై.వెంకట కృష్ణారావు, కోశాధికారి పల్లపు కార్తీక్‌లు ఈ సందర్భంగా కార్యాలయంలో మాట్లాడారు. ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు 2023 సెప్టెంబర్‌లో దివ్యాంగుల కొరకు రూ.50 లక్షలను తన నిధుల నుండి కేటాయించారు. అయితే ఇప్పటివరకు దివ్యాంగులకు మంజూరు చేసిన పరికరాలను నరసరావుపేటకు వచ్చి తీసుకెళ్ళేందుకు రూ.2 వేల నుండి రూ.3 వేల వరకు రానుపోను ఖర్చులు అవుతున్నాయి.

# విద్యార్థులు దేశభక్తిని అలవర్చుకోవాలి



గుంటూరు విద్య,ఆగస్టు 15,ప్రభాతవార్త : స్థానిక ఎన్జీజీవో కాలనీ లోని సుమేధ హైస్కూల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశ్రాంత ఇండియన్ ఆర్మీ కర ్నల్ గద్దె వెంకట బద్రీ శివశంకర్,ప్రముఖ హైకోర్టు న్యాయవాది నర్రా శ్రీనివాస్ విచ్చేసి జెండా వందనం చేశారు.మరో విశిష్ట అతిధి సజ్జా జనార్ధనరావు విచ్చేసి 2023-24లో 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన మొదటి ముగ్గురు విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేసి విద్యార్థులను అభినందించారు.విద్యార్థులు, సాంస్కృతిక కార్యక్రమాలు,పిరమిడ్స్,దేశభక్తి గీతాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కార్యక్రమంలో విద్యార్థులకు,ఉపాధ్యాయులకు,తల్లిదండ్రులకు మిఠాయిలు పంపిణీచేశారు.

# మహనీయుల త్యాగాలతో మురిసి రెపరెపలాడిన మువ్వన్నెల జెండా: జెసి

తెనాలి, ఆగస్టు 15 (ప్రభాతవార్త) : భారతదేశ స్వాతంత్ర్య సముపార్జనలో ఎందరో మహనీయుల త్యాగాలతో మన జాతీయ జెండా మురిసి గగన తలాన రెపరెపలాడుతోందని భారతీయులుగా మనందరం భావితరాల ప్రయోజనం కోసం పర స్పర సహకారంతో ప్రజలకు సేవ చేయాలని సిబ్బంది నుద్దేశించి సబ్ కలెక్టర్ ప్రఖర్‌జైన్ అన్నా రు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భా న్ని పుర స్కరించుకుని గురువారం సబ్ కలెక్టర్ కార్యా లయం ఎదుట ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ప్రఖర్‌జైన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎన్‌సిసి క్యాడర్స్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం సబ్ కలెక్టర్ మాట్లాడుతూ మహనీయుల త్యాగ ఫలం మనకు లభించిన స్వతంత్ర్యమని దాన్ని సద్వినియో గం చేసుకుంటూ సమాజానికి ప్రయోజనకరంగా జీవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అన్నారు.



అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందుతున్న సేవ లను వివరించారు. ఇదే కార్యక్ర మంలో స్వాతంత్ర్య సమర యోధు ల కుటుంబ సభ్యులను సత్కరిం చారు. రెవెన్యూ విభాగ ంలో విశేష సేవలు అందిస్తున్న వారిని గుర్తించి వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో పలువురు రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం ఆఫీసర్స్ క్లబ్ ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన సబ్ కలెక్టర్ ప్రఖర్‌జైన్ క్లబ్ కమిటీ సభ్యులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా రెడ్‌క్రాస్ ప్రాంగణంలో సబ్ కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించి రెడ్‌క్రాస్ సభ్యులకు అభినందనలు తెలిపారు.

# బైపాస్ పనులకు శ్రీకారం : ఎంపి లావు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,ఆగస్టు15,(ప్రభాతవార్త):** అధికారం అడ్డం పెట్టుకొని బైపాస్ రోడ్డునే కబ్జా చేసిన వ్యక్తిని మాజీ మంత్రి విడదల రజిని ఆమె కుటుంబ సభ్యులపై పోరాడి దానిని సాధించుకున్న వారిగా పసుమర్రు గ్రామస్తులు ఎప్పటికి ప్రత్యేకంగా నిలిచిపోతారని టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట యంపి లావు శ్రీకృష్ణదేవరాయలు, మాజీమంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఈమేరకు చిలకలూరిపేట జాతీయ రహదారిలోని గొరైల సంతనుండి పసుమర్రు వరకు తారురోడ్డు నిర్మాణపనులకు బుధవారం వారిద్దరూ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ జాతీయ రహదారి నుంచి పసుమర్రు వెళ్లేందుకు ఇదొక బైపాస్ అని, దీన్ని మొన్నటివరకు విడదల రజిని కుటుంబసభ్యులు గోడకట్టి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే పసుమర్రు గ్రామస్తులు పోరాడి గోడ తొలగించి 3.2 కిలో మీటర్ల రోడ్డును వారి కబంధ హస్తాల నుండి బయటకు తీసుకుని వాడడం జరిగిందన్నారు. 110 అడుగుల పెద్ద రహదారిని కూడా కబ్జా చేసి గోడ కట్టేయడం విడదల రజిని దుర్మార్గాలకు నిదర్శనమని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై పోరాటంలో తెలుగుదేశం పార్టీ నేతలు దశరథరామయ్య, జాలాది సుబ్బారావు, ఇతర కమిటీ సభ్యులు కీలకపాత్ర పోషించారని వారిని అభినందించారు. ఇప్పుడు యంపి లావు శ్రీకృష్ణదేవరాయలు చేతలు మీదుగా దీనికి శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. నాబార్డు నిధులక్రింద రూ 5.50 కోట్లు మంజూరు చేశారని,



గొరైలసంత నుంచి పసుమర్రు వరకు వెళ్లే బిటి రహదారికి శంఖుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి, యంపి లావు

చిలకలూరిపేటలో ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు ఈ రహదారి బాగా దోహదపడుతుందన్నారు. దీనికి లింక్ రోడ్డు కూడా ఉన్నాయని, సూరాలపల్లి, అంతారం వెళ్లేందుకు 60 అడుగుల రహదారి ఉందన్నారు. వీటినంత త్వరగా 18 అడుగుల బిటి రహదారి వేస్తామన్నారు. దీన్ని 110 అడుగులు మేర అత్యంత విశాలంగా ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండాఉండేందుకు చర్యలు చేపడతామన్నారు. రహదారి విస్తరణలో ఎవరైనా భూములు పోయినా సహకరించాలని కోరారు. ఎప్పుడైతే రహదారి పెద్దగా ఉంటుందో అక్కడ ఉన్న భూముల విలువకూడా పెరుగుతుందన్నారు. ఇంకా ఈ ప్రాంతంలో ఏదైనా అభివృద్ధికి అవకాశం ఉన్నటువంటి వాటిని తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తామని ప్రత్తిపాటి తెలిపారు.అనంతరం యంపి లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ సౌకర్యాల పరంగా చిలకలూరిపేట ఉమ్మడి గుంటూరు జిల్లాలోనే కాక రాష్ట్రంలోనే కీలకస్థానం సంపాదించుకుందని,చెన్నై నుంచి ఈ జాతీయ రహదారిని పరిశీలిస్తే చిలకలూరిపేటలో అత్యంత రద్దీ ఉంటుందన్నారు. ఈ రద్దీని తగ్గించేందుకు బైపాస్ మంజూరు చేసి నిర్మాణం కూడా పూర్తి చేస్తున్నారని త్వరలోనే దాన్ని కూడా ప్రారంభిస్తామన్నారు. వీటిని తోడు మరో జాతీయ రహదారి కూడా రావడం జరిగిందని, ఏదైతే వాడరేవు నుంచి నరసరావుపేట మీదుగా నకిరేకల్లు జాతీయ రహదారి కూడా మంజూరైందని, ఇప్పటివరకు వాడరేవు చిలకలూరి పేట మధ్య పనులు జరిగాయని, ఇప్పటి నుంచి చిలకలూరిపేట నకిరేకల్లు వరకు పనుల నిర్మాణానికి త్వరలోనే టెండర్లు పిలుస్తున్నామన్నారు. చిలకలూరిపేట లాంటి చోట 110 అడుగుల మేర ఉన్న రహదారి మధ్య గోడకట్టి ఇది నా సొంత ఆస్తి అని చెప్పడం, దాన్ని కొందరు అధికారులు సమర్థించడం, కొంతమంది మీడియా ప్రతినిధులే ప్రశ్నించడం, మరికొంతమంది నిశ్శబ్దంగా ఉండటం అంతా చిత్రంగా చూశామన్నారు. చివరికి పసుమర్రు గ్రామస్తులు తిరగబడితే తప్పించి ఇది సాధించుకోలేని పరిస్థితులలో సమాజం ఉండటే ప్రతిఒక్కరూ ఆలోచించుకోవాలని అన్నారు. అనంతరం పట్టణంలోని పున: ప్రారంభానికి సిద్ధమైన అన్నక్యాంటిన్ భవానాలను యంపి లావు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జాతీయ జెండా

**తెనాలి, ఆగస్టు 15 (ప్రభాతవార్త) :** భారతదేశ 78వ స్వాత ంత్ర్య దినోత్సవాన్ని పురస్కరిం చుకుని గురువారం వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లోను, పాఠశాలల్లోను స్వచ్ఛంద సంస్థల్లోను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీ కార్యాలయా ల్లోను నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో ఆ సంస్థల ప్రతినిధులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. ప్రధానంగా స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆ పార్టీ నాయకులు తోటకూర వెంకట రమణరావు





జాతీయజెండాను ఆవిష్కరించగా, ఓఎస్‌డి ఎన్.ఏసురత్నం స్వాతంత్ర్య దినోత్సవ ఆవశ్యకతను వివరిస్తూ ఎంతో మంది దేశభక్తులు తమ ప్రాణాలను పణంగా పెట్టి సాధించిన స్వరాజ్య ఫలాలను అందరికి అందేలా రాజ్యాంగా న్ని రూపొందించు కున్నామని, ఆ రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాలకు స్వాతంత్ర్య పలాలు అందే విధంగా పాలకులు ఆదేశాలు ఇవ్వడం అధికారులు అమలు చేయడం అనే కార్యచరణ కొనసాగు తుందని మరేదేశంలో లేని విధంగా ప్రజాస్వామ్య విధానానికి భారతదేశం కొలమాని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్ జాతీయజెండాను ఆవిష్కరించి పార్టీ శ్రేణులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న తీరును వివరించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా అన్నా క్యాంటీన్లు కూడా ప్రారంభించుకోవడం, నిరుపేద వర్గాలకు ఒక శుభపరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలోని వివిధ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ కన్వీనర్ డాక్టర్ చందు సాంబశివుడు జాతీయ జెండాను ఆవిష్కరించి పార్టీ శ్రేణులకు, పట్టణ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి ఆధ్వర్యంలో పట్టణ బిజెపి అధ్యక్షులు అడపా సంపత్‌రాయుడు పార్టీ కార్యాలయంలో జాతీయజెండాను ఆవిష్కరిం చారు. అదే విధంగా పలు కూడళ్ళల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలకు పార్టీ శ్రేణులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నా రు.మహాత్మ సేవా శాంతి ఆశ్రమం ఆధ్వర్యంలో వజ్రాల రామలింగాచారి గాంధీచౌక్‌లో మహాత్మ గాంధీ విగ్రహం చెంత ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశ్రమంలో 78వ స్వాతంత్ర ్య దినోత్సవ వేడుకలను జరిపారు. స్థానిక కోర్టు హాలులో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బేతాళ ప్రభాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించగా న్యాయమూర్తులు న్యాయదేవత విగ్రహానికి పూల దండలు వేసి ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా 11వ జిల్లా జడ్జి డి.శ్రీనివాసులు మాట్లాడుతూ భారత దేశంలో అట్టడుగు వర్గాలకు న్యాయం చేకూరాలని, ఆర్థిక అసమానతలు తొలగించే ప్రయత్నం చేయాల న్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్, జూనియర్ సివిల్ జడ్జి పవన్ కుమార్, పస్టు అడిషనల్ జూనియర్ జడ్జి వివేక్‌వర్ధన్, 2వ అదనపు సివిల్ జడ్జి రాజశేఖర్, బార్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా మున్సిపల్ కార్యాల యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పుర స్కరించుకుని మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక రమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ బి.శేషన్న, వివిధ విభాగాల అధికారులు, ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు. మండల కార్యాలయంలో తహశీల్దార్ వేణుగోపాలరావు జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా డిఎస్పీ కార్యాలయంలో, వివిధ పోలీస్ స్టేషన్ ప్రాంగణాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# పేదల ప్రభుత్వం తెదేపా: ఎమ్మెల్యే ధూళిపాళ్ళ

పొన్నూరు, ఆగస్టు 15,ప్రభాతవార్త: పేదల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న ఎకైక ప్రభుత్వం టిడిపియని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో గురువారం టిడ్కో లబ్దిదారులకు ఇంటి పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మాట్లాడుతూ గత పాలకులు పేదలను దోచుకునేవిధంగా పరిపాలన చేశారన్నారు. పేదల అభ్యున్నతిని మరిచారన్నారు. టిడిపి హయాంలో నిడుబ్రోలులో టిడ్కో ఇంటి నిర్మాణా లు పూర్తి చేస్తే వాటిని ఇవ్వడం కూడా చేతకాని, చౌవట దద్దమ్మ ప్రభుత ్వం వైసీపి అని చెప్పారు. పొన్నూరు నియోజకవర్గం, పట్టణాభివృద్దే ధ్యేయం గా పనిచేస్తున్నా మన్నారు. తమది కక్షసాధింపు ప్రభుత్వం కాదన్నారు. బ్రిటీష్‌వారి పాలన ఏ విధంగా ఉంటుందో మనం చూడలేదు కానీ, గత ఐదేళ్ళ వైకాపా పాలన మాత్రం బ్రిటీష్ ప్రభుత్వాన్ని మరిచిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో అర్హులైనవారి పెన్షన్లు తొలగించారన్నారు. అప్పుడు కూడా తాను పోరాటం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వం నూతన పెన్షన్లు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకొంటే తప్పని సరిగా గతంలో తొలగించిన వారిలో అర్హులున్నట్లయితే వారికి తప్పని సరిగా పెన్షన్ ఇచ్చే బాధ్యత తాను తీసుకుంటా నన్నారు. అర్హులందరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అందచేస్తామ న్నారు.తొలుత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ సీఎంఎ నయీం అహ్మద్, మునిసిపల్ డిఇ ఏడుకొండలు, జనసేన నాయకులు వడ్రాణం



టిడ్కో ఇళ్ళ పట్టాలను అందజేస్తున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

మార్కండేయబాబు, యన్నం నాయుడు, నాయకులు షేక్ బాజిసాహెబ్, ఆకుల సాంబశివరావు, అలపర్తి చంద్రమోహన్, పఠాన్ ఫైరోజ్, జాగర్లమూడి సుధీర్ తదితరులున్నారు.

# మార్పు విద్యార్థులతోనే సాధ్యం

## -వీసి పి.నాగభూషణ్

పొన్నూరు, ఆగస్టు 15,ప్రభాతవార్త: దేశం అభివృద్ధి చెందాలన్నా, సమాజంలో మార్పు మొదలవ్వాలన్నా విద్యార్థులతోనే సాధ్యమని విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ, విజ్ఞా ్న లారా, ఫార్మసీ,జూనియర్ కళాశాలల ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశం ఎంత ప్రగతి సాధించినా...ఇంకా చేయాల్సింది, ప్రయాణించాల్సింది మిగిలే ఉంటుందన్నారు. విద్యార్థుల్లో ఎంత సృజనాత్మకత ఉంటే దేశం అంత వృద్ధిలోకి వస్తుందన్నారు. వచ్చే 10నుంచి 20ఏళ్ళలో భారతదేశం ప్రపంచ దేశాలలో అత్యంత శక్తివంతమైన దేశంగా ఎదుగుతుందన్నారు. గతాన్ని విశ్లేషించి వర్తమానాన్ని అవగతం చేసుకొని దేశ



భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడానికి గల అవకాశాలను విద్యార్థులు పరిశీలించాలన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు వారి జీవితాలను త్యాగం చేశారన్నారు.వారి త్యాగాలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుంటే మీలో కూడా జాతీయ భావం పెంపొందుతుందన్నారు. నేటి యువత స్వేచ్ఛను విపరీత ధోరణికి వినియోగించకుండా బాధ్యతతో నిర్వహించాలన్నారు. వివిధ పోటీలలో సత్తా చాటిన విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య పాల్గొని ఎన్‌సీసీ విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.

# కళల కాణాచి-తెనాలి నూతన కార్యవర్గం ఎంపిక

**తెనాలి, ఆగస్టు 15 (ప్రభాతవార్త) :** పట్టణానికి చెందిన కళల కాణాచి-తెనాలి సర్వసభ్య సమావేశం గురువారం ఉదయం బుర్రిపాలెం రోడ్డు బిసి కాలనీలోని పట్టణ రంగస్థల కళాకారుల భవనంలో జరిగింది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 2019లో స్థాపించిన కళల కాణాచి సంస్థ కార్యవర్గ గడువు 2024ఆగస్టులో ముగియడం వలన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ గౌరవ అధ్యక్షుడిగా ప్రవాస భారతీయుడు డాక్టర్ బాబు ఆర్.వడ్లమూడి, అధ్యక్షుడిగా సినీ మాటల రచయిత డాక్టర్ సాయిమాధవ్ బుర్రా, ఉపాధ్యక్షుడిగా చెరుకుమల్లి సింగారావు, ప్రధాన కార్యదర్శిగా సినీ, టివి రంగస్థల నటుడు గోపారజు విజయ్,



సహాయ కార్యదర్శులుగా అయినాల మల్లేశ్వరరావు, కొండవ ూది రమేష్, కత్తి సౌజన్య, కోశాదికారిగా దేవరపల్లి భవాని కర్యావర్గ సభ్యులుగా గోళ్ళ సుబ్రహ్మణ్యం, వెంకటలక్ష్మీ, బడుగు మోహనరావు, అలపర్తి వెంకటేశ్వరరావు, వెనిగళ్ళ నారాయణప్రసాద్, గోగినేని సుధీర్‌బాబు, లుక్కా సోమేష్, పాశం వెంకటేష్, మద్దినేని కిరణ్, తరిణి హేమంత్‌కుమార్, రాధా శ్రీరామ్, ప్రింట్ మీడియా ఇన్‌చార్జిగా ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ షేక్ అబ్దుల్ హకీంజాని, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా కనపర్తి మధుకర్, ముఖ సలహాదారులుగా గోపరాజు రమణ, గోగినేని కేశవరావు, వేమూరి విజయభాస్కర్, టివిఎస్ శాస్త్రి, తమ్ముడు సత్యం, ఎం.వి.శాస్త్రి, వి.ఎస్.కె.ఎన్.స్వామి, దేవిరెడ్డి రామకోటేశ్వరరావు, తాడిబోయిన హరిప్రసాద్, హరిదాసు గౌరీశంకర్, బెజ్జంకి నాగమణి, సాయి సత్యనారాయణ, ఉయ్యూరు హైమావతి, కృష్ణమాస్టారు, గరికపాటి సుబ్బారావు తదితరులు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. నూతన కార్యవర్గం 2024నుండి 2027వరకు కొనసాగుతుంది.

# మార్కెట్ యార్డు ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**తెనాలి, ఆగస్టు 15 (ప్రభాతవార్త) :** స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను యార్డు కార్యదర్శి జొన్నలగడ్డ వెంకటసుబ్బారావు ఆధ్వర్యంలో



గురువారం నిర్వహించారు. పలువురు రైతులు, నిమ్మవ్యాపారులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో యార్డు కార్యదర్శి సుబ్బారావు జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో పాలేటి ఉమాశంక రరావు, శ్రీనివాస్ చౌదరి, మండవ నాగేశ్వరరావు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రద్ధగా చదివితే మంచి మార్కులు

**పొన్నూరు, ఆగస్టు 15,ప్రభాతవార్త:** విద్యార్థులు శ్రద్ధగా చదివితే మంచి మార్కులు సాధించగల ుతారని ఎన్ఎన్‌టి స్కూల్ డైరెక్టర్ కొలిపర్తి శివనాగేశ్వరరావు అన్నారు. స్థానిక



సాయినగర్‌లోని స్కూల్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మాట్లాడారు. విద్యార్థులు పట్టుదల, ఆత్మవిశ్వాసంతో, సమయా న్ని వృధా చేయకుండా చదవాలన్నారు. గత విద్యా సంవ త్సరం పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన పొట్టి పల్లవి, జాహ్నవి అనే విద్యార్థులకు విశ్రాంత తెలుగు ఉపాధ్యాయురాలు కాట్రగడ్డ శివకుమారి నగదు పారితోషికాలను అంద జేశారు. ఈ సంద ర్భంగా శివకుమారి మాట్లాడు తూ విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో తాను కూడా ఒక ఉపాధ్యాయురాలుగా పనిచేసిన మీదట ప్రతి ఏటా ఇలాంటి నగదు అవార్డులను అందజేస్తు న్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# నియోజకవర్గంలో పర్యటించిన ఎంపి

సత్తెనపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త : సత్తెనపల్లి నియోజకవర్గంలోఎం.పి. లావు శ్రీకృష్ణదేవరాయలు



గురువారం పర్యటించారు. తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు గన్నమనేని శ్రీనివాసరావు ఇంటికి వెళ్ళారు. నూతన వధూవరులు ఇందిరా - సురేష్‌లకు ఈ సందర్భంగా శ్రీకృష్ణదేవరాయలు శుభాకాంక్షలను తెలియజేశారు. అదే విధంగా జర్మనీ దేశంలో ఉద్యోగం, అక్కడ ఉన్న పరిస్థితులను ఈ సందర్భంగా అడిగి తెలుసు కున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వై.రామస్వామి, తాడిబోయిన చంద్రశేఖర్, శారదాదేవి, రామకృష్ణ, రామ్మోహన్‌రావు, మారెళ్ళ స్వామి పాల్గొన్నారు.

# ఘనంగా కొల్లిపరలో 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కొల్లిపర,అగస్టు 15 ప్రభాతవార్త:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండల గ్రామాలలో అత్యంత వైభవంగా నిర్వహించారు.ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి భీమవరపు పద్మావతి జెండా ఎగురవేసి జెండా వందనం నిర్వహించారు.తహశీల్ధార్ కార్యాలయం వద్ద తహశీల్ధార్ గుమ్మడి సిద్ధార్ధ జెండా ఎగురవేసి విద్యార్ధులకు మిఠాయి లు పంచిపెట్టారు.పోలీస్‌స్టేషన్‌లో ఎఎస్ఐ పోతు రాజు జాతీయజెండా ఎగురవేసి,విద్యార్ధులకు గ్రామస్తులకు స్వీట్లు పంపిణీ చేసారు.ఇదే విధంగా శ్రీఅవుతు రామిరెడ్డి జూనియర్ కళాశాలలో కళాశాల కార్యదర్శి అవుతు కృష్ణారెడ్డి,కొల్లిపర గ్రామ పంచా యతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ పిల్లి రాధికా గంగాధర్,వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏఓ వెంకట్రావు,విద్యుత్ సబ్‌స్టేషనులో విద్యుత్ శాఖ డిప్యూటి ఇంజనీర్ కె.రాజశేఖర్,గుదిబండివారిపాలెం గ్రంధాలయం వద్ద లైబ్రరీయన్ సుబ్బారావు






జెండాలను ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టారు.మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాలను ఎగురవేసారు.ఆయా కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

# కొల్లూరులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కొల్లూరు, ఆగస్టు 15 (ప్రభాతవార్త) :** మండల కేంద్రమైన కొల్లూరులో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ జాతీయ జెండాను ఎగురవేశారు. అదే విధంగా తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బి.వెంకటేశ్వర్లు. పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జెండా ఆవిష్కరణ చేశారు. కొల్లూరు ఫోర్ ఫ్ర ంట్ ఇంటర్నేట్ స్కూల్ ఆవరణలో



ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆ స్కూల్ ప్రిన్సిపాల్ అనితకుమారి రాజన్, కొల్లూరు జడ్పి బాలుర విభాగ పాఠశాలలో ఛైర్మన్ కె.తులామన్, మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# అమృతలూరులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

అమృతలూరు, ఆగష్టు 15, ప్రభాత వార్త: మండలంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి రాపర్ల నరేంద్రకుమార్, తహశీల్థార్ కార్యాలయం వద్ద తహశీల్థార్ నెహ్రుబాబు, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద సబ్‌రిజిస్ట్రార్ పి.వెంకటరెడ్డి, మండల సమాఖ్య కార్యాలయం వద్ద సమాఖ్య అధ్యక్షురాలు ఎన్.స్వర్ణకుమార్ఇ జాతీయ జండా త్రివర్ణ పతాకాలు ఎగురవేశారు. పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ఎంతో మంది త్యాగమూర్తుల పోరాట ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అని కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిడిఓ షేక్ మహబూబ్‌సుభానీ, ఎంఇఓ కె.రమేష్‌బాబు, ఎఓ.కె.వాణి, డిటి శివయ్య, ఆర్ఐ పణికుమార్, ఎపిఎం రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# దినదినాభివృద్ధి చెందుతున్న సంగం డెయిరీ

## -సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, ఆగస్టు 15,ప్రభాతవార్త:** సంగం డెయిరీ దినదినాభివృద్ధి చెందడంలో భాగస్వాములైన పాల ఉత్పత్తిదారులకు, వినియోగదారులకు, ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సంగం డెయిరీ ఛైర్మన్, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్



చెప్పారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి సంగం డెయిరీలో గురువారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడారు. సంగం డెయిరీ ప్రపంచస్థాయి డెయిరీలతో సంగం డెయిరీ పోటీ పడుతూ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. సంగం డెయిరీ రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలలో శరవేగంగా నూతన శాఖలను విస్తరింపచేస్తున్నట్లు చెప్పారు. సంగం డెయిరీ వ్యవసాయ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన 780టన్నుల నాణ్యమైన పశుగ్రాస విత్తనాలను మన దేశంలోని వివిధ రాష్ట్రాల పాడి రైతులకు నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు పథకం ద్వారా ఉచితంగా పంపిణీ చేశామని చెప్పారు.మన రాష్ట్రంలో 160టన్నుల పశుగ్రాస విత్తనాలను మన పాడి రైతులకు ఈ పథకం ద్వారా ఉచితంగా అందజేసినట్లు చెప్పారు. సంగం బ్రాండ్ ద్వారా చిరుధాన్యాలు కూడా ఎక్కువ మొత్తంలో ఉత్పత్తి చేసేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకు సాగుతామన్నారు.నాణ్యమైన ఉత్పత్తులను వినియోగదారులకు అందించడమే ప్రధాన లక్ష్యంగా సంగం డెయిరీ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంగం డెయిరీ పాలకమండలి సభ్యులు, సంగం అధికారులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలి

## -వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త అంబటి

**పొన్నూరు, ఆగస్టు 15,ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సమరయోధులను గుర్తుంచుకో వాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైకా పా నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో గురువారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడారు. ఎందరో త్యాగాల ఫలితంగా ఈ స్వేచ్ఛా స్వాతంత్ర్యం మనకు లభిం చిందన్నారు. సమరయోధుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాల న్నారు. స్వాతంత్ర్య సమరయో ధులు జీవిత చరిత్రలను ప్రతి ఒక్కరూ చదవా లన్నారు. తొలుత జాతీయ పతాకా న్ని ఎగురవేశారు. జాతీయ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భవనం పద్మ లీల, వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ




ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వర రావు, వైకాపా ఎస్టీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి యండేటి వెంకటసుబ్బయ్య, నాయకులు వట్టిప్రోలు రంగారావు, అంబటి వెంకటేశ్వ రరావు, బొనిగల రాజారారావు, గేరా సంజీవ్, షేక్ సుబాని తదితరులున్నారు.

# కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

## -తెదేపాతెలుగురైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి


కొల్లిపర,అగస్టు 15 ప్రభాతవార్త: కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యను అందిస్తున్నట్లు టీడీపీ తెలుగురైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని వల్లభాపురం హైస్కూల్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్ధులకు టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు బహుమతులు అందజేసారు.ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్ధుల కోసం అనేక మౌళికవసతులు కల్పిసుంద న్నారు.అదేవిధంగా అత్తోట హైస్కూల్‌లో పదోతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్ధులకు బహుమతులు అందజేసారు.అందజేసారు,కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# ప్రొడక్షన్ నం.58 షూటింగ్

విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ అనిల్ రావిపూడి, ప్రెస్టీజియస్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ హ్యాట్రిక్ బ్లాక్‌బస్టర్‌లను కంప్లీట్ చేయడానికి సిద్ధంగా వున్నారు. సంక్రాంతి రేసులో ఉన్న ఎస్వీసీ ప్రొడక్షన్ నం.58 పొల్లాచ్చిలో షూటింగ్ జరుపుకుంటోంది. విక్టరీ వెంకటేష్ షూటింగ్‌లో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా వెంకటేష్ ఎక్స్- కాప్‌గా ప్రెజెంట్ చేస్తూ మేకర్స్ స్పెషల్ వీడియోను విడుదల చేశారు. వెంకటేష్, అనిల్ రావిపూడిసెట్‌లో సరదాగా గడిపిన సమయాన్ని వీడియో ప్రజెంట్ చేస్తోంది. ఈ నెల రోజులు షెడ్యూల్ మొత్తం టాకీ పార్ట్స్, సాంగ్స్ షూటింగ్‌పై టీమ్



ఫోకస్ పెట్టింది. హీరో, అతని ఎక్స్‌గర్ల్ ఫ్రెండ్, అతని ఎక్స్‌లెంట్ వైఫ్. ఈ మూడు పాత్రల చుట్టూ తిరిగే ఎక్స్‌ట్రార్డినరీ ట్రైయాంగిల్ క్రైమ్ ఎంటర్‌టైనర్ ఇది. ఈ చిత్రంలో వెంకటేష్ సరసన మీనాక్షిచౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. టాప్ టెక్నిషియన్స్ ఈ సినిమా కోసం పనిచేస్తున్నారు. ఇన్-ఫార్మ్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించగా, సమీర్‌రెడ్డి సినిమాటోగ్రాఫర్. ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్, తమ్మిరాజు ఎడిటర్. ఎస్.కృష్ణ, జి ఆదినారాయణ కో-రైటర్స్. వి. వెంకటేష్ డైరెక్టర్. నటీనటులు: వెంకటేష్, మీనాక్షిచౌదరి, ఐశ్వరరాజేష్, ఉపేంద్రలిమాయే, రాజేంద్రప్రసాద్, సాయికుమార్, నరేష్, విటి గణేష్, మురళీధర్ గౌడ్, పమ్మిసాయి, సాయిశ్రీనివాస్, ఆనందరాజ్, చైతన్యజొన్నలగడ్డ, మహేష్ బాలరాజ్, ప్రదాప్‌కాబ్రా, చిట్టి. సాంకేతికి సిబ్బంది: రచన, దర్శకత్వం: అనిల్ రావిపూడి, సమర్పణ: దిల్‌రాజు, బ్యానర్: శ్రీ వెంకటేశ్వర క్రియేషన్, నిర్మాత: శిరీష్, సంగీతం: భీమ్స్‌సిసిరోలియో, డీవోపీ: సమీర్‌రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్ : ఎఎస్‌ప్రకాష్, ఎడిటర్: తమ్మిరాజు, కో -రైటర్స్: ఎస్.కృష్ణ, జి.


# 'థ్రిల్లింగ్ ఇన్‌స్పైర్ ఛాలెంజ్' ఈవెంట్

టాలెంట్ ఎవరి సొత్తూ కాదు..అవకాశం వదలొద్దు.. సోషల్ మీడియానే మీ హద్దు! థ్రిల్ సిటీ సోషల్ మీడియా, ఇన్‌స్పైర్ ఛాలెంజ్, కర్టెన్ రైజర్ ఈవెంట్‌లో మాస్‌కా దాస్ విశ్వక్ సేన్. సృజనాత్మకతను చాటండి, లక్షల ప్రైజ్ మనీ గెలవండి.. హైదరాబాద్‌కు తలమానికంగా భాసిల్లుతున్న 'థ్రిల్ సిటీ-అమ్యూజ్మెంట్ థీమ్ పార్క్' సోషల్ మీడియా ఇన్ఫ్లు



ప్రభావాశీలుర సృజనాత్మకతకు సవాలు విసిరింది. అసాధారణమైన, అద్భుతమైన అనేక విశేషాల సమాహారంగా ఇంటిల్లిపాదినీ అలరిసునతన్న 'థ్రిల్ సిటీ- థీమ్ పార్క్'లోని ఫన్ గేమ్స్, అడ్వెంచర్ గేమ్స్, హార్రర్ మేజ్, 12డి థియేటర్ లాంటి వందలాది యాక్టివిటీస్'ని బేస్ చేసుకుని షూట్ చేసిన విడియో రీల్‌ను చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన విడియోల నుంచి అత్యుత్తమమైన విడియో రీల్స్ మూడింటిని ఎంపిక చేసి, తలా లక్ష రూపాయల చొప్పున మూడు లక్షల నగదు బహుమతులను అందించే బృహత్ కార్యక్రమానికి తెర తీసింది. యంగ్ టాలెంట్‌ను కూడా యంకరేజ్ చేసే 'థ్రిల్లింగ్ ఇన్ఫ్లెన్సర్ ఛాలెంజ్' ఈవెంట్ కర్టెన్ రైజర్ వేడుకకు ముఖ్య అతిథిగా టాలీవుడ్ యువ సంచలనం విశ్వక్సేన్ విచ్చేశారు. ఈ రోజున సోషల్ మీడియాపై ఆధారపడని వ్యవస్థ, వ్యాపార రంగమంటూ ఏదీ లేదని, టాలెంట్ ఎవరి సొత్తూ కాదని, క్రియేటివిటీ కలిగిన ప్రతి ఒక్కరికీ సోషల్ మీడియా పట్టం కడుతుందని ఈ సందర్భంగా విశ్వక్సేన్ పేర్కొన్నారు. ఇందులోకి కొత్తగా ప్రవేశించేవాళ్లు కూడా ఇందులో బ్రహ్మాండంగా రాణించవచ్చని ఆయన అన్నారు. థ్రిల్ సిటీ సోషల్ మీడియా ఇన్ఫ్లుయన్సర్స్ ఛాలెంట్ ఈవెంట్‌కి కో-ఆర్డిరేటర్‌గా వ్యవహరిస్తున్న బందూక్ లక్ష్మణ్ మాట్లాడుతూ, మూడు విభాగాల్లో ముగ్గురు విజేతలను ఎంపిక చేసి, ప్రముఖ దర్శకుల సమక్షంలో జరిగే వేడుకలో లక్ష రూపాయల చొప్పున నగదు బహుమతి అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో థ్రిల్ సిటీ టీమ్ ఫీయాక్, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ స్వీకర్‌తో పాటు హైదరాబాద్‌వ్యాప్త సోషల్ మీడియా ఇన్ఫ్లు

# 'శంకర్ దాదా ఎంబిబిఎస్' రీ రిలీజ్



టాలీవుడ్ ప్రేక్షకులు, మూవీ లవర్స్ ఒకటిగా ఎదురు చూస్తున్న రీ రిలీజ్‌ల్లో శంకర్ దాదా ఎంబిబిఎస్ సినిమా కూడా ఒకటి. మెగా స్టార్ చిరంజీవి నటించిన ఈ సినిమా కామెడీ అండ్ ఎమోషనల్ చిత్రంగా 2004లో ఆడియన్స్ ముందుకు వచ్చి సూపర్ హిట్ సాధించింది. బాలీవుడ్ మూవీ మున్నా భాయ్ ఎంబిబిఎస్‌కి ఇది రీమేక్‌గా వచ్చిన ఈ సినిమాని జయంత్ పరాంజీ డైరెక్ట్ చేశాడు. సోనాలి బింద్రే హీరోయిన్‌గానటించింది. శంకర్ దాదాగా చిరంజీవి, ఎటిఎంగా శ్రీకాంత్ చేసిన సిందడి అంతా ఇంతా కాదు. ఈ సినిమాలో చిరంజీవి ఇంగ్లీష్ పదాలతో తెలుగు సమేతులు చెబుతుంటూ థియేటర్స్‌లో ఆడియన్స్ అంతా కడుపుబ్బా నవ్వుకున్నారు. అలాగే లైఫ్ జర్నీలో మనిషి ఎదుర్కొనే అనేక ఎమోషన్స్‌ని అందరి మనసుకి హత్తుకునేలా చూపించారు. మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఆగస్టు 22న శంకర్ దాదా ఎంబిబిఎస్ థియేటర్స్‌లో రీ రిలీజ్ కానుంది. భారీగా అత్యంత ఎక్కువ థియేటర్స్‌లో విడుదల చేయడానికి డిస్ట్రిబ్యూటర్స్ ప్లాన్ చేస్తున్నారు. జె.ఆర్.కె పిక్చర్స్ ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొని వస్తోంది.

# 'అభినవ్' ట్రైలర్ విడుదల

శ్రీలక్ష్మి ఎడ్యుకేషనల్ చారిబుల్ ట్రస్ట్ సమర్పణలో సంతోష్ ఫిలిమ్స్ నిర్మిస్తున్న బాలలు చిత్రం 'అభినవ్'. భీమనగాని సుధాకర్ గౌడ్ నిర్మాత, దర్శకునిగా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రం ట్రైలర్‌ను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఫిల్మ్ ఛాంబర్‌లో రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు భరత్ భూషణ్, నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్నకుమార్, నిర్మాత దామోదర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ చిత్ర ట్రైలర్‌ను ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు భరత్ భూషణ్ విడుదల చేశారు.
గ్రామీణ ప్రాంతాలలోని హరిజన, గిరిజన విద్యార్థులను సత్య అనే గంజాయి మాఫియా డాన్ విద్యార్థులతో గంజాయి స్మగ్లింగ్ చేస్తుంటాడు. బంటి అనే గిరిజన బాలుడు స్మగ్లర్ చేతిలో పావుగా మారి గంజాయి స్మగ్లింగ్ చేస్తుంటాడు. భారతి అనే అభ్యుదయ ఉపాధ్యాయురాలి ద్వారా ప్రేరణ పొందిన అభినవ్, రోహన్ అక్షర, ఇతర బాలబాలికలు ఎన్‌సీసీ, ఆర్మీ శిక్షణ పొందుతుంటారు. ఎన్ఎన్ఎస్ ప్రోగ్రాం ద్వారా గ్రామీణ ప్రాంతాలకు వెళ్లిన గిరిజన విద్యార్థుల స్థితిగతులను గమనించిన డ్రగ్ మాఫియాను అంతం చేయడానికి ఆర్మీ తరహా శిక్షణ తీసుకుని గంజాయి మాఫియా డాన్ సత్య ద్వారా బందింపబడ్డ బాలకార్మికులు విముక్తి చేసి స్మగ్లర్‌గా మారిన బంటిని సత్యతమ్ముడైన విష్ణు, సామాజిక సంఘ సంస్కర్త విజయలక్ష్మి బంటిని మారుస్తారు. నిజం తెలుసుకున్న బంటి తన జీవితాన్ని నాశనం చేసిన సత్యను కాల్చి చంపుతాడు. ఈ చిత్రం యొక్క ప్రధాన ఉద్దేశం



బాలకార్మిక వ్యవస్థ నిర్మూలించడం, గంజాయి మాఫియా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు బలి కాకుండా, విద్యార్థిదశ నుండే ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్‌లలో శిక్షణ పొంది దేశ రక్షణలో విద్యార్థులు కూడా భాగస్వాములు కావాలనేది ఈ చిత్రం కథ, ప్రధాన ఉద్దేశ్యం. ఈ చిత్రంలో ప్రధాన పాత్రలో సమ్మెట గాంధీ, మాఫియా డాన్‌గా సత్య ఎర్ర, ప్రధాన బాలనటులు మాస్టర్‌గగన్, గీతాగోవింద్, అభినవ్, చరణ్, బేబీ, అక్షర, కెమెరా, సామరల భాస్కర్, సంగీతం - వందే మాతరం శ్రీనివాస్, ఎడిటర్- నందమూరి హరి, ఈ చిత్రాన్ని సారధి స్టూడియో యొక్క సహకారంతో పూర్తి చేయడం జరిగింది.




# ప్రొడక్షన్ నం8 గ్రాండ్ లాంచ్

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ 13వ మూవీ విఎస్13, ఎస్ఎల్‌వి సినిమా బ్యానర్ ప్రొడక్షన్ నం8గా ప్రముఖ నిర్మాత సుధాకర్ చెరుకూరి నిర్మించనున్నారు. విశ్వక్‌ని ఫెరోషియస్‌గా ప్రజెంట్ చేసిన ప్రి లుక్ పోస్టర్ ద్వారా ఈ మూవీని ఇటీవల అనౌన్స్ చేశారు. డెబ్యూ టెంట్



శ్రీధర్‌గంటా రచన, దర్శకత్వం వహిస్తున్న విఎస్13లో విశ్వక్‌సేన్ హానెస్ట్ ఐపిఎస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. విలేజ్‌బ్యాక్‌డ్రాప్‌లో సాగేయూనిక్ పొలిటికల్ యాక్షన్ డ్రామాగా ఈ చిత్రం రూపొందనుంది. చిత్ర యూనిట్ పాటు మరికొందరు ప్రత్యేక అతిథుల సమక్షంలో ఈ సినిమా లాంఛనంగా ప్రారంభమైంది. నిర్మాతలు నాగవంశీ ఈ సాహు గారపాటి స్క్రిప్ట్‌ని మేకర్స్ అందజేశారు. ముహూర్తం షాట్‌కు దర్శకుడు వశిష్ట క్లాప్ ఇచ్చారు. శ్రీకాంతనఓదెల కెమెరా స్విచాన్

# 'జీరో' గ్లింప్స్ లాంచ్

వెర్సటైల్ యాక్టర్ శివాజీ రాజా తనయుడు విజయ్ రాజా హీరోగా లక్ష్మీ నారాయణ.సి దర్శకత్వంలో ఓ స్పోర్ట్స్ డ్రామా రూపొందుతోంది. పాన్ ఇండియా మూవీ తెరకెక్కుతున్న ఈ సినిమాని సాయి విలా సినిమాస్ బ్యానర్‌పై ఆర్.లక్ష్మణ్‌రావు, ఆర్.శ్రీను గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఈ మూవీకి 'జీరో' అనే ఇంట్రస్టింగ్ టైటిల్ ఖరారు చేసిన మేకర్స్ గ్లింప్స్‌ని రిలీజ్ చేశారు. ప్రముఖ నటుడు. రచయిత తనికెళ్ల భరణి ఈ గ్లింప్స్‌ని లాంచ్ చేశారు. గ్లింప్స్ ఈవెంట్‌లో యాక్టర్ తనికెళ్లభరణి మాట్లాడుతూ, సినిమా పరిశ్రమలో శివాజీ రాజా ఆత్మబంధువు లాంటి వ్యక్తి. తనతో ఎన్నో యేళ్ల అనుబంధం వుంది. 'జీరో' గ్లింప్స్ చూశాను. చాలాబావుంది. సినిమాహీరోకి కావాల్సిన కసి విజయ్ రాజాలో కనిపించింది. మంచి కంటెంట్ వున్న సినిమా ఇది. డైరెక్టర్ చాలా ఎమోషనల్ తీశారు. నిర్మాతలు చాలా పాషన్‌తో ఈ సినిమా నిర్మించారు. వారికి తప్పకుండా అందరి ఆశీస్సులు ఉంటాయి. శివాజీ రాజాని ఎలా ఆదరించారో, నన్ను ఎలా గౌరవించారో.. విజయ్‌రాజాని కూడా అలానే ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను. తండ్రిలానేమంచి పేరు సంపాదించుకోవాలని ఆశిస్తున్నాను. ఈ సినిమాని అందరూ ఆదరించాలని కోరుకుంటున్నాను అన్నారు. యాక్టర్ శివాజీ రాజా మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. భరణి అన్నయ్యతో నాకు ఎంతో అనుబంధం వుంది. ఆయనకి డాక్టరేట్ రావడం చాలా ఆనందంగా వుంది.ఈ సందర్భంగా వారికి అభినందనలు. 'జీరో' గ్లింప్స్ నాకు చాలా నచ్చింది. ఈ సినిమా నిర్మాతలకు సినిమా అంటే చాలా ఫ్యాషన్. డైరెక్టర్‌గా అద్భుతంగా సినిమాని తీశారు. సాయి కార్తీక్ చాలా మంచి పాటలు ఇచ్చారు. సినిమా చాలా బావొచ్చింది. ప్రేక్షకులందరూ మా అబ్బాయిని ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను. థాంక్‌యూఅన్నారు. హీరో విజయ్ రాజా మాట్లాడుతూ.. ఈ ఈవెంట్‌కి వచ్చి మాకు సపోర్ట్ చేసిన తనికెళ్ల భరణికి థాంక్ యూసోమచ్. నన్ను చిన్నప్పటి నుంచి సపోర్ట్ చేసిన అమ్మానాన్నలకు థాంక్ యూ. సాయి కార్తీక్ అద్భుతమైన ఆల్బం ఇచ్చారు. దర్శక నిర్మాతలకు థాంక్. ఈ సినిమా కోసం అందరం చాలా కష్టపడ్డాం. తప్పకుండా ఈ సినిమా మీ అందరినీ అలరిస్తుందనే నమ్మకం వుంది అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ సాయి కార్తీక్



మాట్లాడుతూ, నిర్మాతలు చాలా ఫ్యాషన్‌తో ఈసినిమాచేశారు. విజయ్ సూపర్‌గా పెర్మార్మ్ చేశారు. ఒక అథ్లెట్ ఎదుర్కొనే సవాళ్లని చాలా అద్భుతంగా చూపించారు. ఈ సినిమా పెద్దహిట్ కావాలని కోరుకుంటున్నాను. డైరెక్టర్ లక్ష్మినారాయణ. సి.. మన స్పోర్ట్స్‌లో వుండే పాజిటివ్స్, నెగిటివ్స్‌ని బేస్ చేసుకొని ఫ్యామిలీ ఎమోషన్స్, లవ్, స్పోర్ట్స్ డ్రామాగా ఈ సినిమాని తీశాం. పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమా చేసే అవకాశం ఇచ్చిన నిర్మాతలు, హీరో విజయ్ రాజాకి థాంక్‌యూ. ఈసినిమా తప్పకుండా అందరికీ నచ్చుతుంది అన్నారు. నిర్మాత ఆర్.శ్రీను మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఇది మాప్రొడక్షన్ నంబర్.2. విజయ్ రాజా ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు. షూలేకుండా పరిగేత్తేవారు. ఆయన కష్టం చూస్తే చాలా ఎమోషనల్‌గా కనిపించింది. సినిమా తప్పకుండా అందరికీ కనెక్ట్ అవుతుంది' అన్నారు. నిర్మాత ఆర్.లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ. ఈ సినిమాలో అందరికీ కనెక్ట్ అయ్యే ఇంట్రస్టింగ్ పాయింట్‌వుంది. మనం అందరం ఏదోఒక స్పోర్ట్ ఆడే వుంటాం.

# 'జై జవాన్' ట్రైలర్

సంతోష్ కల్వచెర్ల కథానాయకుడిగా పావని రామిశెట్టి కథానాయికగా ప్రముఖ నటుడు తనికెళ్ల భరణి, సత్యప్రకాస్, నాగినీడు, విజయ్ రంగరాజు, అప్పాజీ అంబరీష్, బిహెచ్ఇఎల్ ప్రసాద్, బలగం సంజయ్, బాల పరంసార్, సంజన చౌదరి ముఖ్యతారలుగా రూపొందిన ఇండిపెండెంట్ ఫిల్మ్ 'జై జవాన్'. నాగరబాబు పోటు దర్శకత్వంలో కేవస్ క్రియేషన్స్ పతాకంపై ఈశ్వరి కుమారి సమర్పణలో సందిరెడ్డి శ్రీనివాస్‌రావు, పోసం మధుసూదర్ రెడ్డి, పోటు వెంకటేశ్వర్లు ఈ చిత్రాన్ని నిర్మించారు. దేశభక్తి నేపథ్యంలో దేశ సరిహద్దుకు రక్షణగా నిలుస్తున్న సైనికుడి గొప్పదనాన్ని తెలియజేసే కథాంశంతో రూపొందిన ఈ చిత్రం కాన్సెప్ట్ నచ్చి ఈ చిత్ర ట్రైలర్‌ను ఇండిపెండెన్స్ డే సందర్భంగా ప్రముఖ దర్శకుడు గోపీచంద్ మలినేని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చిత్రం కాన్సెప్ట్ తనకు నచ్చిందని, ట్రయిలర్ చూస్తుంటే దేశభక్తి నేపథ్యంలో రూపొందిన గొప్ప చిత్రంలా ఈ సినిమా వుండబోతుందని, ఇలాంటి ఇండిపెండెట్ ఫిల్మ్ విజయం సాధించాలని, ఈ సినిమా ద్వారా ఈ టీమ్ అందరికీ మంచి పేరును తీసుకురావాలని ఆయన విషెస్ అందజేశారు. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ 'దేశభక్తి నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రంలో సైనికుడి గొప్పతనం గురించి తెలియజేశాం. సంతోష్ కల్వచెర్ల హీరోగా చక్కని ప్రతిబను కనపరిచాడు. ఆయనకు హీరోగా మంచి భవిష్యత్ వుంది. మా ట్రైలర్‌ను ఆవిష్కరించి, మాకు విషెష్ అందజేసిన గోపీచంద్ మలినేనికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఫైట్ మాస్టర్స్‌రామ్ లక్ష్మణ్‌లు కూడా పాల్గొన్నారు. ఇక ఈ ట్రైలర్ చూస్తుంటే దేశభక్తి వున్న ప్రతి ఒక్కరిని ఆలోచింపజేసే విధంగా, సైనికుడు ఈ దేశంకోసం తమ జీవితాలను ఎలాత్యాగం చేస్తున్నారో కళ్లకు కట్టినట్లు చూపించారు. ప్రాణం తీసి ఆయుధాలంటే భయంలేదు. చావుకోరే శత్రులుంటే కోపం రాదు అంటూ తనికెళ్ల భరణి చెప్పిన సంభాషణ .. జన్మనిచ్చిన తల్లిదండ్రుల రుణాన్ని, జీవితానిచ్చిన మాతృభూమి రుణాన్ని తీర్చుకునేదిఒక జవాను మాత్రమే అని సాయికుమార్ చెప్పిన డైలాగులు వింటుంటే గూస్‌బంప్స్ వచ్చే విధంగా వున్నాయి.ఇండిపెండెన్స్ డే సందర్భంగా విడుదల చేసిన ఈ ట్రైలర్ అందర్ని ఆకట్టుకుంటుంది.



# 'పరాక్రమం' ట్రైలర్ రిలీజ్ ఈవెంట్

బిఎస్‌కె మెయిన్ స్ట్రీమ్ పతాకంపై బండి సరోజ్ కుమార్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'పరాక్రమం'. శృతి సమన్వి, నాగలక్ష్మి, మోహన్ సేనాపతి, నిఖిల్ గోపు, అనిల్‌కుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా సెన్సార్ నుంచి యు/ఎ సర్టిఫికేషన్ పొందింది. ఈ నెల 22న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. ఈ రోజు 'పరాక్రమం' సినిమా ట్రైలర్ రిలీజ్ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో సందీప్ కిషన్, నిర్మాత ఎస్‌కేఎన్ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సరోజ్ మాట్లాడుతూ, 'పరాక్రమం' ట్రైలర్ లాంచ్‌కు వచ్చిన నా మిత్రుడు ప్రొడ్యూసర్ ఎస్‌కేఎన్, హీరో సందీప్ కిషన్‌కు థాంక్స్ చెబుతున్నా. ప్రతి కామన్ మ్యాన్‌కు కనెక్ట్ అయ్యే సినిమా. ఈ పోస్టర్లలో మీకు సత్తిబాబు, లోవరాజు అనే రెండు క్యారెక్టర్స్ కనిపిస్తున్నాయి. లోవరాజు తండ్రి సత్తిబాబు ప్రతి ఒక్కరిలో సత్తిబాబు ఉంటారు. లోవరాజు తండ్రి సత్తిబాబు. ప్రతి ఒక్కరిలో సత్తిబాబు ఉంటాడు. సత్తిబాబు నుంచి లోవరాజు జరిగే ట్రాన్స్‌ఫర్మేషన్ ఈ సినిమా. కామన్ మ్యాన్‌లా బతకడంకష్టం. మీ లైఫ్‌లో హీరోలు ఉంటారు విలన్స్ ఉంటారు. ఎన్నో భావోద్వేగాలు ఉంటాయి. అవన్నీ మిమ్మల్ని మీరు తెరపై చూసుకున్నట్లు పరాక్రమం సినిమా ఉంటుంది. నేను అభిమానించే చిరంజీవి పుట్టినరోజు 'పరాక్రమం' రిలీజ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. చిరంజీవిని చిరంజీవి అనే పిలుస్తా. ఆయనకు భారతరత్న కూడా చిన్నదే అనేది నా అభిప్రాయం. చిరంజీవి అంటే శిఖరం. ఆయన హీరోగా నాలాంటి ఎంతో మందిని ఇన్స్‌ఫైర్ చేశారు అన్నారు. హీరో సందీప్‌కిషన్ మాట్లాడుతూ, బండిసరోజ్ కుమార్ చాలా జెన్యూస్ ఫిలింమేకర్. ఆయన వ్యక్తిత్వం కూడా అలాగే ఉంటుంది. ఆయన సినిమా ఈవెంట్స్ రొటిన్‌గా వుండవు. నేను చెన్నైలో పొర్కాలం అనే సినిమా చూసి ఎవరీ దర్శకుడు అనుకుని ఆశ్చర్యపోయా. ఆయన బండి సరోజ్‌కుమార్. ఆ తర్వాత ఆయనను ఫేస్‌బుక్‌లో వెతికి మరీ టచ్‌లోకి వెళ్లా. మనం ఇండస్ట్రీలోకి గెలవడానికే రాము. ఇదొక ప్రయాణం. ప్రేక్షకుల అభిమానం పొందడానికి ప్రయత్నిస్తుంటా. బండిసరోజ్‌కుమార్ అలాంటి జర్నీ చేస్తున్నారు.ఆయన సినిమాలు యూట్యూబ్‌లో చూసి నేను డబ్బులు పంపించాం. నాకు తెలిసిన వారితో పంపించాం. నేను లౌక్యానికి లొంగుతాను. బండి సరోజ్ కుమార్ లొంగడు. స్వచ్ఛంగా సినిమాలు చేస్తుంటాడు. పరాక్రమం ఒక జెన్యూన్ ఫిల్మ్. ఈసినిమా మీాదరణపొందాలి. ఆయనకు ఆయన సినిమాలకు సపోర్ట్ చేసేందుకు నేనెప్పుడూ సిద్ధంగా ఉంటాను అన్నారు. నిర్మాత ఎస్‌కేఎన్ మాట్లాడుతూ, బండి సరోజ్‌కుమార్ డైరెక్టర్ నటుడిగానాకుఇష్టం. ఆయన టాలెంటెడ్ ఫిలిం మేకర్. బండి సరోజ్‌కుమార్ మాంగల్యం వంటి సినిమాలు చూసి



నేనూ డబ్బులు పంపాను. పరాక్రమం సినిమా మన మెగాస్టార్ చిరంజీవి బర్త్‌డే ఆగస్టు 22న రిలీజ్ అవుతుంది. ఈ సినిమాకు నా వంతు సపోర్ట్ ఎప్పుడూ ఉంటుంది. పరాక్రమం సినిమా బ్లాక్ బస్టర్ అయినా, సూపర్ హిట్‌అయినా, యావరేజ్ అయినా నేను బండిసరోజ్‌కుమార్‌తో సినిమా ప్రొడ్యూస్ చేయబోతున్నా. ఎందుకంటే నాకు ప్రతిభ గలకొత్తవారితో పనిచయడం ఇష్టం. ఆయన లాంటి ప్రతిభావంతులు ఇండస్ట్రీలో ఎదగాలి. పరాక్రమం వంటి చిత్రాలు ఆదరణ పొందితేనే ఇండస్ట్రీ బాగుంటుంది. థియేటర్స్ సర్వైవ్ అవుతాయి. ఈ సినిమా మంచి సక్సెస్ కావాలని కోరుకున్నా అన్నారు.ఈ కార్యక్రమంలలో పరాక్రమం చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

16-8pg5f.qxd:16-8pg5f.qxd 01/01/01 8:08 AM Page 1






గురువారం శ్రీనగర్‌లోని లాల్‌చౌక్ వద్ద స్వాతంత్ర్య సంబరాల్లో ఓ యువకుడు



ఎర్రకోటవద్ద ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ



ఎర్రకోటవద్ద జరిగిన స్వాతంత్ర్య సంబరాల్లో భద్రతా దళాల ప్రదర్శన

# కోల్‌కతా ఆర్జీకార్ ఆసుపత్రిలో విధ్వంసం

## ఘటనల్లో తొమ్మిదిమంది అరెస్టు

## ట్రైనీ వైద్యురాలి హత్యాచారం కేసు

## లాఠీఛార్జీలో 15 మందికి గాయాలు



**కోల్‌కత్తా, ఆగస్టు 15:** ఆర్జీకార్ ఆసుపత్రి వైద్యకళాశాలలో గురువారం ఉదయనే నిరసన ప్రదర్శనలకు దిగిన చోట అల్లర్లు జరిగి విధ్వంసానికి పాల్పడటంతో పోలీసులు తొమ్మిది మందిని అరెస్టుచేసారు. ట్రైనీ వైద్యురాలు దారుణ హత్యాకాండపై జరుగుతున్న దర్యాప్తుకు సంబంధించి కోల్‌కత్తా, దేశంలోని అనేకప్రాంతాల్లో నిరసనలు వెల్లువెత్తాయి. బుధవారం రాత్రి 11 గంటల నుంచి ప్రారంభం అయిన ఈప్రదర్శనలు రాను రాను ఘర్షణలతో మునిగిపోయాయి. కొందరు వ్యక్తులు ఆసుపత్రిలోకి ప్రవేశించి దాడులకు దిగారు. వాహనాలపై దాడికి దిగారు. ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించారు. దీనితో రంగంలోకి దిగిన పోలీసులు లాఠీ ఛార్జిచేసి భాష్పవాయు గోళాలు వదిలారు. కోల్‌కత్తా పోలీసుల్లో 15 మందికూడా గాయాలయ్యాయి. గురువారం ఉదయం పోలీసులు కొందరి ఫోటోలు విడుదల చేసి వారి సమాచారం ఇవ్వాలని వీరంతా ఆసుపత్రుల్లో విధ్వంసానికి కారకులని సోషల్ మీడియాలో కూడా షేర్‌చేసారు. అందులోనూ అనుమానితుల ముఖాలను ఎర్రటి గీతతో వలయం చుట్టిమరీ వదిలారు. ఆతర్వాత వీరిని అరెస్టులు చేస్తున్నట్లు కూడా ప్రకటించారు. అయితే తొమ్మిది మంది వివరాలను మాత్రమే పోలీసులు విడుదలచేయలేదు. డాక్టర్ అనుభవ్ మొండల్ తనను కూడా పోలీసులు ఫోటోతీసి ప్రచారంచేసారని వాపోయాడు. ఆర్జీకార్ వైద్య కళాశాల ఆసుపత్రిలో జరిగిననిరసనల్లో తాను కూడా పాల్గొన్నట్లు తెలిపాడు.

మా నిరసనలు కొనసాగుతూ మరింత ఉధృతం అయ్యాయని, ఎవరు మాలో భయాలు కలిగించాలని చూసినా వారేమి చేయలేరని ఎట్టి పరిస్థితుల్లోను మాకు న్యాయం జరగాల్సిందేనని అన్నారు. నిష్పాక్షిక విచారణ కోర్టు పర్యవేక్షణలో ఈ ప్రక్రియజరగాలని, ఒక జస్టిస్ ఆధ్వర్యంలో సాగించాలనిమోండల్ తెలిపారు. ఆందోళన చెందాల్సినపనిలేదని, అభూతకల్పనలు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎలాంటి హాని జరగలేదని పోలీసులుహెచ్చరించారు. నేరం జరిగినప్రాంతం సెమినార్ గది అని ఎవ్వరూ టచ్‌చేసేందుకు వీలులేదని, ఎలాంటి పుకార్లనుప్రచారంచేయవద్దని, న్యాయపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. బెంగాల్ గవర్నర్ సివి ఆనందబోస్ కూడా గురువారం ఆసుపత్రిని సందర్శించి వైద్యులకు పూర్తి భరోసా ఇచ్చారు. వైద్యులకు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. వైద్యులు తాము భయాందోళనల్లో ఉన్నట్లు భావిస్తున్నారని, వారి ఆందోళనలకు అర్థం ఉందని గవర్నర్ అన్నారు నేను మీతో ఉన్నాను. మనం కలిసి పోరాడదాం. ఎలాంటి విధ్వంసక చర్యలు వద్దు. సానుకూల దృక్పథంతో ముందుకువెళతామని గవర్నర్ వైద్యులకు సూచించారు.

ఇదిలా ఉంటే దర్యాప్తుచేపట్టిన సిబిఐ అధికారుల బృందం మృతిచెందిన వైద్యురాలి కుటుంబ సభ్యులను కలిసింది. ట్రైనీ డాక్టర్ మృతదేహం గత శుక్రవారం గుర్తించామని, శవపరీక్షలో ఆమె మృతి తెల్లవారుఝామున మూడునుంచి ఐదు గంటలమధ్యలో జరిగిందని భావిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఆమె శరీరంపై అనేక గాయాలున్నాయని, మరణానికి ముందు ఆమెను అనేకరకాలుగా హింసించినట్లు తెలుస్తోందన్నారు. సంజయ్‌రాయ్ అనే సివిక్ వలంటీర్‌ను అరెస్టుచేసినట్లు తెలిపారు.ప్రస్తుతం ఆతడు మా కస్టడీలోనే ఉన్నట్లు సిబిఐ అధికారులు ఆకుటుంబానికి తెలిపారు. అలాగే ట్రైనీ డాక్టర్ తల్లితండ్రులు తమ కుమార్తె మృతదేహంలో 150 మిల్లీగ్రాముల సెమెన్ లభించిందని దీన్నిబట్టిచూస్తే ఆమె సామూహిక అత్యాచారానికి గురయినట్లు తెలుస్తోందన్నారు.

ఇప్పటివరకూ ఇతర నిందితులెవ్వరినీ అరెస్టు చేయలేదని హైకోర్టుకు కూడా స్పష్టంచేయడం వల్లనే సిబిఐ దర్యాప్తునకు ఆదేశించారని వారు అధికారులకు తెలిపారు. తమ కుమార్తె మరణంలో కేవలం ఒక్కరి ప్రమేయం మాత్రమే కాదని, సామూహికంగానే ఈ ఘాతుకానికి పాల్పడినట్లు అనుమానం ఉందని వారు హైకోర్టుకు, సిబిఐకి కూడా తెలిపారు.




# 14000 మంది చిన్నారులతో జాతీయ గీతాలాపన

## గిన్నిస్ కెక్కిన గ్రామీ విజేత !

**న్యూఢిల్లీ, ఆగస్టు 15 :** గ్రామ అవార్డు విజేత రిక్కీ కేజ్ నిర్వహించిన జాతీయ గీతాలాపన గిన్నిస్ వరల్డ్ రికార్డుల్లో చోటు దక్కించుకుంది. తన గానంతో ప్రపంచ వ్యాప్తంగా పేరు పొందిన భారతీయ సంగీత దర్శకుడు, గ్రామీ విజేత రిక్కీ కేజ్ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అద్భుతమైన వీడియోను రూపొందించారు. ప్రముఖ సంగీతకారుల సహకారంతో మన జాతీయగీతాన్ని వైవిధ్యభరితంగా ఆలపించారు. బ్రిటష్ ఆర్కెస్ట్రా 14 వేలమంది ఆదివాసీ చిన్నారులతో రూపొందిన ఈ గీతాలాపన.. గిన్నిస్ వరల్డ్ రికార్డుల్లో చోటు దక్కించుకోవడం విశేషం. ఈ వీడియోను రిక్కీ కేజ్ తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశారు.

పండిత్ హరిప్రసాద్ చౌరాసియా, రాకాశ్ చౌరాసియా, రాహుల్ శర్మ, అమన్, అయాన్ అలి బంగాశ్, జయంతి కుమరేశ్, షేక్ మహబూమ్, సలీషాబీ మహబూబ్ వంటి ప్రముఖ క్లాసికల్ మ్యూజిషియన్లు తమ వాయి ద్యాలతో జాతీయ గీతాన్ని ప్రత్యేకంగా పలికించారు .వీరితోబాటు యూకేలోని రాయల్ వాయిద్యాలతో జాతీయ గీతాన్ని ప్రత్యేకంగా పలికించారు. వీరితో పాటు యూకేలోని రాయన్ ఫిల్మ్‌హార్మోనిక్ ఆర్కెస్ట్రాకు చెందిన 100 మంది సభ్యుల బృందం కూడా ఈ గీతాలాపనలో పాల్గొంది. కలింగ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్‌కు చెందిన 14 వేల మంది ఆదివాసీ చిన్నారులు భారతదేశ చిత్ర పటం ఆకృతిలో, భారత్ ఆంగ్ల, హిందీ అక్షరక్రమంలో నిల్చొని జాతీయ గీతాన్ని ఆలంపించారు. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

ఈ సందర్భంగా రిక్కీ కేజ్ మాట్లాడుతూ.. చిన్న వయసులో నేను విన్న తొలి మ్యూజిక్ మన జాతీయగీతమే. అత్యుత్తమ శాస్త్రీయ సంగీత కారులను ఒక వేదికపైకి తీసుకొచ్చి ఇలా జాతీయగీతాన్ని ఆలపించడం చాలా అద్భుతంగా వుంది. అని ఆనందం వ్యక్తం చేశారు. వీఆర్ ఫిల్మ్‌మేకర్ సాయిరామ్ సాగిరాజు, కొంతమంది డెవలపర్లతో కలిసి రిక్కీ ఇలా వర్చువల్ రియాల్టీ వెర్షన్ ప్రాజెక్ట్ రూపొందించారు. ఆయన గతంలోనూ ఇలాంటి వైవిధ్యభరిత ప్రదర్శనలు ఇచ్చారు. 2023లో లండన్‌లోని అబే రోడ్ స్టూడియోస్ వద్ద అతి పెద్ద సింఫనీ ఆర్కెస్ట్రాతో జాతీయ గీతాన్నిఆలపించారు.



# ఇక రైళ్లలో కొత్తరకం దుప్పట్లు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 15 :** మరింత సౌకర్యవంతంగా ఉండేలా అత్యంత మృదువైన దుప్పట్లను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని రైల్వేశాఖ నిర్ణయించింది. మరింత సౌకర్యవంతంగా ఉండేలా అత్యంత మృదువైన దుప్పట్లను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకు రావాలని నిర్ణయించింది. ఎక్కువకాలం మన్నడంతో పాటు ప్రయాణికులు వీటిని కప్పుకొంటే మెరుగ్గా శ్వాస తీసుకునే వీలుంటుంది. భారత ప్రమాణాల సంస్థతో కలిసి విస్తృత పరిశోధన చేసి, ప్రపంచ ప్రఖ్యాత బ్రాండ్లతో సంప్రదించి వీటిని రూపొందించారు. ఆతిథ్య పరిశ్రమతో సమానంగా తాజా అనుభూతి కలిగేలా చూడడం ఈ ప్రయత్నం ఉద్దేశమని ఉత్తర రైల్వే తెలిపింది. రాంచీ రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో వీటిని ప్రవేశపెట్టారు. ప్రయాణికుల అభిప్రాయాలు తీసుకున్న తర్వాత మిగిలిన రైళ్లకుకు అందుబాటులోకి తెస్తారు.

# గాజాపై ఇజ్రాయెల్ యుద్ధం మిగిల్చిన విషాదం



## 40 వేలు దాటిన మరణాలు

**జెరూసలేం, ఆగస్టు 15:** ఇజ్రాయెల్-హమాస్ మధ్య కొనసాగుతున్న యుద్ధం.. గాజాలో వేల మంది కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపుతోంది. ఓవైపు కాల్పుల విరమణకు ప్రయత్నాలు జరుగుతున్నా.. దాడుల తీవ్రత మాత్రం ఆగడం లేదు. తాజాగా మరణాల సంఖ్య 40 వేలు దాటినట్లు గాజా ఆరోగ్య విభాగం వెల్లడించింది. అందులో ఎంతమంది మిలిటెంట్లు ఉన్నారనే విషయం చెప్పనప్పటికీ.. చిన్నారులు, మహిళలు అధికంగా చనిపోతున్నట్లు సమాచారం. బర్త్ సర్టిఫికేట్ తెచ్చేలోగా, గాజాపై ఇజ్రాయెల్ చేస్తున్న వరుస దాడులతో వేల మంది పాలస్తీనియన్ల ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ క్రమంలో ఇటీవల వెలుగుచూసిన ఓ ఘటన తీవ్రంగా కలచివేస్తోంది. పుట్టిన నాలుగు రోజులకే కవల పిల్లలను కోల్పోయిన ఓ తండ్రి పడుతున్న వేదన వర్ణనాతీతం.

చిన్నారుల బర్త్ సర్టిఫికేట్ తెచ్చేందుకు వెళ్లిన అతడు.. తిరిగి ఆశ్రయం పొందుతున్న శిబిరానికి వచ్చేసరికి కవలలతోపాటు భార్య కూడా ఇజ్రాయెల్ సైన్యం దాడుల్లో కన్నుమూయడం కంటతడి పెట్టిస్తోంది. ఇదొక్కటే కాదు.. సైనిక దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన చిన్నారులను చేతుల్లో పట్టుకొని తల్లిదండ్రులు మోసుకెళ్తున్న ఘటనలు నిత్యకృత్యంగా మారాయి. తీవ్ర గాయా లతో వందలాది చిన్నారులు ఆస్పత్రుల్లో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నారు. మరోవైపు ఇజ్రాయెల్ సైన్యం దాడులతో గాజా నగరాలు నామరూపాలు లేకుండా పోయాయి. లక్షల మంది ఇప్పటికే నిరాశ్రయులయ్యారు. తాత్కాలిక శిబిరాల్లో తలదాచుకుంటున్నారు. ఔషధాలు, ఆహారం, మంచినీటి కొరత తీవ్రంగా వేధిస్తోంది. పారిశుద్ధ్యంతో ఇతర వ్యవస్థలన్నీ కుప్పకూలిపోవడంతో అక్కడి వారిని వ్యాధుల భయం వెంటాడుతోంది. పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న వారిపైనా ఇజ్రాయెల్ దాడులు జరుపుతుండడంతో సామాన్య పౌరుల మరణాలు అధికంగా ఉంటున్నాయి.

గతేడాది అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ మెరుపు దాడి చేయడం భీకర యుద్ధానికి దారితీసింది. ఆ ఘటనలో 1200 మంది ఇజ్రాయెల్ పౌరులను హతమార్చిన హమాస్ మిలిటెంట్లు.. మరో 250 మందిని బందీలుగా చేసుకున్నారు. వీరిలో 100 మందిని చర్చల క్రమంలో వదిలిపెట్టగా.. మరో 110 మంది అక్కడే ఉండిపోయినట్లు అంచనా. బందీలుగా ఉన్న వారిలో కొందరు ఇప్పటికే ప్రాణాలు కోల్పోయారు. ఇలా పది నెలలుగా వైమానిక, క్షిపణి దాడులతో గాజా దద్దరిల్లుతూనే ఉంది.



# ఒడిశాలో మహిళలకు 'సుభద్ర యోజన'

## పథకం కింద యేటా రూ. 50,000

**భువనేశ్వర్, ఆగస్టు 15:** స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా ఒడిశా ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝీ మహిళలు, రైతులకు తీపికబురు అందించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భువనేశ్వర్‌లో గురువారం జాతీయ జెండాను ఎగరవేసిన తర్వాత మాఝీ రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. స్వాతంత్ర్య సమరయోధుల నిస్వార్థ పోరాటం, సేవల ఫలితంగానే మనకు 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం లభించిందని చెప్పారు. ఆపై స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నామని అన్నారు. స్వతంత్రం కోసం ఎంతోమంది తమ ప్రాణాలను అర్పించడంతో పాలు సమున్నత త్యాగ ఫలితమే ఇవాళ మనం వాటి తాలూకూ ఫలాలను అనుభవిస్తున్నామని చెప్పారు. స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని సుభద్ర యోజనను ప్రారంభిస్తున్నామని వెల్లడించారు.

ఈ పథకం కింద మహిళలందరికీ యేటా రూ. 50,000 అందచేస్తామని తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీ సెప్టెంబరు 17న ఈ ప్రథకాన్ని ప్రారంభిస్తారని మోహన్ చరణ్‌మాఝీ చెప్పారు. ఇక ఒడిశా రైతులకు వరి పంటకు దేశంలోనే అత్యధికంగా క్వింటాల్‌కు రూ. 3100 చెల్లిస్తామని ఆయన వెల్లడించారు. రైతులు, మహిళల మేలు కోసం స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా తీపికబురు అందిస్తున్నామని సిఎం మోహన్‌చరణ్ మాఝీ తెలిపారు.

# ఒకే కుటుంబంలో ఐదుహత్యలు

## అక్రమసంబంధమే ఘాతుకానికి కారణం!

**భాగల్పూర్(బీహార్), ఆగస్టు 15:** ప్రభుత్వం కేటాయించిన క్వార్టర్స్‌లో నివసిస్తున్న ఒక పోలీస్ కుటుంబంలో దారుణ హత్యలు బీహార్ లోని భాగల్పూర్‌లో సంచలనం రేపాయి. కానిస్టేబుల్ పంకజ్ కుటుంబంలో ఆమె భార్య, ఇద్దరు పిల్లలు, అత్తతోపాటు చివరికు ఆతడు కూడా ఆత్మహత్యచేసుకుని చనిపోవడం ప్రకంపనలు రేకెత్తించింది. ప్రతిరోజు పాలుపోసే మిల్క్‌మాన్ వచ్చి తలుపులు తట్టినా ఎవ్వరూ స్పందించకపోవడంతో అనుమానం వచ్చిన ఇరుగుపొరుగు క్వార్టర్ల నివాసితులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి తలుపులు బలవంతంగా తెరిచిచూసేసరికి ఇంట్లో కానిస్టేబుల్ రీతు, ఆమె ఇద్దరు పిల్లలు, అత్త కూడా విగతజీవులై పడి ఉన్నారు. బయట వరండాలో నీతు భర్త పంకజ్ ఉచ్చుకు వేలాడుతూ కనిపించాడు. ఇంట్లో సోదాలుచేసిన పోలీసులకు పంకజ్ ఆత్మహత్యకు గల కారణా లను కూడా వివరిస్తూ లేఖరాసాడు.

కానిస్టేబుల్ నీతు అక్రమ సంబంధం కొనసాగిస్తోందని ఈ కారణంగానే ఇద్దరిమధ్య వివాదాలు నడుస్తు న్నట్లు వివరించాడు. అయితే ఈలేఖలో ఉన్న వాస్తవాలను నిర్ధారించాల్సి ఉందని తేలింది. ఈ హత్యోదంతంలో నీతుపాత్ర ఎంతవరకూఉంది. పంకజ్ ఈ హత్యలు మొత్తం చేశాడా అన్నది తేల్చాల్సి ఉంది. నీతు భర్తతో గొడవల కారణంగా తన అత్త, పిల్లలను హత్య చేసిందా? లేక భర్త పంకజ్ మొత్తం ఈ హత్యలు చేసి ఆత్మహత్యకు పాల్పడ్డాడా అన్న కోణంలో కూడా దర్యాప్తుచేస్తామని పోలీసులు తెలిపారు. ఇంటికి పక్కనే ఉన్న క్వార్టర్లలో ఈ హత్యోదంతం ఎవ రికీ కనీసం అరుపులు కూడా వినిపించక పోవడం పట్ల ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు.

ఇంట్లోనే రక్తంతో ఉన్న ఒక కత్తిని కూడా పోలీసులు స్వాధీనంచేసుకున్నారు. ఈ హత్యల్లో మూడో వ్యక్తి అంటే బయటి వ్యక్తుల ప్రమేయం ఉందా అన్నదానిపైనా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. డిఐజి ఆధ్వర్యంలో ఒక ఫోరెన్సిక్ టీమ్ ఆప్రాంతానికి వచ్చి దర్యాప్తుప్రారంభించింది. జాగిలాలను కూడా రప్పించారు. నీతు మొబైల్ ఫోన్ డేటానువిశ్లేషిస్తున్నారు.

# రాజకీయాల్లోకి వస్తానని కలలో కూడా ఊహించలేదు..

## ఎంపి కంగనారనౌత్

**సిమ్లా, ఆగస్టు 15:** ప్రముఖ బాలివుడ్‌నటి కంగనా రనౌత్ పార్లమెంటు ఎన్నికల్లో లోక్‌సభ ఎంపిగా గెలుపొందిన సంగతి తెలిసిందే. హిమాచల్‌ప్రదేశ్‌లోని మండి లోక్‌సభ నియోజకవర్గంనుంచి ఆమె బిజెపి తరపున పోటీచేసి విజయం సాధించారు. మరోవైపు ఆమెప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడంతో నటనకు ఫుల్‌స్టాప్ పెట్టేస్తారనే ప్రచారం పెద్ద ఎత్తున సాగుతోంది. ఈపుకార్లపై కంగన తొలిసారి స్పందించారు. తాను నటిగా కొనసాగాలా వద్దా అనేది సినీ ప్రేక్షకుల నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని కంగన తెలిపారు. రాజకీయాల్లోకి వస్తానని తాను కలలోకూడా ఊహించలేదని, కానీ ప్రజలు తనను గెలిపించి పార్లమెంటుకు పంపాం న్నారు. తాను ఏ పార్టీనుంచి పోటీచేసాననే విషయం పక్కనపెడితే తాను ఎన్నికల్లో పోటీచేయాలనిమాత్రంప్రజలు బలంగా కోరుకున్నారని అన్నారు. తన కొత్తచిత్రం ఎమర్జెన్సీ విజయం సాధిస్తే తాను ఇండస్ట్రీలో కొనసాగుతానని కంగనా తెలిపారు. రాజకీయాల్లో తన అవసరం ఎక్కువగా ఉందని అనిపిస్తే రాజకీయాల్లో కొనసాగుతానని చెప్పారు.

# ఇజ్రాయెల్‌పై వెనక్కితగ్గితే దేవుడి ఆగ్రహం తప్పదు!

## సంచలనం కలిగించిన ఇరాన్ సుప్రీం లీడర్ వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** తమ గడ్డపై హమాస్ రాజకీయ విభాగం చీఫ్ ఇస్మాయిల్ హనియేను హతమార్చిన ఇజ్రాయిల్‌పై దాడులు చేయకపోతే ఆ దేవుడుసైతం ఆగ్రహిస్తాడని ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతొల్లా ఖొమైనా చేసిన వ్యాఖ్యలు ఇపుడు రెండుదేశాలమధ్య మరింత ఉద్రిక్తతలను రేకెత్తించేవిగా ఉన్నాయి. ఇజ్రాయిలీ ఇంటెలిజెన్స్ ఆధ్వర్యంలోనే హనియే హత్యజరిగిందని ఇరాన్ ఇప్పటికీ ఆరోపిస్తోంది. అయితే అందుకు మూల్యం చెల్లించుకోకతప్పదని, సమయం చూసి తప్పకుండా ఇజ్రాయిల్ మూల్యం చెల్లించుకుంటుందని ఇరాన్ హెచ్చరికలుచేస్తూనే ఉంది. ఇప్పటికే అమెరికా, బ్రిటన్, ఇజ్రాయిల్ వంటి దేశాలు 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత ఇరాన్‌ను తక్కువగా అంచ నావేస్తున్నాయని, ఇరాన్



సామర్థ్యం చెప్పుకునే స్థితి ఇపుడు ఆసన్నం అయిందని ఖొమైనీ తమ దేశ ఆర్మీకి పిలుపు నిచ్చారు. హనియే హత్యతర్వాత ఇరాన్ వెంటనే స్పందించకుండా వేచిచూసే ధోరణిలో ఉంది. ఇరాన్ విదేశాంగశాఖ ఇందుకు సంబంధించి ఒక ప్రకటన విడుదలచేస్తూ పాశ్చాత్యదేశాలు ద్వంద్వ వైఖరినిఅనుసరిస్తున్నాయని ఆరోపించారు. ఇక ఇరాన్ కొత్త అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ ఖొమైనీ కఠినవైఖరితో ఏకీభవించారు. కొత్త అధ్యక్షుడు ఇప్పటివరకూ స్పందించకపోవడంపైనా కొంత అసంతృప్తితో ఉన్నారు.

# ఉచితాలకున్న సొమ్ములు పరిహారం చెల్లింపులకు లేవా?

## మహారాష్ట్ర సర్కారుపై సుప్రీం ఆగ్రహం

**న్యూఢిల్లీ,ఆగస్టు 15:** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చే ఉచిత హామీలు పంచేందుకు సొమ్ములు ఉంటాయి. అయితే పరిహారం చెల్లించేందుకు మాత్రం డబ్బులు లేవా అంటూ మహారాష్ట్ర సర్కారుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. మేం ఉత్తర్వులు ఇచ్చిన మూడు వారాల్లోపు బాధిత వ్యక్తికి పరిహారం మొత్తం చెల్లించకపోతే మహారాష్ట్రలో అమలుచేస్తున్న ఉచిత పథకాలన్నీ నిలిపివేసేలా ఉత్తర్వులు జారీచేస్తామని సుప్రీంకోర్టు హెచ్చరించింది. 60 ఏళ్లుగా బాధితుడికి డబ్బు చెల్లించపోవడంపై విస్మయం వ్యక్తంచేసింది. దేశ అత్యున్నత న్యాయస్థానంలోని జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ కెవి విశ్వనాథన్‌ల బెంచ్ ఈ వ్యాఖ్యలుచేసింది. వివరాల్లోకి వెళితే రక్షణశాఖ అవసరాలకోసం పూణెకు చెందిన ఒక వ్యక్తిభూమిని సేకరించింది. డిఆర్‌డీఒకు అనుబంధంగా ఆర్మమెంట్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్‌కు కేటాయించింది. ఈ సేకరణ జరిగి అరవై ఏళ్లు కావచ్చింది. అయితే భూసేకరణ నిబంధనల మేరకు జరగలేదని బాధితుడు ఆరోపిస్తున్నాడు. ఇప్పటికీ ప్రభుత్వం పరిహారం ఇవ్వలేదని చెప్పాడు. దీనిపై కోర్టును ఆశ్రయించగా వడ్డీతో కలిపి బాధితుడికిచెల్లించాలని కోర్టు గతంలోనే ఆదేశించింది. కోర్టు ఆదేశాలతో ప్రభుత్వం స్పందించి బాధితుడికి 37.42కోట్ల పరిహారం ఆఫర్‌చేసింది. అయితే పరిహారం ఇవ్వడంలో జరిగిన జాప్యం ప్రస్తావిస్తూ తమకు రూ.317 కోట్లు ఇవ్వాలని బాధితుడు డిమాండ్‌చేసాడు. ఇక్కడే ప్రభుత్వ పరంగా ప్రతిష్టంభన నెలకొంది. ప్రభుత్వం ఈ అంశాన్ని నిర్లక్ష్యంచేయడంతో బాధితుడు మరోమారు సుప్రీంకోర్టు మెట్లెక్కాడు. తాజాగా ఈ పిటిషన్ విచారించిన సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం, బాధితుడికి వెంటనే పరిహారం చెల్లించకపోతే మహారాష్ట్రలో ఉచిత పథకాలు నిలిపివేయాలంటూ ఆదేశాలిస్తామని హెచ్చరిం చింది. దీనితోమహారాష్ట్ర ప్రభుత్వం తరపున వాదనలు వినిపించిన లాయర్‌మూడు వారాల గడువు కోరారు. ఈ గడువు మంజూరుచేస్తూ తర్వాత కూడా పరిహారం చెల్లించకపోతే తీవ్రనిర్ణయం వెల్లడిస్తామని సుప్రీం బెంచ్ హెచ్చరించింది.

# తిరుమలయాత్ర భక్తులకు మధురానుభూతి కలిగించాలి

## - అంకితభావంతో భక్తులకు సేవలు: టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి

**తిరుమల,ఆగస్ట్ 15ప్రభాతవార్తప్రతినిధి:** మహానుభావుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని భక్తులకు అత్యంత అంకితభావంతో సేవలందించాలని, తిరుమల యాత్ర భక్తుల మనసులో ఒక మధురానుభూతిని మిగిల్చే విధంగా విధులు నిర్వహించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అన్నారు. టిటిడి ఉద్యోగులందరూ స్వాతంత్య్రసమర యోధుల బాటలో పయనిస్తూ సమన్వయంతో, అత్యంత అంకితభావంతో భక్తులకు సేవలందిస్తామని ప్రతిజ్ఞ చేయాలన్నారు. తద్వారా యాత్రికులు మరపురాని తిరుమలతీర్థయాత్ర అనుభవంతో వారిఇళ్ళకు తిరిగివెళతారని చెప్పారు. 78వ స్వాతంత్య్రదినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం తిరుమలలోని గోకులం అతిథిగృహంలో అదనపు ఇఒ వెంకయ్యచౌదరి జాతీయజెండాను ఎగురవేశారు. టిటిడి ఎస్ఇ2 సత్యనారాయణ, డిప్యూటీ ఇఒలు భాస్కర్, వెంకటయ్య, ఆశాజ్యోతి, విఎస్ఒలు నెట్టమ్ తులసీ వెంకటరామ్‌కుమార్, అల్లం సురేంద్ర,ఏవిఎస్ఒలు



సాయిగిరిధర్, మనోహర్‌లతో కలసి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఇఒ మాట్లాడుతూ మనదేశానికి స్వాతంత్య్రం కోసం ఎందరో మహానుభావులు తమ జీవితాలను అంకితం చేశారన్నారు. మన సనాతన హిందూ ధర్మం, పురాణాలు, వేదాలు మనకు నిస్వార్ధసేవ, త్యాగం,సత్యాన్ని బోధించాయన్నారు. ఆ మార్గంలోనే మన స్వాతంత్య్రసమరయోధులు స్వాతంత్య్రం సంపాదించారన్నారు. తిరుమలలో ప్రస్తుతం రోజుకు 85వేలమందికి తక్కువ లేకుండా భక్తులకు శ్రీవారి దర్శనం కల్పిస్తున్నామని, టిటిడి ఉద్యోగులు నాణ్యమైన అన్నప్రసాదాలు అందించడంతో బాటు క్యూలైన్లనిర్వహణ, ఇతర ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉంచడంలో 24గంటలూ ఉత్తమ సేవలందిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో భక్తులకు మరింత మెరుగైన సేవలందించి ,ప్రపంచవ్యాప్తంగా టిటిడి ఖ్యాతిని పెంపొందించే విధంగా, వివిధ ఆధ్యాత్మిక సంస్థలకు ఆదర్శప్రాయంగా నిలిచేందుకు బాధ్యతలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా టిటిడికి, భక్తులకు విశేష సేవలందిస్తున్న శ్రీవారిసేవకులు, టిటిడి సమాచారాన్ని ప్రపంచవ్యాప్తంగా ఎప్పటికప్పుడు భక్తులకు చేరవేయడంలో మీడియాప్రతినిధుల పాత్ర కీలకంగా ఉందని అభినందనలు తెలిపారు. అనంతరం అదనపు ఇఒ స్వయంగా ఎస్వీఉన్నతపాఠశాల విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.



# ఉత్సాహంగా స్వాతంత్ర్య వేడుకలు

## - ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ప్రభుత్వ శాఖల శకటాలు, స్టాళ్లు
## - ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**మంగళగిరి,ఆగస్టు 15,ప్రభాతవార్త :** గుంటూరు పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో రాష్ట్ర విద్య, ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని 78వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఆద్యంతం ఉత్సాహ భరితంగా సాగాయి. ఈ వేడుకలో వివిధ ప్రభుత్వ శాఖలు ప్రదర్శించిన శకటాలు, స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కూటమి ప్రభుత్వం చేపట్టబోయే వివిధ, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమా లను వివరిస్తూ ప్రదర్శనలు సాగాయి. రాష్ట్రప్రగతిని ప్రతిబింబించే విద్యాశాఖ, వ్యవసాయ, ఉద్యానశాఖ, 108,104, తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్, ఆరోగ్యశాఖ, ఎన్టీఆర్ గృహనిర్మాణ సంస్థ, మంగళగిరి-తాడేపల్లి మున్సిపాల్ కార్పొరేషన్, రవాణ, మహిళాభివృద్ధి-శిశుసంక్షేమ శాఖ,పంచాయితీ రాజ్-గ్రామీణాభివృద్ధి శాఖ, పారిశుద్యం, గుంటూరు నగర పాలక సంస్థ, మెప్మా, జల్ జీవన్ మిషన్, విపత్తు స్పందన, సేవల శాఖ, అగ్నిమాపక శకటాలు ప్రతిఒక్కరిని ఆకట్టుకున్నాయి. స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో గుంటూరులోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు .విజేతలుగా నిలిచిన వారికి మంత్రి నారా లోకేష్ బహుమతులు అందజేశారు. అంతకు ముందు తనవద్దకు వచ్చిన చిన్నారులను మంత్రి నారా లోకేష్ ఆప్యాయంగా పలకరించి ముద్దాడారు. సా వ్రతంత్య్ర దినోత్సవం సందర్భంగా జిల్లాకు చెందిన వివిధ ప్రభుత్వ శాఖలుఏర్పాటుచేసిన 12స్టాళ్ళను మంత్రి నారా లోకేష్ సందరి ్శం చారు. నైపుణ్యాభివృది ్ధ శాఖ, చేనేత వస్త్ర ప్రదర్శన,మెప్మా,జిల్లా నీటి యాజమాన్య సంస్థ,ఏపి సూక్ష్మ నీటి సాగు పథకం, ఎసీ ్స ఎస్టీబిసి మైనార్టీ సంక్షేమ శాఖలు,విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్‌జెండర్స్, వయోవృద్ధుల సంక్షేమ శాఖ,ఆయుష్‌శాఖ, పశుసంవర్ధక శాఖ, మత ్స్యశాఖ, ఉద్యానశాఖ, వ్యవసాయ శాఖ స్టాల్స్ ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా మూడు చీరలు,హ్యాండ్‌బ్యాగ్,తేనే , కారంపొడి, సున్ని ఉండలు, జ్యూట్ బ్యాగ్‌ను మంత్రి కొనుగోలు చేశారు.స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను వీక్షించేందుకు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. వారితో ఫోటోలు,సెల్ఫీలు దిగిన మంత్రి నారా లోకేష్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.

## మేజర్ మళ్ల రాంగోపాల్ నాయుడుకి పవన్ అభినందనలు

**విజయవాడ ఆగస్టు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** స్వాతంత్య్రదినోత్సవం సందర్భంగా మేజర్ మళ్ళ రాంగోపాల్ నాయుడు కీర్తి చక్ర పురస్కారానికి ఎంపిక కవాడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.. దేశ రక్షణలో అత్యంత ధైర్య సాహసాలతో, విశిష్ట సేవలందిస్తున్న మేజర్ రాంగోపాల్ నాయుడుకి హృదయపూర్వక అభినందనలు. ఆయన దేశ సరిహద్దుల్లో నియంత్రణ రేఖ దగ్గర ఉగ్రవాదులతో చేసిన పోరాటం అసామాన్యమైనది. ప్రాణాలకు తెగించి గ్రెనేడ్ దాడులను తప్పించుకొని, తన వెంట ఉన్న సైనిక బృందాన్ని రక్షించుకున్న విధారం మేజర్ రాంగోపాల్ నాయుడి పోరాట పటిమను తెలుపుతోంది. శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం నగిరిపెంట గ్రామానికి చెందిన ఆయన యువతకు స్ఫూర్తిగా నిలుస్తారు.

## పిసిసి భవన్‌లో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో వైఎస్ షర్మిల ప్రధానిపై విమర్శలు



**విజయవాడ ఆగస్టు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** దేశ ప్రజలకు స్వాతంత్య్రన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గురువారం నాడు విజయవాడ ఏపీసీసీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని షర్మిల ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతో మంది త్యాగాల ఫలితం మనకు సిద్ధించిన స్వాతంత్య్రమన్నారు. మహనీయులకు అందరికీ కాంగ్రెస్‌పార్టీ పక్షాన ఘన నివాళులు తెలుపుతున్నామన్నారు. గత 10 ఏళ్లుగా బీజేపీ ఈ దేశంలో అధికారంలో ఉందన్నారు. ఈ దేశానికి స్వాతంత్య్రం తెచ్చింది, ప్రగతికి పునాదులు వేసింది కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకొచ్చారు. బీజేపీ పతతత్వ పార్టీ అని వ్యాఖ్యలు చేశారు. బీజేపీ అరాచకాలను 10 ఏళ్లుగా చూస్తున్నామన్నారు. హర్‌ఘర్ తిరంగ అని మోడీ ఒక క్యాంపెయిన్ మొదలు పెట్టారన్నారు. దేశ భక్తి ఉన్నట్లు బీజేపీ సర్టిఫై చేస్తుందట అంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ దేశానికి స్వాతంత్య్రాన్ని, జాతీయ జెండాన్ని బీజేపీ ఆర్ఎస్ఎసప్ అవమానించిందన్నారు. మూడు రంగుల జెండాను గౌరవించం అని చెప్పిందన్నారు. 2001 వరకు ఆర్ఎస్ఎస్ పార్టీ ఆఫీస్‌లో జాతీయ జెండాను ఎగరవేయలేదన్నారు. నిజానికి ఈ దేశానికి మోడీ చేసింది ఏమీ లేదన్నారు. హర్‌గర్‌ను మోడీ మోసం చేశారని మండిపడ్డారు. ప్రతి కుటుంబానికి ఒక ఇల్లు అని మోసం చేశారన్నారు. ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం అని మోసం చేశారని ప్రతి రైతు కుటుంబాన్ని ఆదుకుంటాం అని మోసం చేశారని విమర్శలు గుప్పించారు. మణిపూర్‌లో ఊచ కోత కోశారన్నారు. ఆంధ్రలో కూడా ప్రతి ఘర్‌ను మోసం చేశారన్నారు.

## ఉభయసభల్లో ప్రజాసమస్యలపై ఫలవంతమైన చర్చలు జరగాలి : స్పీకర్ అయ్యన్న పాత్రుడు



స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సచివాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**సచివాలయం,ఆగస్టు 15,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉభయ సభల్లో ప్రజా సమస్యలపై అర్ధవంతమైన,ఫలవంతమైన చర్చలు జరగాలని అప్పుడే ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనాలైన చట్ట సభకు మరింత గౌరవం పెరుగుతుందని రా ష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నాడు.78వ సా వ్రతంత్య్ర దినోత్సవం సందర్భంగా గురువారం రా ష్ట్ర శాసనసభ వద్దజరిగిన వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ముందుగా జాతిపిత మహాత్మ ్మగాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.మువ్వన్నెల జాతీయ పతాకావిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅమరావతి రాజధానిలో 78వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని ముందుగా రా ష్ట్ర ప్రజలందరికీ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్యానికి దేవాలయాలుగా భాసిల్లే చట్టసభల్లో ముఖ్యంగా రాష్ట్ర ఉభయసభల్లో ప్రజా సమస్యలకు సంబంధించిన అనేక అంశాలపై అర్థవంతమైన మరియు ఫలవంతమైన చర్చ జరగాలని అప్పుడే చట్టసభలపై మరింత గౌరవం పెరుగుతుందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర,ఉప కార్యదర్శులు పివి సుబ్బారెడ్డి,రాజ్ కుమార్,పలువురు అసెంబ్లీ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రా-తెలంగాణ సరిహద్దులో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న నేతలు రఘురామ్, తాతయ్య, రాఘవేంద్ర, అధికారులు, ఐకెసి సిబ్బంది, ప్రజానీకం

**జగ్గయ్యపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్-తెలంగాణా రాష్ట్రాలకు సరిహద్దు పట్టణంగా రెండు వేల సంవత్సరాల చరిత్రకు సాక్షీభూతంగా భాసిస్తున్న జగ్గయ్యపేట శివార్లలో ప్రకృతి రమణీయత నడుమ 150 అడుగుల ఎత్తున త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. జాతీయత, సమగ్రత, సార్వభౌమత్వం, స్వేచ్ఛా స్వాతంత్య్రాలకు చిహ్నంగా మువ్వన్నెల భారత జాతీయ పతాకం గగన వీధుల్లో జేజ్జేమానంగా దర్శనమిస్తూ పౌరుల హృదయాలను కొల్లగొడుతోంది. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణశివారులోని విష్ణుప్రియ నగర్‌లో గత ఏడాది నాటి ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రల ఆధ్వర్యంలో తిరంగా పార్కు ప్రాంగణంలో 150 అడుగుల ఎత్తులో ఏర్పాటుచేసిన జాతీయ పతాకాన్ని రాష్ట్ర గవర్నర్ ఆవిష్కరించిన విషయం తెలిసిందే. గురువారం మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్, స్థానిక ఎంఎల్ఏ శ్రీరాం తాతయ్య, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా భారీ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆర్మీలో పనిచేసిన మాజీ జవానులను మున్సిపాల్టీ ద్వారా ఘనంగా సన్మానించారు. తిరంగా పార్కు అభివృద్ధికి రూ.25 లక్షల నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనచేసి శిలాఫలకాన్ని నేతలు ఆవిష్కరించారు. కాగా మున్సిపల్ కమిషనర్ మల్లేశ్వరరావు, ఇన్‌ఛార్జి తహసీల్దార్ నాగరాజు, స్పెషల్ టాస్క్‌ఫోర్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ మణికంఠరెడ్డి, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ నోముల అనిల్‌కుమార్ ఉత్తమ ప్రతిభా పురస్కారాలను జిల్లా కలెక్టర్ సృజన చేతుల మీదుగా స్వీకరించారు. కాగా మాజీ ఎంఎల్ఏ సామినేని ఉదయభాను పలుచోట్ల జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. దేశభక్తే నిజమైన స్వాతంత్య్రం : డాక్టర్ అబ్దుల్‌కలాం అంతర్జాతీయ పురస్కార గ్రహీత గెంటేల వెంకటరమణ దేశభక్తే నిజమైన స్వాతంత్య్రమని ప్రముఖ తాత్వికులు, డాక్టర్ అబ్దుల్‌కలాం అంతర్జాతీయ పురస్కార గ్రహీత గెంటేల వెంకటరమణ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బలుసుపాడు శ్రీగురుధామ్‌లో గురువారం జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీగురుధామ్ వ్యవస్థాపకులు, ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి గురు దంపతులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీశివానందగురు ఎడ్యుకేషనల్, కల్చరల్ ట్రస్టు ఏర్పాటుచేసిన ఈకార్యక్రమంలో వెంకటరమణ మాట్లాడుతూ స్వచ్ఛమైన మనసుతో కదలటమే స్వాతంత్య్రమని, కలుషిత మనసుతో ప్రవర్తించటం స్వాతంత్య్రం కాదన్నారు.

# ఆలయాలు, మసీదుల వద్ద రెప రెప లాడిన 'తిరంగా జెండా'

**శ్రీకాళహస్తి,ఆగస్టు 15 ప్రభాతవార్త** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం గురువారం ఆలయాలు, మసీదుల వద్ద తిరంగాఝండా ఊంచా రహే హమారా'అన్నట్లు మువ్వన్నెల జెండా రెప రెప లాడింది. మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురు వేసిన ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ నేడు దేశానికి యువశక్తి సారధ్యం ఎంతో అవసరం అన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో సంక్షేమ పాలనను ప్రజలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. శాసనసభ్యుడు మున్సిపల్ కార్యాలయం, తెలుగుదేశం పార్టీ కార్యాలయం,ఎన్‌టిఆర్ నగర్‌లోని బాలికల గురుకులం,ఆర్‌డిఒ కార్యాలయం, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలల్లో స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగుర వేసి ప్రసంగించారు.గతంలో ఎన్నడూ లేని విధంగా మసీదుల వద్ద జమియతుల్ ఉలమ సారధ్యంలో స్వాతంత్య్ర దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఉలమ నాయకుడు ముఫ్తీనయిం సాహెబ్ వారం రోజులుగా విద్యావంతులతో సమావేశాలు జరిపి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ మేరకు పట్టణంలోని 15 మసీదుల వద్ద జాతీయ జెండా రెప రెప లాడింది. వారం రోజుల పాటు జమియతుల ఉలమ సేవా సమాజం తరఫున నిర్వాహకులు ముఫ్తీనయిం సాహెబ్ ప్రతి మసీదు వద్ద జాతీయ జెండాను ఎగుర వేయాలని సూచించారు. సమయం సూచించారు. తరువాత జామియా మస్‌జిద్ వద్ద కార్యక్రమాలు భారీ ఎత్తున నిర్వహిస్తామని అక్కడకు అన్ని మసీదుల ముస్లింలు హాజరు కావాలని సూచించారు.ఈ మేరకు పట్టణంలోని గాంధీవీధిలో వెలసిన నూర్ మసీదు వద్ద ఎస్ ఆర్ రఫీ,మున్నాల సారధ్యంలో జాతీయ జెండాను ఎగుర వేసారు. రామచంద్రాపురంలోని మదరసాలో నిర్వాహకులు హాఫీజే ఖుర ఆన్ నసీం అఖ్తర్ సారధ్యంలో జాతీయ జెండాను ఎగురు వేసి వందన స్వీకారం చేసారు.జామియా మస్‌జిద్ వద్ద జరిగిన కార్యక్రమాలు వినూత్నంగా ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాలకు ముఫ్తీ నయిం సాహెబ్‌లు పర్యవేక్షణలో జెండా ఎగురవేసారు.ఈ ప్రాంతం మువ్వన్నెల జెండాలతో,బెలూన్‌లతో రెప రెప లాడించారు.ఈ కార్యక్రమాల్లో మౌలాన ఖైజర్‌ముహమ్మద్‌సాహెబ్, జామియా మస్‌జిద్ అధ్యక్షులు బిఎస్ అక్రమ్‌సాహెబ్,శ్రీకాళహస్తి ఖాజీ సాహెబ్ మొహిద్దీన్ షరీఫ్ మౌలానా రైహాన్‌సాహెబ్ మౌలాన మహబూబ్‌బాషాసాహెబ్





గోరా,షఫీ,షాకిర్ అలి,ఖలీలుల్లా హుసేని మౌలాన ముహమ్మద్ అలి,అంజద్‌సాహెబ్,అబ్దుల్ కలాంల సారధ్యంలో కార్యక్రమాలను నిర్వహించారు. పుణ్యక్షేత్రంలో వెలసిన వాయులింగేశ్వరుని పరిపాలనా భవనాల వద్ద ఇఒ ఎన్‌వియస్ఎన్ మూర్తి సారధ్యంలో జాతీయ జెండాను ఎగురవేసి వందన స్వీకారం చేసారు.ఆలయ పారోహితులు అర్ధగిరి స్వామి పూజలతో కార్యక్రమాల్ని ఏర్పాటు చేసారు. స్వాతంత్య్రం సాధించి 77 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రపంచానికి చాటిచెప్పటానికి హర్ ఘర్‌పే తిరంగా కార్యక్రమం రూపొందించంటం ఆయన దేశ భక్తికి నిదర్శనం అన్నారు.

# హైవే అడ్డాగా సేల్స్‌ట్యాక్స్ అధికారుల దందా

## అర్ధరాత్రి మేదరమెట్ల వద్ద వాహనాలు ఆపి బేరసారాలు, లక్ష డిమాండ్ చేసి 5వేలతో సర్దుకున్న వైనం

**అద్దంకి , ఆగస్టు 15 ప్రభాతవార్త :** కొన్నిశాఖల అధికారులపై నిత్యమూ అవినీతి ఆరోపణలు రావడం నిత్యకృత్యంగా మారింది. అయితే రాష్ట్రంలో ఎన్నికల అనంతరం క్రొత్త ప్రభుత్వం ఏర్పడి అధికార యంత్రాంగం ఇంకా కుదుటపడని పరిస్థితి వుంది. అయితే పరిస్థితులు ఎలావున్నా కొన్ని శాఖల అధికారులు తమ అవినీతి దాహాన్ని వీడినట్లు లేదు. అద్దంకి నియోజకవర్గంలోని మేదరమెట్ల సమీపంలోగల జాతీయ రహదారి జంక్షన్ ఫైలాన్ వద్ద కొద్ది రోజులుగా సేల్స్‌ట్యాక్స్ అధికారులు రాత్రి సమయాలలో నిఘా వేసి అందిన కాడకి దండుకోవడం ప్రయత్నంలో నిమగ్నమైయ్యారు. అందుకు పట్టాణానికి చెందిన టెంట్ హౌస్ నిర్వహాకునికి వీరి బెడద తప్పలేదు. వారి వాహనంను ఆపి లక్ష రూపాయలు డిమాండ్ చేసి చివరికి 5వేల రూపాయలకు సర్దుకున్నాడంటే నిజంయగా ఆ అధికారులు ఏమేరకు అవినీతికి పాల్పడుతున్నారో ఇట్టే అర్థమైతుంది. వివరాల్లోకి వెళితే అద్దంకి పట్టణానికి చెందిన భాస్కర్ సప్లైయిర్స్ నిర్వహాకులకు మేదరమెట్లలో వారి వస్తువుల నిలువు వుంచే గోడౌన ్స వున్నాయి. ఫంక్షన్ అర్డర్‌లు వచ్చిన సమయంలో సంబంధిత సరుకును మేదరమెట్లనుండి అవసరమైన ప్రాంతాలకు తరలిస్తుంటారు. అందులో భాగంగా బుధవారం అర్ధరాత్రి మేదరమెట్లనుండి మినీ లారీలో టెంట్‌హౌస్‌కు సంబంధించిన పైపులను, మెటీరియల్‌ను అద్దంకిలోని టిడిపి నాయకుని కుమారుని వివాహం కొరకు ఏర్పాట్లు చేసేందుకు తరలిస్తున్నారు. అయితే సేల్స్‌ట్యాక్స్ అధికారి పేరు చెప్పడానికి ఇష్టపడని ఆయన బుధవారం రాత్రి సుమారు 10.30గంటల ప్రాంతంలో మినీ లారీని ఆపి, సరైయిన బిల్లులు లేవని, లక్ష రూపాయాలు డిమాండ్ చేశారు. అయితే ఆ వాహనం డ్రైవర్ వున్న పరిస్థితిని వివరించినప్పటికీ మూడుగంటలకు పైగా వారిని నిలబెట్టి చివరికి 5వేలు రూపాయలు తీసుకొని వాహనాన్ని వదలివేశాడు. అయితే ఈ తతంగమంతా అధికారికి, వాహనాల డ్రైవర్ల మధ్య ఒక ప్రవేటు వ్యక్తి మధ్యవర్తిత్వం చేయడం గమనార్హం. అంటే మేదరమెట్ల సమీపంలోని ఫైలాన్ సెంటర్‌ను అడ్డాగా చేసుకొని నలువైపులా వెళుతున్న వాహనాలను ఆపి ఈ దందాకు పాల్పడుతున్నట్లు బాధితులు వెల్లడిస్తున్నారు. అయితే ఈ ఫైలాన్ సెంటర్ అద్దంకి నియోజకవర్గంలో వుండటం అదికూడ రాష్ట్ర విద్యుత్‌శాఖామంత్రి నియోజకవర్గంలో వుండటం అధికారులు ఈ విధమైన దందాలకు పాల్పడటం, ఇటీవలే కొత్తగా ప్రభుత్వం ఏర్పడిన నేపద్యంలో ఈ విధమైన వసూలు, జరగడం పలువురిని విస్మయం కలిగిస్తుంది. ఆ సప్లైయిర్స్ ప్రొప్రయిటర్ సాక్షత్తూ రాష్ట్ర మంత్రి అనుచరుడు కావడం ఆయనకే ఈ పరిస్థితి ఎదురు కావడం అద్దంకిలో చర్చనియాంశంగా మారింది.

## అసెంబ్లీ, మండలిలో స్వాంతంత్ర్యదిన వేడుకలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 15:** అసెంబ్లీలో,శాసనమండలిలో గురువారం ఉదయం 78వ భారతదేశ స్వాతంత్య్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలంగాణ శాసనమండలి ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు రఘోత్తమ్‌రెడ్డి, దయానంద్, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి.నర సింహాచార్యులు,గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. దేశ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యేలు, ఎమ్మె ల్సీల తోపాటు అసెంబ్లీ కార్య దర్శి నరసింహా చార్యులు, చీఫ్ మార్షల్ కరుణాకర్,



అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అంతకు ముందు అసెంబ్లీ ఆవరణలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్,జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాలకు స్పీకర్ ప్రసాద్‌కుమార్, మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి పూలమాలు వేసి నివాళులు అర్పించారు.

# పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులు కొనుగోలు

## 'మహాలక్ష్మి'తో 77 కోట్ల మందికిపైగా ఉచిత ప్రయాణం

## స్వాతంత్య దినోత్సవాల్లో ఆర్టీసీ ఎండి సజ్జనార్

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాన్ని ఆర్టీసీ సిబ్బంది నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ విజయవంతంగా అమలు చేస్తున్నారని టీజీఎస్ ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ అన్నారు. ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు 77 కోట్ల మందికి పైగా మహిళలు సురక్షితంగా ఉచిత ప్రయాణం చేశారని పేర్కొన్నారు. గురువారం ఇక్కడి బస్‌భవన్‌లో 78వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను కొనుగోలు చేసేందుకు యాజమాన్యం ప్లాన్ చేస్తోందన్నారు.

ప్రజలకు పర్యావరణహితమైన ప్రయాణ అనుభవం కలిగించేందుకు ఎలక్ట్రిక్ వాహనాలను సంస్థ అందుబాటులోకి తీసుకువస్తోందన్నారు. త్వరలోనే హైదరాబాద్ నగరంతో పాటు జిల్లాలకు సంస్థ వాటిని నడిపేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఆర్టీసీలో దాదాపు 12 ఏళ్ల తరువాత 3035 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందనీ, ఈ పోస్టులకు సంబంధించిన నియామక ప్రక్రియ ప్రస్తుతం కొనసాగు తోందన్నారు. ఈ కొత్త రక్తంతో టీజీఎస్ఆర్టీసీ మరింత బలోపేతం అవుతుందన్నారు. అత్యాధునిక సాంకేతికతను వినియోగించుకుని ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు ఆటోమేటిక్ ఫేర్ కలెక్షన్ సిస్టంను సంస్థ అమలు చేస్తోందన్నారు. బస్సుల్లో యుపిఐ, డెబిట్, క్రెడిట్ కార్డులతో కూడిన డిజిటల్ మేమెంట్స్, స్మార్ట్ కార్డ్స్, మొబైట్ టికెట్స్, మొబైల్ బస్ పాస్ సౌకర్యాలను అందుబాటులోకి తీసు కొస్తున్నామని తెలిపారు. డిజిటల్ పేమెంట్స్‌కు సంబంధించిన పైలెట్ ప్రాజెక్టు ప్రస్తుతం దిల్‌సుఖ్‌నగర్, ))))0 బండ్ల గూడ డిపోల్లో విజయ వంతంగా అమల వుతోందనీ, మొదటి దశలో భాగంగా రెండు నెలల్లో సిటీలోని అన్ని బస్సుల్లో డిజిటల్ పేమెంట్స్ సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ప్రయాణికుల భద్రత కోసం బస్సుల్లో డ్రైవర్ మానిటరింగ్ సిస్టం, అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెంట్ సిస్టంను సంస్థ అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

# విద్యుత్ సంస్థల్లో వైభవంగా వేడుకలు

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలోని కొంత భాగానికి విస్తరించి ఉన్న పవర్ గ్రిడ్ సదరన్ రీజియన్‌తో పాటు, తెలంగాణ విద్యుత్ సంస్థల్లో స్వాతంత్య్ర దిన వేడుకలు ఘనంగా జరిగాయి. హైదరాబాద్‌లో గురువారం విద్యుత్ సౌధలో ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి, ఇన్ ఛార్జి ట్రాన్స్‌కో సిఎండి సందీప్‌కుమార్ సుల్తానియా జాతీయ జెండాను ఎగుర వేశారు. అలాగే విద్యుత్ నియంత్రణా కమిషన్ కార్యాలయంలో ఆ సంస్థ చైర్మన్ శ్రీరంగరావు, మింట్ కాంపౌండ్‌లోని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ప్రధాన కార్యాలయంలో సంస్థ సిఎండి ముషారఫ్ ఫరూఖీ, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ప్రధాన కార్యాలయంలో సిఎండి వరుణ్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్) సిఎండి ఫరూఖీ సూచించారు. సంస్థ ప్రధాన కార్యాలయంలో స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా జెండా ఎగరవేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ గడచిన ఎనిమిది నెలల కాలంలో డిమాండ్‌కు తగినట్లుగా విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. దీంతో వినియోగదారుల నుండి ఫిర్యాదులు కూడా గణనీయంగా తగ్గాయని తెలిపారు.

16-8P□g7exHMNWJQE.qxd:16-8P□g7exHMNWJQE.qxd 01/01/01 9:08 AM Page 1



# దేశ విచ్ఛిన్నానికి కాషాయ కార్పొరేట్ శక్తుల కుట్రలు

## ప్రతిపక్ష నేతగా రాహుల్ ప్రజారక్షకుడిగా నిలిచారు

## నెహ్రూ విజనరి దూరదృష్టిగల నేత

## గాంధీభవన్‌లో 78వ స్వాతంత్ర్య దినోత్సవాల్లో మహేష్‌కుమార్‌గౌడ్



గురువారం గాంధీభవన్‌లో 78వ స్వాతంత్ర దినోత్సవాల సందర్భంగా మహేష్ కుమార్‌గౌడ్ జాతీయ పతాకం ఆవిష్కరించి అనంతరం కార్య కర్తలనుద్దేశించి మాట్లాడుతున్న దృశ్యం

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** దేశవిచ్ఛిన్నం కోసం కాషాయ, కార్పొరేట్ శక్తులు కుట్రలు చేస్తున్నాయని లౌకిక విలువలతో ప్రజలు విశాలహృదయం ఉండాలని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. గురువారం గాంధీభవన్‌లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మహేష్ కుమార్‌గౌడ్ జాతీయ పతాకం ఆవిష్కరించి అనంతరం పార్టీ కార్య కర్తలనుద్దేశించి మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంతో సంబంధంలేని, విదేశీయులతో పోరాటం చేయని వారు ఈ రోజు దేశాన్ని పాలిస్తున్నారని ఆవేదన చెందారు. రాహుల్ భారత్‌జోడో, న్యాయ్‌యాత్రతో దేశ ప్రజల హృదయాలలో నిలిచిపోయారని అన్నారు. అధికారంలోకి కాంగ్రెస్ రాకపోయినా ప్రజారక్షకుడిగా ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుతూ అండగా ఉంటున్నారని మహేష్‌గౌడ్ అన్నారు. రాహుల్‌గాంధీకి అండగా ఉండాలని సోనియాగాంధీ లేకుంటే తెలంగాణ స్వప్నం సాకారం అయ్యేది కాదని ఆయన అన్నారు. పదేళ్లలో తెలంగాణలో రాజ్యాంగాన్ని మంటగలిపారని ఆవేదన చెందారు. అందుకే కాంగ్రెస్‌కు మళ్లీ పట్టం కట్టారని ఆయన తెలిపారు. రేవంత్‌రెడ్డి యువకుడు ముఖ్యమంత్రిగా ఉండటం రాష్ట్రం ప్రగతిపథంలో పరుగులు పెట్టిస్తున్నారని దళిత నాయకుడు భట్టివిక్రమార్కను డిప్యూటీ సిఎం చేశారని అన్నారు. రేవంత్‌రెడ్డి ఆగస్టు 15లోపు రెండు లక్షల రుణమాఫీ రైతులకు చేస్తానని చెప్పి ఆచరణలో పెట్టారని అన్నారు. పిసిసి తరుపన రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్నాని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పాలన ప్రారంభమైన వందరోజుల్లోనే 30వేల ఉద్యోగాలు ఇచ్చామని ఆయన స్వోత్కర్షలు చెప్పుకున్నారు. రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన వెళ్లి వేల కోట్ల రూపాయల పెట్టుబడులతో తిరిగి వచ్చారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ త్వరలోనే కేంద్రం లో అధికారంలోకి వస్తుందని ఇచ్చిన ప్రతిహామిని ప్రజలకు చేరవేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రయత్నం చేస్తారని అన్నారు. ఎందరో మహనీయులు ప్రాణత్యాగం వల్ల దేశానికి స్వాతంత్ర్యం బ్రిటీష్‌వారు ఇచ్చారని మహేష్‌కుమార్ ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. నెహ్రూ విజనరి దూరదృష్టి కారణంగానే ఈ దేశం వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో అభివృద్ధి సాధించిందని మిశ్రమ ఆర్థిక వ్యవస్థతో దేశంలో బలమైన ఆర్థిక పునాదులు పడ్డాయని మహేష్ వివరించారు. స్వతంత్ర వేడుకల్లో ఎమ్మెల్యే దానం నాగేందర్, తెలంగాణ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ, మాజీ ఎంపి వి.హనుమంతరావు, కోదండరెడ్డి, కుమార్‌రావు, నిరంజన్, మెట్టు సాయికుమార్, సేవాదల్ చైర్మన్ జితేందర్‌లు పాల్గొన్నారు. దీనికి ముందు మహాత్మాగాంధీ, నెహ్రూ చిత్రపటాలకు పలువురు స్వతంత్ర్యసమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గాంధీభవన్‌లో భారత్‌మాతాకు జై అంటూ మహాత్మాగాంధీకి జై, చాచా నెహ్రూ అమర్‌హై ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ అమర్‌హై అంటూ నినాదాలు చేశారు.

### బంగ్లాదేశ్‌లో హిందువుల దాడుల వెనుక పాకిస్థాన్, చైనా కుట్రలు

### బిజెపి ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు డా.లక్ష్మణ్




బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు డా. లక్ష్మణ్

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** బంగ్లాదేశ్‌లో హిందువుల దాడుల ఘటన వెనుక పాకిస్తాన్, చైనా కుట్రలు ఉన్నాయని బిజెపి జాతీయ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డా.కె.లక్ష్మణ్ అన్నారు. గురువారం రాష్ట్ర కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. అదేవిధంగా దేశ విభజనకు ప్రయత్నిస్తున్న అంతర్జాతీయ శక్తులు, కాంగ్రెస్ వంటి రాజకీయ పార్టీల కుట్రలను ఎండ గట్టారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు జరుగుతున్నాయని, అయితే ఆ ఘటనలపై రాహుల్‌గాంధీ కనీసం నోరు మెదక పోవడం, ఖండించకపోవడం బాధాకరం అన్నారు. భారతదేశాన్ని కులాల పేరుతో, మతం పేరుతో విడగొట్టాలని కొన్ని విదేశీ శక్తులతోపాటు, స్వదేశం లోని కాంగ్రెస్ వంటి కొన్ని రాజకీయా పార్టీలు కుట్రలు చేస్తున్నాయన్నారు. మమత బెనర్జీ ప్రభుత్వం ఓట్ల కోసం రోహింగ్యాలకు ఆధార్‌కార్డులు, ఆశ్రయంతోపాటు సకల సదుపాయాలు కల్పిస్తూ దేశ సంపదను పంచిపెడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పశ్చిమ దేశాలు, అరబ్బు దేశాలు భారత దేశాన్ని బలహీన పరచాలని చూస్తున్నాయన్నారు. విచ్ఛినకర శక్తులు సవాళ్లను ప్రతి భారతీయుడు కులాలు, మతాలకు అతీతంగా ఎదుర్కొవడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో ఉన్న నరేంద్రమోడీ ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ల మాదిరిగా సమపాళ్లలో పాలన అందిస్తుందన్నారు. అనేక సంక్షేమ కార్యక్రమాలతో దేశాన్ని ఆత్మనిర్భర భారత్‌గా తీర్చిదిద్దేలా నరేంద్రమోడి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మోడి పాలనలో 25 కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి బయటపడేయంతోపాటు అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నా రన్నారు. డిజిటల్ యుగంలో భారతదేశం అగ్రగామిగా నిలుస్తోందన్నారు. చదువుకునే యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెంపొందిస్తుం దన్నారు. భారత్ ఎప్పటికీ ప్రశాంతంగా ఉండరాదని, ముస్లింలకు ప్రత్యేక దేశం కావాలంటూ జిన్నా ముస్లింలీగ్‌ని స్థాపించి దేశ విభజనకు కారణమయ్యాడన్నారు. కాంగ్రెస్‌తోపాటు కొన్ని అంతర్జాతీయ శక్తులు దక్షిణ భారత దేశం, ఉత్తరభారతదేశం అంటూ విభజన కుట్రలు చేస్తుందన్నారు. విచ్ఛి న్నకర శక్తుల సవాళ్లను ప్రతి భారతీయుడు కులాలు, మతాలకు అతీతంగా ఎదుర్కొవడానికి సిద్ధం కావాలన్నారు.

### రాజ్యాంగాన్ని రూపుమాపేందుకు బిజెపి ప్రయత్నం

### సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త** :దేశంలో రాజ్యాంగాన్ని రూపు మాపేం దుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ విమర్శించారు. న్యాయవ్యవస్థను సమీక్షి స్తామని ప్రధాని నరేంద్రమోడీ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో పేర్కొన్నారని, దాని ద్వారా న్యాయవ్యవస్థ, ఎన్నికల కమిషన్ మార్చాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని ఫలితంగా రాజ్యాంగానికి ప్రమాదం పొంచి ఉందన్నారు. పోరాడి సాధించుకున్న ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. బ్రిటిష్ వాళ్ల నుంచి పోరాడి సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని, ప్రజాస్వా మ్యాన్ని, సెక్యూలరిజాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి మళ్లీ పోరా డాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. పోగొట్టుకున్న హక్కులను సాధించుకోవడంతోపాటు కొత్త హక్కులు సాధించుకునేందుకు ఉద్య మించాలని డాక్టర్ నారాయణ పిలుపునిచ్చారు. రాజ్యాంగానికి ప్రమాదం వస్తే ఏమవుతుందనే విషయాన్ని పొరుగున బంగ్లాదేశ్ చూశామని, ప్రజాస్వా మ్యాన్ని ప్రతిపక్షాలను లెక్క చేయకుండా ఏకపక్షంగా పరి పాలించిందన్నారు. స్వాతంత్ర్యపోరాటంలో బీజేపీ పాత్ర లేదన్నారు. స్వాతంత్ర్యపోరాటంలో కమ్యూనిస్టు పార్టీ పాల్గొన్నదని అనేకమంది పోరాటయోధులను కోల్పో యిందని నారాయణ తెలిపారు. ఇప్పుడు పోరాటానికి సంబంధంలేని వ్యక్తులకు సహజంగానే రాజ్యాంగస్ఫూర్తి ప్రాముఖ్యత తెలియదన్నారు.



హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేస్తున్న సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ, తదితరులు

### ఆబ్కారీ భవన్‌లో ఘనంగా స్వాతంత్ర్యదిన వేడుకలు

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** తెలంగాణ ఆబ్కారీభవన్‌లో గురు వారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎక్సైజ్ కమిషనర్ ఇ.శ్రీధర్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమ లాసన్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం ఎక్సైజ్ పోలీ సుల గౌరవ వందనం స్వీకరించారు. జాతీయ పతాకావిష్కరణ కార్యక్ర మంలో ఎక్సైజ్ అడిషనల్ కమిషనర్ అజయ్ రావు, జాయింట్ కమిషనర్లు ఖురేషీ, కేబికే శాస్త్రి, హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ దాశరథ్‌తో పాటు అసిస్టెంట్ కమిషనర్లు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగఫలం స్వతంత్ర భారతం

## ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రి

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** దేశానికి స్వాతంత్ర్యం రావడానికి ఎంతో మంది ప్రాణత్యాగం చేయడమే కారణమని.. వారి త్యాగాల మూలంగానే నేడు స్వాతంత్ర్య ఫలాలను అనుభవిస్తున్నామని తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్‌కే మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉన్నత విద్యా అభివృద్ధికి ఉన్నత విద్యా మండలి కృషి చేస్తుందని చైర్మన్ లింబాద్రి తెలిపారు. రాష్ట్రంలోని పలు ఉన్నత విద్యాలయాల్లోనూ 78వ స్వాతంత్ర్య దినోత్సవాలను నిర్వహించారు. ఉస్మానియా యూనివర్సిటీ లో ఇన్‌చార్జ్ వీసీ ఐఏఎస్ అధికారి దాన కిషోర్ ఆర్ట్స్ కాలేజీ దగ్గర జాతీయ జెండాను ఎగురవేశారు. జేఎన్‌టీయూలో యూనివర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ విజయ్ కుమార్‌రెడ్డి జాతీయ జెండాలను ఎగురవేశారు.

**టిజిపిఎస్‌సి కార్యాలయంలోనూ..**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయంలో చైర్మన్ మహేందర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. కమిషన్ సభ్యులు అనిత రాజేంద్ర, పాల్వాయి రజని, అమీర్ ఉల్లాఖాన్, కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్‌తోపాటు సిబ్బంది స్వాతంత్ర్యదిన వేడుకల్లో పాల్గొన్నారు.

# అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణకు స్థానం దక్కడం గొప్ప విషయం

## అటవీ శాఖ పిసిసిఎఫ్ డోబ్రియాల్

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** దేశంలో అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ అటవీ శాఖకు స్థానం దక్కడం గొప్ప విషయమని అటవీ శాఖ పీసీసీఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్ అన్నారు. గురువారం ఇక్కడి అరణ్య భవన్‌లో జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అధికారులు, ఉద్యోగుల సమక్షంలో జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ దేశ విముక్తి కోసం ప్రాణాలు కోల్పోయిన వారందరినీ స్మరించు కోవడం, దేశంతో పాటు రాష్ట్ర అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ పాల్పంచుకోవడం సమర యోధుల త్యాగాలకు దక్కే నిజమైన గుర్తింపని పేర్కొన్నారు. ఈ ఏడాది ప్రభుత్వం తలపెట్టిన వజ్రోత్సవ వన మహోత్సవం కార్యక్రమం ద్వారా 20 కోట్ల మొక్కలను నాటడం లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని చెప్పారు. గత ఏడాది కాలంగా అరణ్యభవన్‌లో పనిచేస్తూ మంచి ప్రతిభ కనబరచిన ఉద్యో గులకు ఉన్నతాధికారుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, నగదు బహు మతి అందజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీఎఫ్ (కంపా) సువర్ణ, సిసిఎఫ్ (ఐటి) ప్రియాం వర్గీస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 273 మంది అసిస్టెంట్ ఇంజినీర్లకు పదోన్నతులు

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** నీటిపారుదలశాఖలో పనిచేస్తున్న 273 మంది అసిస్టెంట్ ఇంజనీర్లకు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా పదోన్నతి కల్పిస్తూ ఇంజనీర్ ఇన్ ఛీఫ్ జి అనిల్‌కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. మల్టిజోన్-1లో 151 మందికి పదోన్నతులు ఇవ్వగా మల్టిజోన్ -2లో 122 మందికి పదోన్నతులు కల్పించారు. బదిలీజరిగిన స్థానంలో వారు ఎఇఇలుగా బాధ్యతలుచేపట్టాల్సి ఉంటుందని ఇది పూర్తిగా తాత్కాలిక పద్దతిలో పదోన్నతుల ఇస్తున్నామని ఏదైనా కోర్టు ఇతర వ్యాజ్యాలు వుంటే ఈ పదోన్నతి రద్దు చేయబడుతుందని జి.అనిల్‌కుమార్ ఉత్తర్వలో పేర్కొన్నారు.

# గచ్చిబౌలిలో పోలీసులకు చిక్కిన డ్రగ్స్ ముఠా

## రూ. 4 కోట్ల విలువైన హెరాయిన్ స్వాధీనం

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఆగస్టు 14, ప్రభాతవార్త:** మరో భారీ డ్రగ్స్ ముఠా పోలీసుల చేతికి చిక్కింది. సైబరాబాద్ ఎస్ఓటీ, టిజి నాబ్ అధికారులు సంయుక్తంగా దాడులు చేసి డ్రగ్స్ ముఠాను వలపన్ని పట్టుకున్నారు. ఖరీదైన కార్లలో ఐటి కారిడార్‌కు వచ్చిన 4గురు డ్రగ్స్ సరఫరాదారులను, 4గురు కొనుగోలుదారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి దాదాపు 4కోట్ల రూపాయల విలువైన 620 గ్రాముల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని గచ్చిబౌలి టెలికాంనగర్‌లో డ్రగ్స్ విక్రయాలు కొనసాగుతున్నట్లు సమాచారం అందుకున్న సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు, రాయదుర్గం పోలీసులు, టిజి నాబ్ అధికారులు నిఘా పెట్టారు. కాగా రాజస్థాన్‌కు చెందిన నలుగురు డ్రగ్స్ వ్యాపారులు నిషేదిత హెరాయిన్‌తో టెలికాంనగర్‌కు వచ్చినట్లు గుర్తించిన పోలీసులు మూకుమ్మడి దాడులు నిర్వహించి నిందితులను పట్టుకున్నారు. డ్రగ్స్ వ్యాపారులతో పాటు మరో నలుగురు డ్రగ్స్ కొనుగోలుదారులు సైతం పోలీసుల చేతికి చిక్కారు. వీరి వద్ద నుంచి 4.30 కోట్ల రూపాయల విలువైన 620 గ్రాముల హెరాయిన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ఉపయోగించిన హుందాయ్ క్రెటా, మహేంద్రా ఎక్స్‌యువి 500 కార్లను సైతం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితులను అరెస్టు చేసిన పోలీసులు విచారిస్తున్నారు.

# ఉచిత చేపపిల్లల సరఫరాకు 84 టెండర్లు

**హైదరాబాద్, అగస్టు 15, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉచిత చేప పిల్లల పంపిణీకి ఏర్పాట్లు జరుగుతున్నాయి. పాత బకాయిలు చెల్లించలేదని రెండు దఫాలుగా టెండర్లు వేయని కాంట్రాక్టర్లు, మూడో దఫాలో దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో తాజాగా గడువు ముగిసిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 84 టెండర్లు దాఖలయ్యాయి. హైదరాబాద్ మినహా 32 జిల్లాల్లో చేప పిల్లల సరఫరాకు టెండర్ల పిలవగా, రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, మెదక్ జిల్లాల్లో ఎవరూ బిడ్లు దాఖలు చేయ లేదు. దీంతో ఈ నాలుగు జిల్లాల్లో చేప పిల్లల పంపిణీ బ్యాధతలను పక్కనే ఉన్న జిల్లాలకు అప్పగించనుంది. కాగా ఈ 84 టెండర్లకు సంబంధించి సంబంధిత కాంట్రాక్టర్ల చేప పిల్లల విత్తనోత్పత్తి కేంద్రాలన మత్స్య శాఖ అధికారులు తనిఖీ చేసిన తదుపరి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉన్న వాటిని ఖరారు చేయనున్నారు. ఈ నెలాఖరు వరకూ టెండర్లు, ఎల్-1 ఏజెన్సీల ఎంపిక, ఒప్పందాలను పూర్తి చేసి సెప్టెంబరులో చేప పిల్లల పంపిణీని పూర్తి చేయాలనే లక్ష్యంతో అధికారులు చర్యలు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల నీటి వనరుల్లో 86 కోట్ల చేప పిల్లలు, మరో 10 కోట్ల రొయ్య పిల్లలను వదలాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు గాను దాదాపు 114 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు రూపొందించింది.

# ఘట్‌కేసర్‌లో 8 తులాల బంగారం, వెండి చోరీ

**ఘట్‌కేసర్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** ఇంటి తాళాలు ధ్వంసం చేసి బీరువాలోని 8 తులాల బంగార ం, వెండి అభరణాలను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లిన సంఘటన మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిదిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్‌లోని సన్‌షైన్ అనెక్స్ విల్లా 50ఏ ఇంట్లో బుధవారం రాత్రి గుర్తుతెలియని దొంగలు ఇంటి తలుపు తాళం, సెంట్రల్‌లాక్ గ్రిల్స్‌ను తొలగించి బీరువాలో విలువైన అభరణాలను అపహరించు కుపోయారని బాధితుడు ఘట్‌కేసర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సన్‌షైన్ ఎనెక్స్‌లో ఉంటున్న రాజ్‌కుమార్ ఈనెల 14న మధ్యాహ్నం 2:30 గంటలకు ఇంటికి తాళం వేసి తన భార్య దీపన్‌వితకర్‌తో కలిసి పీర్జాదీగూడలోని తమ అద్దె ఇంటికి వెళ్లారు. గురువారం ఉదయం 9 గంటలకు వచ్చి చూడగా ఇంటి ప్రధాన తలుపు తాళం, గ్రిల్స్, సెంట్రల్‌లాక్ ధ్వంసం చేసి ఉండటంతో గదిలోకి వెళ్లగా బీరువాలోని వస్తువులను చిందరవందరగా పడేసి ఉన్నాయి. బీరువాలోని లాకర్‌లో దాచుకున్న బంగారు, వెండి అభరణాలు కనిపించకపోవడంతో వెంటనే ఘట్‌కేసర్ పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు చేరుకొని పరిశీలించి వివరాలు సేకరించారు. రెండు బంగారు నెక్లెసులు, స్టోన్‌గోల్డ్ నెక్లెస్, ఒక జత స్టోన్ చెవి రింగులు, స్టోన్ బంగారు బ్రాస్లెట్, స్టోన్ బంగారు ఉంగరం, నాలుగు బంగారు గాజులు, బంగారు బ్రాచ్, పెద్ద బంగారు నెక్లెస్‌సెట్, ఒ క జత చెవి రింగ్, బంగారు నాణెలు, 10 చిన్న చెవి రింగ్స్, పెద్ద వెండి పళ్లెం, వెండి నాణెం, స్మార్ట్ వాచ్‌లు దొంగలు ఎత్తుకెళ్లారని మొత్ం 8 తులాల బంగారు అభరణాలు చోరీ అయ్యాయని ఫిర్యాదు చేశారు. ఈమేరకు ఘట్‌కేసర్ డీఐ జె.శ్రీనివాస్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారని ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదులు తెలిపారు.

# ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో ముగిసిన సెల్ఫ్ రిపోర్టింగ్ గడువు

## తుది విడతలో 81,904 సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** ఎప్ సెట్-2024 ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో భాగంగా మూడు విడతలో సీటు పొందిన విద్యార్థులు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి గురువారంతో గడువు ముగిసింది. ఈ నెల 17 వరకు విద్యార్థులు సీటు పొందిన కాలేజీల్లో నేరుగా చేరాల్సి ఉంటుంది. ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో భాగంగా తుది విడత సీట్ల కేటాయింపును పూర్తి చేశారు. సోమవారు ఎప్ సెట్-2024 ఇంజనీరింగ్ తుది విడత సీట్ల కేటాయింపు చేశారు. మొత్తం కన్వీనర్ కోటా సీట్లలో 94.20 శాతం సీట్లను తుది విడతలో కేటాయించారు. రాష్ట్రంలోని 6 యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలతోపాటు, 84 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 100 శాతం సీట్ల కేటాయింపు చేశారు. రాష్ట్రంలో 175 ఇంజనీరింగ్ కాలేజీల్లో 86,943 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉండగా.. వాటిలో 81,904 సీట్లను తుది విడతలో కేటాయించారు. మరో 5039 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. సీట్లు పొందిన విద్యార్థులు ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి గురువారంతో గడువు ముగిసింది.

# ఎస్‌బిఐలో స్వాతంత్ర్యదిన వేడుకలు

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** ఎస్‌బిఐలో స్వాతంత్ర్య దినోత్సవ కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ సర్కిల్ ప్రధాన కార్యాలయంలో గురువారం సిజిఎం రాజేశ్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ వైవిధ్య భరితమైన మన దేశంలో ఐక్యత, లక్ష్యం మన బలానికి మూల స్తంభాలన్నారు. దేశంలో భిన్న సంస్కృతులు, భాషలు, సంప్ర దాయాలకు నిలయమని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశం సామాజిక, ఆర్థిక, సాంకేతిక రంగాల్లో విశేషమైన పురోగతిని సాధించిందని తెలిపారు. బ్యాంకింగ్ రంగం కీలక పాత్ర పోషించిన నేపథ్యంలో శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థలో ప్రపంచ శక్తిగా గుర్తించబడ్డాన్నారు.



అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎస్‌బిఐ ఈ ఆర్థిక పరివర్తనలో ముందంజలో ఉందని పేర్కొ న్నారు. ఆర్థిక సేవలను అందించడమే కాకుండా లక్షలాది మంది భారతీయుల ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో బాధ్యతో కూడిన దేశ నిర్మాణానికి తమ నిబద్ధత తిరుగులేనిదని వెల్లడించారు. దేశ ప్రగతి ప్రయాణంలో నిరంతరం భాగ స్వామిగా ఉ న్నందుకు గర్వి స్తున్నామని తెలిపారు. ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన, అవాస్ యోజన తదితర సామాజిక భద్రతా పధకాలకు చురుకుగా మద్దతు ఇచ్చామన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో ఎస్‌బి 61,077 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసిందని చెప్పారు. ప్రస్తుతం 3.43 ట్రిలియన్ల లావాదేవీలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో ఎస్‌బిఐ లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ రష్మి సిన్హా, జిఎం ప్రకాశ్ చంద్ర, రవికుమార్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉపఎన్నికలు వస్తే బిఆర్ఎస్‌కు పార్లమెంట్ ఫలితాలే

## రైతు రుణమాఫీ జీర్ణించుకోలేని బిఆర్ఎస్

## టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నాయకులు పదేళ్ల అధికా రంలో ఉండి అధికారం పోయాక పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారు, ఇప్పుడు ఉప ఎన్నికలు ఎందుకు ఉప ఎన్నికల అవసరం ఏమొచ్చింది ఒకవేళ ఉప ఎన్నికలు జరిగితే పార్లమెంట్‌లో ఏదైతే ఫలితాలు మీకు వచ్చాయో అదే వస్తాయని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ మెదక్ సొంత జిల్లా అనుకుంటారు కదా ట్రబుల్ షూటర్ హరీష్‌రావు మెదక్ ఎంపి ఎందుకు గెలవలేదు మెదక్ పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ మూడో స్థానంకు పడిపోయింది. పార్లమెంట్ ఎన్నికల్లో జనాలు మీకు ఒక్క సీటు కూడా ఇవ్వలేదు అని జగ్గారెడ్డి ఎకసెక్కాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాపాలన చేస్తుంది అని వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిఅన్నారు. గడిచిన పదేండ్ల పాలనలో ప్రజలమధ్య కెసిఆర్ లేడు అందుకే జనాలు కేసిఆర్‌ను ఓడగొట్టి కాంగ్రెస్‌ను గెలిపించారు. మా సిఎం మంత్రులు ఎప్పటికి సెక్రటేరియట్‌లో అందుబాటులో ఉంటున్నారు. ప్రజా సమస్యలు తెలుసుకొంటున్నారు బిఆర్ఎస్ పదేళ్ల పాలన లోపాలతో కూడినది అని ఆయన అన్నారు. రైతులకు రెండులక్షల రుణమాఫి ఏక కాలంలో మాఫీ అయ్యింది. సాంకేతిక కారణాలతో కొంతమందికి జరగలేదు. ప్రతిపక్షాలు కన్ఫ్యూజ్ చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. రైతు రుణమాఫీ జీర్ణించుకోవడంలేదు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ వెళితే తప్పేంది. కెసిఆర్ రాష్ట్ర విభజనకోసం ఢిల్లీ వెళ్ళలేదా అని ఆయన ప్రశ్నించారు. మీది గల్లీ పార్టీ మాది ఢిల్లీ పార్టీ అని జాతీయ పార్టీని ప్రశ్నించవచ్చునా అని ఆయన బిఆర్ఎస్‌ను నిలదీశారు. కెసిఆర్ ఫామ్ హౌజ్ ప్రగతిభవన్ పాలన చేశారని దుయ్యబట్టారు. మేం ప్రజల మధ్య ఉండి పాలన చేస్తున్నామని మేం అన్ని హామిలు అమలు పరుస్తాం మాకు ఇంకా నాలుగేళ్ల నాలుగునెలల సమయం ఉందని ఆయన చెప్పారు.

# ఇది మీ ప్రభుత్వం.. ప్రజాప్రభుత్వం

## 78వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 15, ప్రభాతవార్త:** మెదక్ జిల్లాలో స్వాతంత్ర దిన వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం జిల్లా కేంద్రంలోని పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవాలకు ముఖ్యఅతిథిగా ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె. కేశవరావు హాజరు కాగా, జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ స్వాగతం పలికారు. అనంతరం కె. కేశవరావు జాతీయ పతాకావిష్కరణ గావించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా ప్రజలనుద్దేశించి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రగతిపై ప్రసంగించారు. సమర యోధుల కుటుంబాలను సన్మానించారు. ఉత్తమ సేవలు అందించిన పోలీసు, అధికారులకు సేవా పతకాలను అందించారు. వేడుకల్లో స్థానిక శాసన సభ్యుడు డా. మైనంపల్లి రోహిత్‌రావు, జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి, అదనపు ఎస్పీ మహేందర్ పాల్గొన్నారు. కె. కేశవరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధనలో ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి తమ సర్వస్వాన్ని త్యాగం చేసిన ఎందరో మహనీయులకు మొదటగా అంజలి ఘటించారు. జాతిపిత మహాత్మాగాంధీ, డా. బాబా సాహెబ్ అంబేద్కర్ లాంటి ఎందరో మహనీయులను నేడు స్మరించుకోవడం మన విధి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసమస్యల పరిష్కారంలో ముందుందని, ప్రజాప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయ హస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన వచ్చిన 48 గంటల నుంచే అమలు చేయడం ప్రారంభించిందన్నారు. ఇందిరమ్మ గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి పథకాలు అమలు చేస్తున్నామ న్నారు. రాష్ట్రంలో ఆడపడుచులకు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌక ర్యాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నదని, మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 1.07 కోట్ల మంది మహిళలు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని విని యోగించుకున్నారన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితి 5 లక్షల రూపాయల నుండి 10 లక్షల రూపాయలకు పెంచి అమలు చేస్తున్నామని, ఈ పథకం వల్ల మెదక్ జిల్లాలో 1672 మంది పేదలు చికిత్సలు పొందగలిగారని, అందుకు గాను ప్రభుత్వం 19.59 కోట్ల రూపాయలు ఖర్చు చేసిందన్నారు.

మహాలక్ష్మీ పథకం కింద కేవలం 500 రూపాయలకే వంట గ్యాస్ సరఫరా చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని, ఈ పథకం కింద జిల్లాలో ఇప్పటి వరకు 1 లక్ష 21 వేల 840 మంది వినియోగదారులకు 2 లక్షల 10 వేల 162 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం జరిగిందని, దీనికి గాను ప్రభుత్వం 5.99 కోట్ల సబ్సిడీ అందించిందన్నారు. గృహజ్యోతి కార్యక్రమం కింద 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగ దారులకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తుందని, మెదక్ జిల్లాలో ఇప్పటి వరకు 1 లక్ష 21 వేల 207 మంది వినియోగదారులకు జీరో బిల్లును జారీ చేయడం జరిగిందని, మొత్తం 1,21,207 కుటుంబాలకు ఈ పథకంతో లబ్ధి చేకూరుతుందని, ఈ పథకం కింద ఇప్పటి వరకు ప్రభుత్వం 19.62 కోట్ల సబ్సిడీ అందజేసిందన్నారు. 2 లక్షల వరకు రుణమాఫీ చేసి రాష్ట్ర ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని, 2 లక్షల రూపాయల వరకు ఏక కాలంలో రుణమాఫీ చేయడంతో రాష్ట్రంలో రైతాంగం నేడు పండుగ జరుపుకుంటుందని, మెదక్ జిల్లాలో రైతు రుణమాఫీ పథకం కింద మొత్త 74 వేల 342 మంది రైతన్నలకు 473.76 కోట్ల రూపాయల రుణమాఫీ జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 562 పాఠశాలలు ఎంపిక చేయగా అందుకు గాను 20.62 కోట్లకు గాను పనులు పూర్తి చేయడానికి అవసరమైన 75 శాతం నిధులు 15.28 కోట్లు విడుదల చేయడం జరిగిందని, పనులన్నీ దాదాపూ పూర్తయ్యాయని తెలిపారు.



జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు, చిత్రంలో ఎమ్మెల్యే రోహిత్‌రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి

విద్యార్థినీ విద్యార్థులు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాల ప్రదర్శన, ఫైర్ ఇంజన్ ప్రదర్శన అలరించాయి. వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, మీడియా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, మహిళలు, స్వాతంత్ర్య పోరాట యోధుల కుటుంబీకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

16-8pg10.qxd:16-8pg10.qxd 01/01/01 8:13 AM Page 1



## భారత్ ఒలింపిక్స్ అథ్లెట్లతో ప్రధాని మోడీ





గురువారం న్యూఢిల్లీలో భారత్ ఒలింపిక్స్ అథ్లెట్లతో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** పారిస్ఒలింపిక్స్‌లో భారత్ తరపునప్రాతినిధ్యం వహించినఅథ్లెట్లబృందాన్ని ప్రధాని మోడీ అభినందించారు. గురువారం మధ్యాహ్నం ప్రధాని తననివాసంలో క్రీడాకారులను కలిసి వారితోముచ్చటించారు. షూటర్ మనూబాకర్ ఒలింపిక్ పతకం సాధించినపిస్టల్‌ను ప్రధానికి చూపించింది. రెండోసారి వరుసగా కాంస్యం సాధించిన హాకీ పురుషులజట్టు ప్రధానికి ప్రత్యేక కానుక ఇచ్చింది. ఆటగాళ్లంతా సంతకంచేసిన ఒక జెర్సీ, హాకీ స్టిక్‌ను అందచేసారు. కాంస్యం అందుకున్న రెజ్లర్ అమన్‌షెహ్రావత్ కూడా భారత జెర్సీ ని ప్రధానికి బహుమతిగా ఇచ్చారు. తర్వాత ప్రధాని క్రీడాకారులమధ్య కలియతిరుగుతూ వారితో సంభాషించారు. ఒలింపిక్స్‌లో వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. 140 కోట్లమంది భారతీయుల తరపున మీ అందరికీ అభినందనలు తెలియజేస్తున్నా. మరిన్ని కొత్త కలలు ఆశయాలతో ముందుకెళదాం. వాటికి సాకారంక ఓసం నిరంతరం కృషిచేద్దాం అని క్రీడాకారులనుప్రోత్సహించారు. కేంద్రక్రీడల మంత్రిమన్సుక్ మాండవీయ భారత ఒలింపిక్ అధ్యక్షురాలు పిటి ఉష తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఎర్రకోట వద్ద జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఒలింపిక్ అథ్లెట్లబృందం మొత్తం పాల్గొన్నారు. వీరంతా రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసారు.

# బంగ్లా టెస్ట్ సిరీస్‌కు భారత్

## నలుగురు ఆటగాళ్ల రీ ఎంట్రీ

### 15 నెలల తర్వాత స్టార్ ప్లేయర్ రిటర్న్




ఢిల్లీ: మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న భారత్-బాంగ్లాదేశ్ మధ్య టెస్ట్ సిరీస్‌కుగాను రెండు దేశాల క్రికెట్ బోర్డులు జట్ల ఎంపికల్లో తలమునకలై ఉన్నాయి. సెప్టెంబరు 19వ తేదీ నుండి మొదలయ్యే బాంగ్లాదేశ్‌తో భరత్ జట్టు నేరుగా టెస్ట్ సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ సిరీస్ సమీపిస్తున్న తరుణంలో టీమిండియాను కూడా ప్రకటించాల్సి ఉంది. కొత్త ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ నేతృత్వంలో శ్రీలంక చేతిలో ఓటమి రుచి చూసి తిరిగి వచ్చిన టీమిండియా ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటోంది. మళ్లీ సెప్టెంబరు 19 నుండి బంగ్లాదేశ్‌తో జరగబోయే టెస్ట్ సిరీస్‌కు సిద్ధం కావాల్సి ఉంటుంది. ఈ లోపుగా టీమిండియాలో మార్పులు చేర్పులు చేయాలని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు నిర్ణయం తీసుకుంది. బాంగ్లాదేశ్‌తో జరిగే ఈ సిరీస్ కోసం నలుగురు భారత్ ఆటగాళ్లు తిరిగి రీ ఎంట్రీ ఇస్తున్నారు. ఈ నలుగురు ఆటగాళ్లలో ఒకరు 15 నెలల తర్వాత టెస్టు మ్యాచ్ ఆడటం గమనార్హం. బాంగ్లాదేశ్‌తో తలపడనున్న టీమిండియా టెస్టు జట్టులోకి తిరిగి రాగల నలుగురు ఆటగాళ్లలో జస్ప్రిత్ బుమ్రా, మహ్మద్ షమీ, ఆర్ అశ్విన్, రవీంద్ర జడేజా పేర్లు ఉన్నాయి. వీరిలో బుమ్రా, అశ్విన్, జడేజా ఈ ఏడాది మార్చిలో తమ చివరి టెస్టు మ్యాచ్ ఆడారు. అయితే షమీ తన చివరి టెస్ట్ మ్యాచ్‌ను గత ఏడాది జూన్‌లో ఆడాడు. కాగా గాయం కారణంగా షమీ టీమిండియాకు దూరంగా ఉన్నాడు. టెస్టు క్రికెట్‌లోనే కాకుండా బంగ్లాదేశ్ టూర్ ప్రారంభమయ్యే సమయానికి వైట్ బాల్ క్రికెట్‌లో షమీ ఏదైనా మ్యాచ్ ఆడాలంటే 10 నెలల సమయం ఉండేది. విశేషం ఏమిటంటే షమీ ఇప్పుడు నైట్స్‌లో బౌలింగ్ చేయడం ప్రారంభించాడు. ఇక అశ్విని విషయంలో భారత్ జట్టు మేనేజ్మెంట్ విధానం ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోంది. అతను రెడ్ బాల్ క్రికెట్‌లో మాత్రమే ఆడతాడు. మార్చిలో ఇంగ్లండ్‌తో స్వదేశీ సిరీస్‌ను ఆడిన తర్వాత, అతను ఇప్పుడు నేరుగా బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్‌ను ఆడనున్నాడు. ఈ ఏడాది మార్చిలో ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌ను ఆడిన తర్వాత టీ 20 ప్రపంచ కప్‌లో బుక్రమా, జడేజా కూడా టిమిండియాలో భాగమయ్యారు. శ్రీలంకతో జరిగిన వైట్ బాల్ సిరీస్ నుండి వీరిద్దరికి విశ్రాంతినిచ్చింది. ఇప్పుడు ఈ ఇద్దరు ఆటగాళ్లు బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్ నుండి టీమిండియాలో పునరాగమనం చేయనున్నారు. ఇక ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్‌కు చేరుకోవడం కోసం బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్ ముఖ్యమైంది. ఇటువంటి పరిస్థితిలో షమీ, బుమ్రా, అశ్విన్, జడేజాల పునరాగమనం భారత్‌కు మరింత ముఖ్యమైనదిగా మారింది. షమీ, బుమ్రా కలిసి భారతన పేస్ అటాక్‌కు బలం చేకూర్చారు. స్పిన్‌లో అశ్విన్, జడేజా జోడీ అద్భుతాన్ని ప్రపంచం చాలా సార్లు చూసింది. గత నాలుగేళ్లగా చూస్తే ఆంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలరున ఈ నలుగురే కావడం విశేషం. 2020 సంవత్సరం నుండి ఇప్పటి వరకూ బుమ్రా అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధికంగా 181 వికెట్లు పడగొట్టగా, అశ్విన్ 180 వికెట్లతో అతని వెనుక ఉన్నాడు. ఇక జడేజా 141 వికెట్లు, షమీ 127 వికెట్లు తీశారు.

## బంగ్లా టెస్ట్ సిరీస్‌కు బుమ్రా ఔట్

### ఆ స్థానంలో అర్షదీప్ సింగ్ ఎంట్రీ

**ఢిల్లీ:** శ్రీలంకతో వన్డే సిరీస్ ముగిసన తదుపరి టిమిండియా ప్రస్తుతం సెలవులో ఉంది. అనంతరం స్వదేశంలో బంగ్లాదేశ్‌తో రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో టిమిండియా తలపడనుంది. సెప్టెంబరు 19వ తేదీ నుండి ఈ రెండు మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభం కానుంది. ఇక శ్రీలంక పర్యటనకు దూరంగా ఉన్న టీమిండియా స్టార్ బౌలర్ జస్ప్రిత్ బుమ్రా బంగ్లాదేశ్ జట్టుతో జరిగే సిరీస్‌కు కూడా దూరండా ఉండనున్నట్లు సమాచారం. ఈ భారత్ పేస్ గుర్రానికి మరి కొన్ని రోజుల పాటు విశ్రాంతి పొడిగించాలని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) సెలక్షన్ కమిటీ నిర్ణయించనట్లు వెల్లడవుతోంది. బుమ్రా నేరుగా అక్టోబరు నెలలో న్యూజిలాండ్‌తో జరిగే సిరీస్‌కు అందుబాటులోకి రానున్నాడు. ఇక బుమ్రా గైర్హజరీ నేపథ్యంలో యువ పేసర్ అర్షదీప్ సింగ్‌కు అవకాశం ఇవ్వాలని సెలక్టర్లు దాదాపు ఒక నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే వైట్ బాల్ క్రికెట్‌లో తానెంటో నిరూపించుకున్న అర్షదీప్ ఇప్పుడు టెస్టుల్లో కూడ అరంగేట్రం చేయనున్నాడు. టీ 20 ప్రపంచ కప్-2024లో అద్భుత ప్రదర్శన కనపరిచిన ఈ పంజాబీ క్రికెటర్, శ్రీలంక పర్యటనలోనూ ఆకట్టుకున్నాడు. ఈ క్రమంలోనే సెలక్టర్లు అతడికి పిలుపునివ్వాలని యోచిస్తున్నారు. మరోవైపు ఈ సిరీస్‌తో దాదాపు 10 నెలల సుదర్ఘీ విరామం తర్వాత స్టార్ పేసర్ మహ్మద్ షమీ రీ ఎంట్రీ ఇచ్చే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి.




## ప్రారంభమైన మహారాజా ట్రోఫీ

**ఢిల్లీ:** కర్నాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహించే మహారాజా ట్రోఫీ మూడో సీజన్ ప్రారంభమైంది. గురువారం నుండి ఈ ట్రోఫీని నిర్వహిస్తోంది. తొలి రోజు బెంగుళూరు బ్లాస్టర్స్-గుల్బర్గా మిస్టిక్స్‌కు, శివమొగ్గ లయన్స్-మైసూరు వారియర్స్ మధ్య మ్యాచ్ జరిగింది. కాగా మహారాజా ట్రోఫీ మూడో సీజన్ ఈ నెల 15 నుండి ప్రారంభమై సెప్టెంబరు 1వ తేదీ వరకూ జరగనున్నాయి. ఈ టోర్నీలో మొత్తం ఆరు జట్లు పాల్గొంటున్నాయి. గుల్బర్గా మిస్టిక్స్, బెంగుళూరు బ్లాస్టర్స్, మైసూర్ వారియర్స్, హుబ్లీ టైగర్స్, మంగళూరు డ్రాగన్స్, శివమొగ్గ లయన్స్ జట్లు మహారాజా ట్రోఫీ టైటిల్ కోసం తలపడనున్నాయి. ఈ టోర్నమెంట్ డబుల్ రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో జరుగుతుంది. ఒక జట్టు మిగిలిన జట్లతో రెండు సార్లు తలపడాల్సి ఉంటుంది. టాప్ 4లో నిలిచిన నాలుగు జట్లు సెమీఫైనల్, ఫైల్‌కు చేరుకుంటాయి. సెప్టెంబరు 1న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. హుబ్లీ టైగర్స్ డిఫెండింగ్ ఛాంపియన్స్‌గా బరిలోకి దిగుతుంది. ఈ టోర్నీలో మొత్తం 33 మ్యాచ్‌లో జరుగుతాయి.

## మహిళల వరల్డ్ కప్‌ను భారత్‌లో నిర్వహించలేం

### అంతర్జాతీయ క్రికెట్ మండలికి బిసిసిఐ షాక్

**ఢిల్లీ:** మహిళల టీ 20 వరల్డ్ కప్‌పై అనిశ్చితి కొనసాగుతోంది. తమ దేశంలో ఈ టోర్నీని నిర్వహించలేదమని భారతన క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ)కు స్పష్టం చేసింది. అక్టోబరులో మహిళల టీ20 పపంచ కప్-2024 మెగా టోర్నీని బంగ్లాదేశ్‌లో నిర్వహించాల్సి ఉండగా, అక్కడకొన్ని రోజులుగా ఘర్షణలు, ఆందోళనలతో అట్టుడుకుతూ ఇంకా పరిస్థితులు చక్కబడ లేదు. ఈ నేపథ్యంలో దాని నిర్వహణపై సందిగ్ధత నెలకొంది. ఈ నేపథ్యంలో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ వరల్డ్‌కప్ వేదికను తరలించే ప్రయత్నంలోఉంది. ఆ ప్రక్రియలో భాగంగానే ప్రత్యమ్నాయ వేదికగా భారత్‌లో ఈ మెగా టోర్నీని నిర్వహించే విషయమై సంప్రదించింది. అయితే ఇందుకు భారత్ క్రికెట్ నియంత్రణ బోర్డు మాత్రం క్రికెట్ కౌన్సిల్‌కుషాక్ ఇచ్చింది. గత ఏడాది సొంత గడ్డపై వన్డే వరల్డ్ కప్ నిర్వహించిన బిసిసిఐ వచ్చే ఏడాది మహిళల వన్డే వరల్డ్ కప్ పోటీలకు ఆతిధ్యం ఇవ్వనుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని మహిళల టీ 20 వరల్డ్ కప్ మెగా టోర్నీని భారత్‌లో నిర్వహించడం సాధ్యం కాదని భారత్ క్రికెట్ బోర్డు తెగేసి చెప్పేసింది. ఇప్పుడు మా దేశంలో వర్షాలు బాగా పడుతున్నాయని, అంతకంటే ముఖ్యమైన విషయం వచ్చే ఏడాది మహిళల వన్డే వరల్డ్ కప్‌ను నిర్వహించబోతున్నట్లు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కార్యదర్శి జై షా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌కు వివరణ ఇచ్చారు. ఈ పరిస్థితుల్లో మహిళల టీ 20 ప్రపంచ కప్ టోర్నీకి ఆతిధ్యం ఇస్తామని చెప్పలేమని తెలిపారు. ఒక వేళ అంగీకరించినట్లయితే వరుసగా రెండు వరల్డ్ కప్‌లను నిర్వహించాల్సి ఉంటుందని స్పష్టం

# వాణిజ్యం

## ప్రభుత్వ రంగ బ్యాంకులపై మోడీ ప్రశంసలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వ రంగ బ్యాంకులను ఉద్దేశించి మాట్లాడారు. గతంలో బ్యాంకింగ్ రంగం సవాళ్లు ఎదుర్కొన్నా, విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చామని చెప్పారు. ప్రపంచంలోని కొన్ని సమర్థమైన బ్యాంకుల్లో భారతీయ బ్యాంకులు న్నాయన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ, 'ప్రపంచవ్యాప్తంగా సేవలందిస్తున్న భారతీయ బ్యాంకులు బలంగా మారాయి. గతంలో బ్యాంకింగ్ రంగం పరిస్థితి ఎలా ఉందో ఒక్కసారి ఊహించండి. వృద్ధి లేదు, విస్తరణ లేదు, విశ్వాసం లేదు. ప్రస్తుత ప్రభుత్వం ఈ వ్యవస్థను పటిష్టం చేసేందుకు సంస్కరణలు తీసుకొచ్చింది. నేడు ఆ సంస్కరణల కారణంగా బ్యాంకుల పనితీరు మెరుగుపడింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కొన్ని సమర్థమైన బ్యాంకుల్లో భారతీయ బ్యాంకులు ఉన్నాయి. మధ్యతరగతి, రైతులు, గృహ కొనుగోలుదారులు, స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఇ రంగాల అవసరాలను తీర్చడానికి బ్యాంకింగ్ వ్యవస్థ కీలకంగా మారింది' అని పేర్కొన్నారు.




## స్టాక్స్‌పై ఇన్వెస్టర్లకు నిపుణుల సిఫార్సులు!

**ముంబై, ఆగస్టు 15:** దేశం 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్న వేళ స్టాక్ మార్కెట్ నిపుణులు తమ స్టాక్‌సిఫార్సులను విడుదల చేశారు. గత యేడాది స్వాతంత్ర్యదినోత్సవం తర్వాత అనేక కంపెనీల షేర్లు ఇన్వెస్టర్లకు భారీ లాభాలను తెచ్చిపెట్టిన విషయం విదితమే. ఈ క్రమంలో చాలా మంది ఇన్వెస్టర్లు ఈ యేడాది కోసం నిపుణుల సూచీలను పరిశీలిస్తున్నారు. ఆర్తి డ్రగ్స్ విషయానికి వస్తే ప్రస్తుతం ఫార్మాస్యూటికల్ రంగంలో మంచి రాబడులు పొందగల కంపెనీ అని స్టాక్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల ఈ కంపెనీ షేర్ విలువ గణనీయంగా పెరుగుతుంది. ఈ విధంగా కంపెనీ షేర్ విలువ ప్రస్తుతం ఒక్కోటి రూ.496 స్థాయిలో ట్రేడవుతోంది. భారతదేశంలో రబ్బర్ కెమికల్ మార్కెట్‌లో నోసిల్ ప్రముఖ కంపెనీ. ప్రస్తుతం కంపెనీ షేరు రూ.279 వద్ద ట్రేడవుతుండగా, దీని విలువ రూ.350 వరకు పెరగవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఎందుకంటే కంపెనీ ప్రస్తుతం రుణ రహితంగా ఉంది. ఫెడరల్ బ్యాంకులో షేరు ధర రూ.204 వద్ద ట్రేడవుతోంది. దీని విలువ వీలైనంత త్వరగా రూ.235 చేరుకుంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఫెడరల్ బ్యాంకు తన పెట్టుబడిదారులకు బ్యాంకింగ్ రంగ స్టాక్‌లలో




గత యేడాదిలోనే 52 శాతం లాభాన్ని ఇచ్చింది. రానున్న రోజుల్లో ఈస్టాక్ విలువ పెరుగుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. వోల్టాస్ షేరు ధర ప్రస్తుతం రూ.1,550 వద్ద ట్రేడవుతోంది. సమీప భవిష్యత్తులో షేర్ విలువ రూ.1800 స్థాయికి చేరుకోనుందని తెలిసింది. కాబట్టి పెట్టుబడిదారులు ఖచ్చితంగా కంపెనీ స్టాక్‌ను కొనుగోలు చేయవచ్చు. అలాగే జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ అమ్మకాలు 45శాతం పెరిగాయి. హిందుస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ ఒక్కో షేరు రూ.4,460 వద్ద ట్రేడవుతోంది. దీనివిలువ దాదాపు 15నుంచి 20శాతం పెరుగుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఎల్అండ్‌టి ప్రస్తుతం దీని విలువ ఒక్కో షేరుకు రూ.3,543గా ఉంది. త్వరలో స్టాక్ ధర 15శాతం మేర లాభపడవచ్చని నిపుణులు చెబుతున్నారు. భారత్‌డైనమిక్స్ ప్రస్తుతం ఈ కంపెనీలో ఒకషేరు రూ.1320 వద్ద ట్రేడవుతోంది. దీని విలువ రూ.1500 వరకు ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ప్లాటినం ఇండస్ట్రీస్ వీలైనంత భవిష్యత్తులో రూ.4,400 దాటుతుందని పెట్టుబడి పరిశ్రమ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఎందుకంటే కంపెనీ ప్రస్తుతం సీసం లేని ఉత్పత్తులు, పివిసి పైపులపై దృష్టిసారిస్తోంది. సుయోక్ టెలిమాటిక్స్‌కంపెనీ ప్రస్తుతం ఈకంపెనీ ఒకషేరు విలువ రూ.1,471 వద్ద ట్రేడవుతోంది. ఈ కంపెనీ కమ్యూనికేషన్ కంపెనీలకు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ. వీలైనంత త్వరగా ఈ కంపెనీ షేరు విలువ రూ.1,800కి చేరనుందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

## ఎస్‌బిఐ వడ్డీరేట్లు పెంపు..

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** ప్రభుత్వ రంగానికి చెందిన స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వడ్డీరేట్లను సవరించింది. మార్జినల్ కాస్ట్ ఆఫ్ లెండింగ్ రేటును (ఎంసిఎల్ఆర్) 10బేసిస్ పాయింట్ల మేర పెంచింది. దీంతో కన్జూమర్, ఆటో రుణాలు మరింత ప్రియం కానున్నాయి. సవరించిన ధరలు ఆగస్టు 15 నుంచే అమల్లోకి వస్తాయని ఎస్‌బిఐ తన వెబ్‌సైట్‌లో పేర్కొంది. ఈ యేడాది జూన్‌లో చివరిసారిగా ఎంసిఎల్ఆర్‌ను సవరించింది. సవరించిన రేట్ల ప్రకారం, వివిధ కాల వ్యవధులకు ఎంసిఎల్ఎల్ఆర్ 8.20 శాతం నుంచి గరిష్టంగా 9.1శాతంగా ఉంది. ఓవర్‌నైట్ ఎంసిఎల్ఆర్ 8.20శాతానికి చేరగా, నెల, మూడు నెలల కాల వ్యవధులకు లెండింగ్ రేటు 8.45శాతం నుంచి 8.5 శాతానికి చేరింది. ఆరు నెలల ఎంసిఎల్ఆర్ 8.85శాతానికి, యేడాది లెండింగ్‌రేటు 8.85 నుంచి 8.95 శాతానికిపెరిగింది. రెండేళ్ల ఎంసిఎల్ఆర్ 9.05శాతానికి, మూడేళ్ల ఎంసిఎల్ఆర్ 9.1 శాతానికి పెంచుతున్నట్లు ఎస్‌బిఐ ప్రకటించింది. బ్యాంకులు డిపాజిట్లసమీకరణకు చేసిన వ్యయాల ఆధారంగా ఈ ఎంసిఎల్ఆర్‌ను నిర్ణయిస్తుంటాయి. ఒకరోజు నుంచి మూడేళ్ల వ్యవధికి ఈ వడ్డీరేటును నిర్ణయి స్తుంటాయి. ఎక్కువగా యేడాది ఎంసిఎల్ఆర్‌కు చాలావరకు రుణాలు అనుసంధానమై ఉంటాయి. ముఖ్యంగా ఆటోలోన్స్ యేడాది ఎంసిఎల్ఆర్ కు, పర్సనల్ లోన్స్ రెండేళ్ల ఎంసిఎల్ఆర్‌తో అనుసంధానమై ఉంటాయి. గృహరుణాల జారీకి పరిగణనలోకి తీసుకునే ఎక్స్ టర్నల్ బెంచ్ మార్క్ లెండింగ్‌లో మాత్రం ఎలాంటి మార్పూ చేయ లేదు. ప్రస్తుతం ఈరుణాలపై వడ్డీరేట్లు 8.50శాతం నుంచి 9.65 శాతం మధ్య ఉన్నాయి.




## బ్యాంకు ఖాతా లేకున్నా యుపిఐ పేమెంట్స్..

**ముంబై, ఆగస్టు 15:** డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో కీలక భూమిక పోషిస్తున్న యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) ప్లాట్‌ఫామ్‌పై నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ (ఎన్‌పిసిఐ) మరో కొత్త ఫీచర్ పరిచయం చేసింది. బ్యాంకు ఖాతా లేకున్నా ఒకరి యుపిఐ అకౌంట్‌ను వేరొకరు వాడుకునేలా యుపిఐ సర్కిల్ పేరిట కొత్త ఫీచర్‌ను తీసుకొచ్చింది. డెలిగేట్ పేమెంట్స్‌గా పేర్కొనే ఈ ఫీచర్‌కు సంబంధించి తాజాగా ఓ నోటిఫికేషన్ జారీచేసింది. ఇంతకీ ఈ ఫీచర్ ఎలా పనిచేస్తుంది? దీంతో ఏవిధంగా ప్రయోజనం? లావాదేవీలపై ఎలాంటి పరిమితులున్నాయి? ప్రస్తుతం బ్యాంకు అకౌంట్ ఉన్నవారు తమ మొబైల్‌లో యుపిఐ సేవలను వాడుకోవచ్చు. ఎవరి యుపిఐని వారే వినియోగించుకోవడానికి వీలుంది. వేరొకరు వాడేందుకు అనుమతి లేదు. కొత్తగా తీసుకొచ్చిన యుపిఐ సర్కిల్‌తో అది సాధ్యం కానుంది. ప్రైమరీ యుపిఐ అకౌంట్‌ను కుటుంబసభ్యులు, పరిచయం ఉన్న వ్యక్తులతో పంచుకునే వెసులుబాటును కల్పిస్తోంది. అంటే ఒకరి బ్యాంకు అకౌంట్‌ను వేరొకరు విని యోగించి లావాదేవీలు జరపొచ్చన్నమాట. కుటుంబ సభ్యుల్లో ఎవరైనా బయటకు వెళ్లినప్పుడు వారి లావాదేవీల కోసం ఈ ఫీచర్‌ను వినియోగించుకోవచ్చు. లేదంటే స్కూల్, కాలేజీకి వెళ్లే పిల్లలకు వారి ఖర్చుల కోసం మీ యుపిఐ ఖాతాను పంచుకోవచ్చు. లేదంటే ఇంటి ఖర్చులను ట్రాక్ చేసేందుకు అందరూ ఒకటే బ్యాంక్ ఖాతాను వినియోగించడానికీ ఈ యుపిఐ ఫీచర్ ఉపయోగపడుతుంది. బ్యాంకు ఖాతా లేనందున ఇప్పటికీ నగదు లావాదేవీలపై ఆధారపడుతున్న వారిని దృష్టిలో పెట్టుకొని ఈ ఫీచర్‌ను తీసుకొచ్చినట్లు ఎన్‌పిసిఐ పేర్కొంది. యుపిఐ యాప్స్, పేమెంట్ సర్వీసు ప్రొవైడర్లు ఈ సేవలను త్వరలోనే అందుబాటులోకి తీసుకురానున్నాయి. యుపిఐ డెలిగేట్ పేమెంట్ కోసం ప్రైమరీ యుపిఐ హోల్డర్ ఒక మ్యాండేట్‌ను క్రియేట్ చేయాల్సి ఉంటుంది. ఇందుకు తన కాంటాక్ట్స్‌లోని నచ్చిన నంబర్‌ను ఎంచుకోవచ్చు. ఒక ప్రైమరీ యూజర్ గరిష్టంగా ఐదుగురు సెకండరీ యూజర్లను ఎంచుకోవచ్చు. సెకండరీ యూజర్ మాత్రం ఒక ప్రైమరీ యూజర్ అకౌంట్‌ను మాత్రమే వినియోగించడానికి వీలుంటుంది. ప్రైమరీ యూజర్ సెకండరీ యూజర్ల చెల్లింపులకు సంబంధించి నగదు, వినియోగంపై పరిమితి విధించొచ్చు. నెలకు గరిష్టంగా రూ.15 వేలు వరకు వినియోగించుకోవచ్చు. గరిష్టంగా రూ.5వేలు వరకు లావాదేవీలు చేయొచ్చు. సెకండరీ యూజర్ చేసే లావాదేవీలు ప్రైమరీ అకౌంట్ హోల్డర్ యుపిఐ యాప్, బ్యాంకు ఖాతాలో కనిపిస్తాయి. చెల్లింపులకు సంబంధించి పూర్తి డెలిగేషన్ ఇస్తే, సెకండరీ యూజర్ ఎలాంటి అవాంతరాలూ లేకుండా చెల్లింపులు చేయొచ్చు. అదే పాక్షిక డెలిగేషన్ ఇస్తే, సెకండరీ యూజర్ నుంచి వచ్చే రిక్వెస్ట్‌ను ప్రతిసారీ ప్రైమరీ యూజర్ ఆమోదించాల్సి ఉంటుంది.




## యుఎస్‌లో తగ్గిన రిటైల్ ద్రవ్యోల్బణం

**వాషింగ్టన్, ఆగస్టు 15:** అమెరికా ఆర్థిక వ్యవస్థను పట్టి పీడిస్తున్న ద్రవ్యోల్బణం చివరకు తగ్గుముఖం పడుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. లేబర్ డిపార్ట్‌మెంట్ బ్యూరో ఆఫ్ లేబర్ స్టాటిస్టిక్స్ గణాంకాల ప్రకారం, జులై నెలలో అమెరికా రిటైల్ ద్రవ్యోల్బణం 2.9శాతానికి పడిపోయింది. అంతకుముందు జూన్ నెలలో ఇది 3శాతంగా నమోదైంది. ఒక నెల వ్యవధిలోనే ఇది 0.1శాతం తగ్గింది. కరోనా మహమ్మారి ప్రారంభమైన తర్వాత బలమైన ధరల పెరుగుదల కారణంగా వినియోగదారుల ధరల సూచిక భారీగా పెరిగింది. దీంతో అమెరికా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడింది. అయితే క్రమంగా



ధరలు తగ్గుముఖం పడుతుండడతో వినియోగదారుల కొనుగోలు శక్తి పుంజుకుంటుంది. చాలా కంపెనీలు తమ ఉత్పత్తుల ధరలను తగ్గిస్తున్నాయి. అంతకుముందు ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయడానికి అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను పెంచింది. దీంతో వస్తువులు, సేవల కోసం డిమాండ్‌ను మందగించడానికి ప్రయత్నించింది. ప్రస్తుతం అంచనాలకు అనుగుణంగా రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గుముఖం పడుతుండడంతో ఫెడరల్ సెప్టెంబర్ 17-18 పాలసీ సమావేశంలో వడ్డీరేటు తగ్గింపుపై ఒక ప్రకటన చేసే అవకాశం ఉందని తెలిసింది. అలాగే జులైలో నిరుద్యోగం రేటు మూడేళ్ల గరిష్ట స్థాయి 4.3శాతానికి పెరిగింది. నిరుద్యోగిత రేటులో వరుసగా నాలుగో నెలవారీ పెరుగుదల కనిపించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14